ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

16-11-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 288 పేజీలు: 12 వెల: 6.50


80 గంటలు పని చేస్తేనే 'డోజ్'లో జాబ్
5లో

వచ్చే ఐదేళ్లలో భారత్ ఆర్థిక వృద్ధి 7.7 శాతం


# రెండేళ్లలో పోలవరం పూర్తి

**విజయవాడ.నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు.. కానీ నూతనమైన ఆలోచనలు మాత్రం ఉన్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ ముంగిపులో అన్నారు. అధికారంలోకి రాగానే ఏడు శ్వేత పత్రాలు విడుదల చేశాం. ప్రజలలో కూటమి ప్రభుత్వంపై అంచనాలు బాగా పెరిగాయి. రాష్ట్రం వెంటిలేటర్పై ఉంది. ఆస్తులు అమ్మాలి అన్నా.. లేకుండా చేశారు. రోజులు, గంటలు, నిమిషాలు లెక్కపెట్టుకొంటున్నాం. ఆరు బెస్ట్ పాలసీలు తీసుకొచ్చాం. ఆదాయం స్పీడ్‌గా వస్తుంది. 1వ తేదీనే 64లక్షల50 వేల మందికి పింఛన్ ఇస్తున్నాం. జీతాలు కూడా ఇస్తున్నాం. ధనిక రాష్ట్రాలు కూడా ఇంత పింఛన్ ఇవ్వడంలేదు. 200 పైన అన్న క్యాంటీన్లు పెట్టాం. పేద వాడికి అన్నం పెట్టేదానికి ఎక్కడ అంతరాయం ఉండదని ఆయన అన్నారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే చూస్తూ ఉరుకోము. ఆస్తులు కాపాడతాం, అమ్మాయిలకు రక్షణ కల్పిస్తాం. రాబోయే రెండేళ్లలో పోలవరం పూర్తి చేస్తాం. నదుల అనుసంధానం చేసి గోదావరి నుండి పెన్నా వరకు నీరు అందిస్తాం. సూపర్ 6లో దీపం 2 ఇచ్చాం. లక్షల కోట్ల రూపాయలకు శ్రీకారం చుడుతున్నాం. మన మీద నమ్మకంతో పెట్టుబడులు వస్తున్నాయి. మరలా వైసీపీ అధికారంలోకి రాదు. చెత్తపై పన్ను తొలగించాం. వైసీపీ గుంతలు చేసిపోతే.. పూడ్చే పని మేము చేస్తున్నాం. 55 వేల కోట్లు నేషనల్ హైవేకి కేటాయిస్తున్నాం. 10 శాతం మద్యం షాపులను గీత కార్మికులకు కేటాయించిన ప్రభుత్వం మాదే అని సీఎం చెప్పుకొచ్చారు . అస మర్థపాలన, అభివృద్ధి నిరోధక నిర్ణయాలు, ప్రజాసంపద దోపిడీ, పన్నుల బాదుడు, స్కాములు కోసమే పలు మద్యం. ఇసుకపాలసీలు వంటి స్కీములు తెచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విమర్శించారు. అమరావతి నిర్మాణం ఆపారన్నారు. బ్రాండ్‌ను దెబ్బతీశారన్నారు. పోలవరాన్ని పూర్తిచేసి నదులు అనుసంధానం చేయాలి అంటే పట్టించుకోలేదన్నారు. ఏజెన్సీని మార్చి, ఆఫీసర్లను మార్చి రెండు సంవత్సరాలు పట్టించుకోలేదని దీంతో డయాఫ్రాంవాల్ కొట్టుకుపోయిందన్నారు. ప్రభుత్వ టెర్రరిజంతో ఉపాధి అవకాశాలు పోయాయన్నారు. విద్యుత్ రంగంలో లక్ష 29వేల కోట్ల రూపాయలు నష్టం వచ్చిందని వెల్లడించారు. 9వేల కోట్లు కరెంటు వాడుకోకుండా వారికి బకాయిలు కట్టారన్నారు. 7.25పైసలు పెట్టి ఓపెన్ మార్కెట్‌లో కొన్నాంన్నారు. ఒక వ్యక్తి తప్పుడు విధానాలు ఎలా వెంటాడుతాయో దీనికి ఉదాహరణ అని అన్నారు. ఐదేళ్లలో రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.అన్ని రాష్ట్రాల కంటే పెట్టుబడులు పెట్టేవారికి మిన్నగా ప్రోత్సాహకాలు అందించే విధానాన్ని తీసుకొచ్చాం. ఐదేళ్ల పాటు ఈ పాలసీలు అమల్లో ఉంటాయి. రూ. 30 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా రూపకల్పన చేశాం. దీని వల్ల 20లక్షల మందికి ఉద్యోగాలు కల్పించే ఆలోచన చేస్తున్నాం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో 10 బిలియన్ యూస్ >>2

ఐదేళ్లలో రూ.30లక్షల కోట్ల పెట్టుబడులు

రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే ఊరుకోం

ప్రభుత్వం వద్ద డబ్బులేదు.. కొత్త ఆలోచనలున్నాయి


అసెంబ్లీలో సిఎం చంద్రబాబు

## మద్రాసు ఐఐటితో ప్రభుత్వం ఒప్పందం

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఐఐటీ మద్రాసుతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ సమక్షంలో 8 విభాగాల ఒప్పందాలు చేసుకున్నారు. అమరావతిలో అంతర్జాతీయ డీప్ టెక్ పరిశోధన, డిజైన్, ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ పార్క్ ఏర్పాటులో సాంకేతిక సలహా కోసం ఏపీ సీఆర్డీఏ ఒప్పందం చేసుకుంది. సముద్ర పరిశోధన, కమ్యూనికేషన్, కోస్టల్ ఎనర్జీ హార్వెస్టింగ్ టెక్నాలజీల కోసం ఐఐటీ మద్రాసు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నడుమ ఏపీ మారిటైమ్ బోర్డు ఒప్పందం కుదిరింది. స్వయం ప్లస్, ఐఐటీఎం ప్రవర్తక్ డిజిటల్ స్కిల్ అకాడమీ వంటి ప్లాట్ ఫారంల ద్వారా స్కిల్ స్కిల్లింగ్ కార్యక్రమాల్లో నాణ్యత పెంచేలా ఏపీ స్కిల్ డెవలప్మెంట్ సంస్థ ఒప్పందం చేసుకుంది. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అధునాతన సాంకేతిక శిక్షణ ఇచ్చేలా ఇరు పార్టీల నడుమ ఒప్పందంకుదిరింది. విమానాశ్రయాలను లాజిస్టిక్స్/మెయింటెనెన్స్ హబ్‌లుగా మార్చే లక్ష్యంతో ఇన్వెస్టిమెంట్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ శాఖ ఒప్పందం కుదుర్చుకుంది.అంత >>2


శుక్రవారం బీహార్‌లోని జామొయ్‌లో బిర్సా ముండా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

## గిరిజన యోధుడు బిర్సా ముండా

### తపాలా బిళ్లను ఆవిష్కరించిన ప్రధాని

**పాట్నా, నవంబరు 15:** గిరిజన పోరాట యోధుడు భగవాన్ బిర్సా ముండా గౌరవార్థం కేంద్ర తపాలాశాఖ రూపొందించిన తపాలా బిళ్లను ప్రధాని నరేంద్రమోడీ విడుదలచేసారు. గిరిజనుల ఆరాధ్యదైవం అయిన బిర్సా ముండా 150 వ జయంతి కార్యక్రమం సందర్భంగా స్వాతంత్ర్యసమరయోధునికి ప్రధాని ఘన నివాళులర్పించారు. పాట్నాలో జరిగిన కార్య >>2

# ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే

### గత ప్రభుత్వ విధానాలే శాపాలయ్యాయి: ఆర్థికమంత్రి పయ్యావుల

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని ఏపీ ఫైనాన్స్ మినిస్టర్ పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు.అసెంబ్లీ 2024-25 ఆర్థిక ప్రణాళిక(బడ్జెట్)పై శుక్రవారం ఏపీ శాసనసభలో వరుసగా మూడవ రోజున జరిగిన చర్చను ఆయన ముగించారు. రాష్ట్రానికి గత ప్రభుత్వం దగ్గర, దగ్గక రూ.10కోట్లు అప్పులు మిగిల్చి వెళ్ళిందన్నారు.వీటన్నింటిని సరిదిద్దుకుంటూ సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ముందడుగులు వేస్తోందన్నారు. అప్పులు తెచ్చె సంపద సృష్టించడంలో చంద్రబాబు ప్రజ్ఞావంతులన్నారు.ఆయన గతంలో రూ.1600ల కోట్ల రుణం తీసుకుని వచ్చి పట్టిసీమపై పెట్టుబడి పెడితే, దాని వలన రూ.42వేలకోట్లు లాభం వచ్చిందన్నారు.ఇది సంపద సృష్టించడమన్నారు. గత ప్రభుత్వం అప్పులు తెచ్చి,ఆ నిధులను దారి మళ్ళించిందన్నారు.గత ప్రభుత్వ బకాయిలకు వడ్డీలుగా రూ.రెండు,మూడు వేలు కొట్ల చెల్లించాలంటూ తమ నోటీసులు వస్తున్నాయన్నారు. ఒకదశలో డిప్రెసన్‌కు గురై సీఎం చంద్రబాబు చాంబర్‌లో కూర్చోవడం జరుగుతుం >>2



## వచ్చే విద్యాసంవత్సరానికి టీచర్ పోస్టుల భర్తీ

### -మంత్రి లోకేష్

**మంగళగిరి,నవంబరు 15,ప్రభాతవార్త :** వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.డిఎస్సీ నోటిఫికేషన్,ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు,లోకం మాధవి,కాకర్ల సురేష్ అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు నాయుడు డిఎస్సీ ఫైలు పైనే తొలి సంతకం చేశారు. ఎలాంటి లీగల్ లిటిగే >>2

## కూటమి ప్రభుత్వంలో గిరిజనులకు మహర్దశ

### కేంద్రమంత్రి పెమ్మసాని

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వ హయాంలో గిరిజనులకు మహర్దశ అని.. వచ్చే అయిదేళ్లలో రాష్ట్రంలోని అన్ని గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టిసారించనున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి, జన్ జాతీయ గౌరవ దినోత్సవం, గిరిజన స్వాభిమాన ఉత్సవాలు2024ను కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కేంద్ర, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖల అధికారులు, గిరిజన సంఘాల నేతలు తదితరులతో కలిసి శుక్రవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రారంభించారు. గిరిజనుల సంప్రదాయ నృత్యం థింసాతో అతిథులకు గిరిజన మహిళలు స్వాగతం పలికిన అనంతరం.. గిరిజన ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో భగవాన్ బిర్సా ముండాతోపాటు మన్యం వీరుడు అల్లూరి >>2






Features and accessories shown may not be part of standard fitment. Black glass shade on the vehicle is due to lighting effect. Images used are for illustration purposes only.

TOTAL FESTIVE OFFERS UP TO ₹ 82 626**

Know more about The New Age Baleno | Scan to chat on WhatsApp

VIZAG: NEXA DASAPALLA HILLS (VARUN MOTORS PH: 08062216756), NEXA VIP ROAD (JAYABHERI AUTOMOTIVES PH: 08062512795),
SRIKAKULAM: NEXA SRIKAKULAM CENTRAL (VARUN MOTORS PH: 08062512365), NEXA VIZIANAGARAM CENTRAL (JAYABHERI AUTOMOTIVE PH: 08062512389),
RAJAMUNDRY: NEXA RAJAHMUNDRY EAST (SB MOTOR CORP PH: 08062512723), KAKINADA: NEXA KAKINADA JAGNADHPURAM (VARUN MOTORS PH: 08062216723).

Contact us at 1800-200-[6392], 1800-102-[NEXA] and visit www.nexaexperience.com to book online.

3 years 100 000 km WARRANTY* EXTENDABLE UPTO 6 YEARS

T&C apply. #Regal Edition Kit is available for ₹ 5 000. Offers may vary subject to the model and variant purchased and shall be applicable till stock lasts. **All offers are brought to you by NEXA dealers only. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. Maruti Suzuki Smart Finance is now available pan-India. Maruti Suzuki Subscribe available only in selected cities. Creative Visualization. ^For details on functioning of safety features including airbags, kindly refer to the owner's manual. *3 years or 100 000 km whichever is earlier.



ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి, జన్ జాతీయ గౌరవ దినోత్సవం, గిరిజన స్వాభిమాన ఉత్సవాల్లో కేంద్ర మంత్రి పెమ్మసాని, రాష్ట్రమంత్రి సంధ్యారాణి

# కూటమి ప్రభుత్వంలో గిరిజనులకు మహర్దశ

>> సీతారామరాజు వంటి గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బీహార్‌లోని జమూయ్‌లో ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమంలో దేశ ప్రధాని ఇచ్చిన సందేశాన్ని వర్చువల్‌గా తిలకించిన అనంతరం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒక వీరునిగానే కాకుండా న్యాయం, సమానత్వం కోసం పోరాడిన బిర్సా ముండా వంటివారి జీవితం ఆదర్శప్రాయమని.. వారి ఆశయాలను భావితరాలకు అందించేందుకు ఇలాంటి వేడుకలు అవకాశం కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. అవమానాలను అణగదొక్కుకొని, ఆత్మాభిమానాన్ని అలంకరించుకొని బిర్సా ముండా స్వేచ్ఛకోసం పోరాడి.. ప్రాణాలర్పించారని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన వీరుల కృషిని స్మరించుకునేందుకు, మన సాంస్కృతిక వారసత్వాన్ని, జాతీయ గౌరవ పరిరక్షణకు ప్రధాని 2021లో బిర్సా ముండా జయంతి అయిన నవంబర్ 15ను జనజాతీయ గౌరవ దివస్‌గిరిజన స్వాభిమాన ఉత్సవాలను ప్రకటించడం జరిగిందన్నారు. ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద నేడు ప్రధానమంత్రి దాదాపు రూ. 6వేల కోట్లతో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రానికి సంబంధించి 50 మల్టీ పర్పస్ కేంద్రాలను రూ. 30కోట్లతో చేపట్టడం జరుగుతుందన్నారు. 100 మందికి పైబడిన జనాభా ఉన్న గిరిజన గ్రామాలన్నింటినీ రహదారులతో అనుసంధానం చేయడం జరుగుతుందని, ప్రతి గిరిజన గ్రామానికి పక్కా ఇళ్లు, తాగునీటి కుళాయిలు, అంగన్వాడీ కేంద్రాలు, సౌర విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ఉపముఖ్యమంత్రి సారథ్యంలో గిరిజనుల సమగ్రాభివృద్ధికి కృషిచేయడం జరుగుతుందని, అరకు కాఫీకి ముఖ్యమంత్రి కృషివల్లే జాతీయస్థాయి గుర్తింపు లభించిందని, వివిధ గిరిజన ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటూ వాటికి ప్రత్యేక గుర్తింపు తెస్తు న్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకునేలా గిరిజనులను ప్రోత్సహించనున్నట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ సమిధా సింగ్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు, సంచాలకులు సదా భార్గవి; ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. నిధి మీనా, గిరిజనసంక్షేమశాఖఅధికారులు, సిబ్బంది, గిరిజనసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరిజన యోధుడు బిర్సా ముండా

>> క్రమంలో పాల్గొన్న ప్రధాని అనేక అభివృద్ధి ప్రాజెక్టులనుకూడా ప్రారంభించారు. జార్ఖండ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం బిర్సా ముండా జయంతి ఒకేరోజుకావడంతో అనేక కార్యక్రమాలు ప్రకటించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్ర పతి జగదీప్‌ధన్‌ఖడ్, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌నారాయణ్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాలు పార్లమెంటు ఆవరణలో ఉన్న ప్రేరణ్‌స్థల్‌లోని బిర్సాముండా విగ్రహంవద్ద నివాళులు అర్పించారు. జనజాతీయ గౌరవదివస్‌గా గడచిన 2021వ సంవత్సరం నుంచి బిర్సాముండా జయంతిని నిర్వహిస్తున్నారు. పిన్నవయసులోనే స్వాతంత్ర్య సమరయోధునిగా గిరిపుత్రుల హక్కులను సైతం పరిరక్షించిన బిర్సా ఎంతో ఆదరణీయుడని ప్రధాని, బీహార్‌సిఎం నితీష్‌కుమార్‌లు కొనియా డారు. బీహార్‌లోని జాముయ్‌లో జరిగిన ఈ జయంతి వేడుకల్లో ప్రధాని మాట్లాడుతూ గిరి జనుల హక్కులపరిరక్షణకు ఎంతో అమూల్యమైన సేవలందించారన్నారు. మారుమూల ప్రాంతాల్లో గిరిజన వర్గాల అభ్యున్నతిమౌలిక సదుపాయాల మెరుగుదలకు రూ.6640 కోట్లకుపైగా అభివృద్ధి పనులకు మోడీ ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసారు. ఇదిలా ఉంటే ఢిల్లీలోని సరాయ్‌కలేఖాన్ ఐఎస్‌బిటి చెక్‌పేరును ఇకపై బిర్సాముండా చౌక్‌గా మారుస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. పట్టణాభి వృద్ధిశాఖమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ఈ చౌక్‌పేరును మారుస్తున్నట్లు ప్రకటించారు. అలాగే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా లార్డ్ బిర్సాముండా 150వ జయంతి సందర్భంగా ఢిల్లీలోని సరాయ్ కాలేఖాన్ సమీపంలోని బన్సెరా పార్కులో బిర్సా ముండా భారీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

# రెండేళ్లలో పోలవరం పూర్తి

>> డాలర్లు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మ్యానుఫ్యాక్చరింగ్‌లో 5లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా పెట్టుకున్నాం. 175 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తాం. ఇండస్ట్రియల్ పార్క్ ద్వారా పారిశ్రామిక వేత్త కావాలనే ఆసక్తిని తీసుకొస్తాం. గ్లోబల్ ఆట్రాక్టివ్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌లు ఏర్పాటు చేస్తాం. ఏ రాష్ట్రానికి లేనివిధంగా మనకు వెయ్యి కి.మీ సముద్ర తీరం ఉంది. 500ఫార్చ్యూన్ కంపెనీలు ఆకర్షించేలా పాలసీ రూపొందించాం. లాజిస్టిక్, ఫ్యూయల్ కాస్ట్ తగ్గిస్తే వ్యాపారాల్లో స్థిరత్వం ఏర్పడుతుంది. 4 ఇన్వెస్ట్మెంట్ కేటగిరీలు తీసుకొచ్చాం. సబ్ క్లాస్ అనేది రూ.50 కోట్ల నుండి రూ.500 కోట్ల దాకా, లార్జ్ అనేది రూ.501 నుండి రూ.1000 కోట్ల దాకా, మెగా అనేది రూ.1001 నుండి రూ.5000 కోట్ల దాకా, అల్ట్రా మెగా అనేది రూ.5001 కోట్లకు పైబడి ఉంటాయి. ఆయా పరిశ్రమలకు మనం ఇచ్చే పెట్టుబడి సబ్సిడీ 12 నుండి 15 శాతం వరకు ఉంటుంది. ఇప్పుడు ఎంప్లాయిమెంట్ సబ్సిడీ కూడా తెచ్చాం. అదనంగా ఉద్యోగాలు కల్పించేవారికి 10 శాతం వేతన ప్రోత్సాహకాలు ఎక్కువ ఇస్తాం. గ్రీన్ ఎనర్జీతో వెళ్లేవారికి 6శాతం ప్రోత్సాహకాలు అదనంగా ఇస్తాం. ఎంఓయు కుదుర్చుకున్న వెంటనే పెట్టుబడులు పెట్టేవారికి 30 శాతం పెట్టుబడి సబ్సిడీ ఇచ్చి వాల్యూ అడిషన్ 40 శాతం ఇస్తాం. రూ.250 కోట్ల వరకూ ఎవరైనా పెట్టుబడి పెడితే 12 నుండి 40 శాతం దాకా ప్రోత్సాహకాలు వస్తాయి. 18 నెలల్లోనే పరిశ్రమ కార్యరూపం దాల్చితే 18 శాతం అదనంగా ప్రోత్సాహకాలు ఇస్తాం. ప్రత్యేకంగా వాల్యూ యాడెడ్ మ్యానుఫ్యాక్చరింగ్ కు వస్తే 20 శాతం ప్రోత్సాహకాలు అదనంగా ఇస్తాం. దేశంలోనే ఇది ఒక బెస్ట్ పాలసీ. ఎంఎస్ఎంఇ(ఎంటర్‌ప్రెన్యూర్స్) డెవలప్మెంట్ పాలసీలో భాగంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తాం. కనీసం రూ.50 వేల కోట్లు మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో తేవాలని పని చేస్తున్నాం. కనీసం ఎంఎస్ఎంఈలు 22 లక్షలు ఉండేలా చూస్తున్నాం. ప్రైవేట్ ఇండస్ట్రియల్ పాలసీ ద్వారా 10 ఎకరాల వరకూ నానో పాలసీ తెస్తాం. ఎంఎస్ఎంఇ పార్కులు 10 నుండి 100 ఎకరాల వరకు, పెద్ద పార్కులు 100 నుండి 1000 ఎకరాలు, మెగా పార్కులు 1000 ఎకరాల పైన ఏర్పాటుకు కృషి చేస్తాం. ప్రభుత్వ భూముల్లో ప్రైవేట్ వ్యక్తులు పార్కులు ఏర్పాటు చేస్తామంటే భూములు అందిస్తాం. రైతులు ముందుకొచ్చినా పార్కు రూపొందించే వారికి కూడా ప్రోత్సాహకాలు ఇచ్చి ప్రచారం చేస్తాం. పెట్టుబడులు, ప్రాజెక్టులు, రోడ్లు, ఇలా అన్నింటిలోనూ రానున్న రోజుల్లో రైతులను భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉంది. సొంత భూమిలో పార్కు ఏర్పాటు చేసుకునే రైతులకు వెంటనే అనుమతితో పాటు ప్రోత్సాహకాలు అందిస్తాం.ఎవరు ఏ మోడల్‌లో వచ్చినా 100శాతం మేర నాలా, సీ.ఎల్.యు ఛార్జెస్, లేఅవుట్‌అప్రువల్ ఫీజు, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలనుండి మినహాయిస్తాం. నానో, ఎంఎస్ఎంఈ పార్కులకు రూ.5 లక్షల కేపిటల్ సబ్సిడీ, లార్జ్ అండ్ మెగా పార్కులకు ఎకరాకు రూ.3 లక్షలు చొప్పున ప్రోత్సాహకాలు ఇస్తాం. మనం తెచ్చిన నూతన పాలసీలు బాగున్నాయని పారిశ్రామిక వేత్తలు కితాబు ఇస్తున్నారు. క్లీన్ ఎనర్జీ పాలసీ గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ రంగంలో రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు, 7.5 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లక్ష్యంగా పెట్టుకున్నాం. సోలార్ ప్రాజెక్టుల్లో 78 గిగా వాట్లు, విండ్ లో 35 గిగావాట్లు, స్టోరేజ్ ఎనర్జీలో25 గిగా వాట్లు, పంప్డ్ 25గిగా వాట్లు, గ్రీన్ హైడ్రోజన్ అనుబంధ ఉత్పత్తులు 1.5గిగా వాట్ల ఉత్పత్తిని సాధిస్తాం. కంప్రెస్డ్ బయో గ్యాస్ 10 వేల టన్నుల టీపీడీ, ఈవీ స్టేషన్లు 5 వేలు ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్నాం. ఎనర్జీ కాస్ట్ తగ్గించే ధ్యేయంగా పెట్టుకున్నాం...దాని కోసం పై ప్రోత్సాహకాలు అందిస్తాం. క్వార్ట్జ్ తో సోలార్ ప్యానెల్ తయారు చేయొచ్చు...ఏపీలో సోలార్ ప్యానెల్ పరిశ్రమ రావాల్సి ఉంది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ మన రాష్ట్రానికి వచ్చాయి. ఈ నెల 25న విశాఖలో ప్రధాని మోదీ వచ్చి ఫౌండేషన్ వేస్తారు. మూడు ఫేజ్ లలో రూ.84,700 కోట్లు పెట్టుబడులు వస్తాయి. ఏపీజెన్కో, ఎన్టీపీసీ కలిసి ఈ పెట్టుబడులు పెడతాయి. గ్రీన్ ఎనర్జీలో 25 వేల ఉద్యోగాలు సాధిస్తాం. రిలయన్స్ కూడా రూ.65 వేల కోట్ల పెట్టుబడులు పెట్టి మూడేళ్లలో 2.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ఎంఓయూ కుదుర్చుకున్నాం. 500 సీబీజీ ప్లాంట్లు పెడతామని రిలయన్స్ సంస్థ పేర్కొంది. ఒక్కో ప్లాంట్ కు రూ.130 కోట్లు ఖర్చు అవుతుంది. దీంతో 25 ఏళ్లలో రాష్ట్రానికి రూ.57,650 కోట్ల ఆదాయం వస్తుంది. ఐదేళ్ల విధ్వంసంతో రాష్ట్రం అస్తవ్యస్తం అయిపోయింది. పరిశ్రమలు పెట్టాలనుకునేవారికి కొంత అనుమానం కూడా వచ్చింది వారికికూడా భరోసా కల్పించామన్నారు. 1994 ఆర్థికమంత్రిగా తాను చేసిన బడ్జెట్ ప్రసంగంలోని ప్రకటన 30ఏళ్ల తర్వాత పరిస్థితులకు తగినట్లుగా నిజమైందని సీఎం చంద్రబాబు తెలిపారు. 1995లో ఒక ఆదర్శవంతమైన పాలన అందించి సంస్కరణలు చేపట్టామన్నారు. ఇప్పుడు తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. 2019-24 మధ్య కాలంలో చేసిన అప్పు లో కేవలం 22శాతం మాత్రమే మూలధన వ్యయం కింద ఖర్చు పెట్టారని విమర్శించారు. ఒక రూపాయిలో రూ.80లు తిని మిగిలింది ఖర్చు చేసినటువంటి పరిస్థితిఅని వివరించారు. తెచ్చిన అప్పుతో ఇరిగేషన్ ప్రాజెక్టు కడితే ప్రజలకు, ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని అన్నారు. రూ.1600 కోట్లు ఖర్చుపెట్టి పట్టిసీమ ప్రాజెక్టుతెస్తే రూ.44వేల కోట్ల సంపదను రైతులకు అందించామన్నారు. ఇలా సంపదను పెంచితే ఎన్ని పథకాలైనా పేదలకు ఇవ్వొచ్చని అభిప్రాయపడ్డారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 881974
2nd Prize Rs.7000/- 00446
3rd Prize Rs.3500/-
00574 02571 25144 39865 53329
61453 62714 78605 95496 97303
4th Prize Rs.200/-
1300 1619 3036 4010 5469
6122 7441 8040 8445 8600
5th Prize Rs.100/-
0408 1359 2190 3354 3539
4916 5038 5295 5941 9472
6th Prize Rs.50/-
0021 2561 3960 5799 7294 8309
0126 2619 3965 5821 7340 8340
0394 2763 4016 5946 7354 8648
0611 2773 4238 6408 7426 9010
1008 2819 4298 6640 7525 9132
1212 2856 4328 6688 7569 9168
1239 2942 4526 6750 7676 9209
1317 3023 4664 6791 7686 9218
1596 3052 4790 6838 7953 9313
1657 3167 4799 6914 7995 9624
1670 3209 4852 7097 8007 9655
1723 3226 5323 7104 8033 9743
1923 3307 5332 7115 8060 9798
1925 3493 5491 7174 8133 9890
2098 3526 5630 7202 8154 9950
2415 3527 5663 7203 8195
2529 3726 5746 7284 8245

SINGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 711038
2nd Prize Rs.7000/- 17606
3rd Prize Rs.3500/-
14440 18808 28197 35025 38130
49005 51439 57799 59529 92102
4th Prize Rs.200/-
0568 0743 1279 1372 3828
5882 6189 7842 8783 9179
5th Prize Rs.100/-
2481 2707 2709 4105 4348
6254 6725 6825 9422 9642
6th Prize Rs.50/-
0178 1572 3112 4922 6127 8053
0259 1583 3232 4947 6199 8122
0313 1588 3320 4970 6267 8139
0550 1646 3342 5332 6375 8160
0703 1859 3376 5400 6412 8383
0737 2042 3518 5401 6494 8423
0972 2192 3728 5413 6572 8568
0979 2196 3815 5552 6597 8818
0988 2398 3887 5588 6646 8890
1046 2551 3896 5626 6661 8924
1047 2640 3901 5632 6717 8974
1070 2671 4092 5708 6720 9001
1156 2722 4260 5756 6767 9389
1221 2818 4446 5848 6891 9600
1409 2943 4485 5863 6927 9743
1457 2997 4764 5877 7486
1534 3007 4882 6082 8001

KUIL SERIES Dr No:20
1st Prize Rs.100000/- 685455
2nd Prize Rs.7000/- 80323
3rd Prize Rs.3500/-
00682 12846 15762 16465 39189
49642 74788 75273 82167 93794
4th Prize Rs.200/-
1274 1742 1744 1929 1942
4205 6615 7942 8118 9563
5th Prize Rs.100/-
0069 3775 4267 4828 5920
6265 6917 8579 9477 9537
6th Prize Rs.50/-
0063 1967 3492 5192 6842 8765
0226 2035 3565 5233 7042 8792
0295 2377 3846 5245 7162 8859
0345 2380 3908 5413 7294 8977
0486 2404 3989 5460 7394 9026
0705 2462 4375 5567 7523 9113
1141 2598 4851 6133 7889 9255
1221 2608 4875 6238 7944 9331
1331 2624 4888 6406 8023 9490
1343 2913 4935 6412 8126 9517
1461 2928 4992 6468 8333 9614
1588 2975 4999 6520 8500 9663
1665 3016 5031 6567 8512 9699
1696 3154 5046 6599 8514 9842
1726 3165 5129 6667 8603 9929
1848 3453 5168 6782 8631
1866 3459 5170 6789 8705

ROSA SERIES Dr No:20
1st Prize Rs.100000/- 499461
2nd Prize Rs.7000/- 61293
3rd Prize Rs.3500/-
09651 22655 32228 44370 46480
46779 67806 67922 78182 98783
4th Prize Rs.200/-
0035 0157 0452 2546 3106
6350 6953 7077 8263 8416
5th Prize Rs.100/-
0775 1393 2328 4496 5417
6487 6778 7317 7319 7373
6th Prize Rs.50/-
0037 2539 4343 6125 7238 8598
0047 2602 4366 6152 7277 8630
0233 2680 4490 6172 7316 8721
0448 2806 4600 6234 7350 8736
0520 2987 4623 6255 7426 9068
0585 3002 4728 6370 7530 9168
0611 3199 4781 6432 7537 9245
0679 3236 4790 6486 7562 9628
0920 3241 4996 6556 7711 9631
1234 3314 5003 6622 7895 9783
1235 3406 5141 6720 7924 9809
1420 3630 5360 6724 7987 9890
1524 3767 5537 6867 8055 9923
1876 3949 5598 6983 8125 9947
2013 4139 5735 7023 8383 9969
2189 4169 5787 7105 8423
2239 4245 6113 7106 8514

KUMARAN SERIES Dr No:20
1st Prize Rs.100000/- 742220
2nd Prize Rs.7000/- 29582
3rd Prize Rs.3500/-
06528 23811 26095 28809 49736
60652 66003 66331 81198 92344
4th Prize Rs.200/-
0480 0733 1369 2010 2736
2983 4016 4547 5258 5563
5th Prize Rs.100/-
0318 1470 2451 3799 4442
4973 6553 6650 7475 9139
6th Prize Rs.50/-
0314 1882 3776 5270 6857 8311
0516 2057 3825 5313 7055 8327
0680 2155 3992 5326 7176 8413
0737 2172 4001 5426 7220 8695
0759 2422 4010 5672 7342 8935
0883 2470 4083 5709 7344 8963
0895 2598 4110 5752 7367 8999
0913 2637 4166 5787 7442 9095
1104 2685 4497 5887 7516 9298
1372 2740 4588 5984 7517 9330
1643 2746 4604 6243 7576 9531
1658 2816 4605 6508 7970 9587
1735 3115 4606 6613 7971 9700
1752 3336 4752 6679 8061 9751
1797 3389 4794 6690 8142 9960
1803 3675 4984 6704 8180
1827 3719 5182 6764 8192

VISHNU SERIES Dr No:20
1st Prize Rs.100000/- 247234
2nd Prize Rs.7000/- 34303
3rd Prize Rs.3500/-
17947 35344 35557 56088 62607
67320 73178 83445 93747 98888
4th Prize Rs.200/-
0627 4350 4435 4900 5266
6436 7778 8015 8963 9962
5th Prize Rs.100/-
0316 0479 1949 2465 4328
5991 6588 7839 8366 8855
6th Prize Rs.50/-
0055 2152 3809 6110 7166 8480
0302 2206 4745 6129 7389 8564
0310 2351 4897 6249 7501 8727
0499 2544 4910 6284 7622 9022
0596 2782 5083 6290 7645 9026
0661 2863 5085 6365 7761 9082
0757 2900 5112 6372 7912 9101
0936 2909 5200 6385 7932 9246
0967 2912 5209 6654 7937 9317
1072 2963 5390 6679 7982 9387
1239 3060 5439 6699 7987 9606
1285 3340 5461 6826 8033 9758
1376 3342 5617 6890 8093 9793
1437 3398 5627 6926 8167 9801
1664 3402 5758 6938 8345 9806
1668 3486 6053 7002 8389
2033 3801 6084 7117 8473

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/11/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:20
1st Prize Rs.100000/- 292124
2nd Prize Rs.7000/- 40310
3rd Prize Rs.3500/-
10611 15583 34483 50216 62318
64610 66534 72970 75635 98857
4th Prize Rs.200/-
1154 1537 2974 3369 4851
5311 6951 7609 7963 9773
5th Prize Rs.100/-
0131 0241 0304 0400 0465
0694 3730 8131 8587 9551
6th Prize Rs.50/-
0042 2385 3811 5564 7064 8826
0208 2413 3843 5597 7107 8969
0276 2431 3859 5710 7287 8972
0308 2616 3868 5730 7436 9015
0337 2632 3956 5757 7489 9025
0433 2673 4013 5955 7629 9102
0518 2689 4283 5960 7653 9253
0777 2753 4327 6043 7671 9377
0869 2940 4353 6117 7746 9524
1150 3045 4369 6324 7756 9557
1212 3121 4400 6418 8038 9719
1495 3146 4689 6640 8051 9737
1811 3181 4770 6669 8128 9867
1954 3236 4964 6755 8284 9902
1975 3400 4986 6933 8544 9918
2015 3650 5170 6964 8718
2120 3789 5476 7021 8794

THANGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 127739
2nd Prize Rs.7000/- 62812
3rd Prize Rs.3500/-
04764 16974 28975 29955 31556
34781 45468 71185 75992 97746
4th Prize Rs.200/-
0062 0800 2076 2351 6207
7994 8746 9282 9542 9905
5th Prize Rs.100/-
0199 2331 2611 2893 3444
4429 4912 6108 9110 9494
6th Prize Rs.50/-
0000 1116 3819 5726 7057 8459
0037 1349 3934 5793 7071 8524
0100 1548 4144 5804 7147 8625
0130 1583 4288 5886 7247 8683
0198 1721 4585 5930 7322 8717
0212 1837 4917 5956 7510 9028
0274 1885 5021 6212 7587 9217
0285 1906 5108 6230 7771 9331
0347 1921 5128 6307 7774 9478
0467 2340 5175 6455 7791 9501
0498 2346 5244 6497 7937 9660
0550 2486 5278 6512 8058 9672
0597 2544 5327 6566 8082 9790
0684 2696 5397 6885 8347 9840
0711 2793 5479 6979 8349 9901
0973 2965 5497 6989 8368
1081 3198 5639 7045 8390

ABBLE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 829422
2nd Prize Rs.7000/- 42876
3rd Prize Rs.3500/-
08339 09445 13115 31307 35565
44730 57373 64122 67698 84372
4th Prize Rs.200/-
1861 2525 3242 3249 4966
6630 7267 7846 8002 8398
5th Prize Rs.100/-
0867 1290 1625 2066 2940
4992 6895 8661 9314 9742
6th Prize Rs.50/-
0028 1847 3290 5061 6642 8721
0231 1938 3347 5142 6652 8732
0298 2229 3560 5411 6969 8804
0341 2276 3643 5509 7337 8812
0660 2330 4027 5561 7650 8917
0672 2367 4031 5600 7661 9122
0778 2394 4106 5608 7803 9202
0919 2514 4248 5621 7828 9235
1071 2566 4255 5866 7894 9252
1154 2673 4276 5956 7996 9300
1156 2683 4363 5972 8009 9400
1296 2697 4468 6065 8104 9626
1394 2895 4545 6226 8224 9647
1459 3138 4546 6323 8230 9919
1718 3155 4634 6419 8355 9966
1733 3200 4717 6495 8396
1747 3243 4924 6546 8445

NALLANERAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 153603
2nd Prize Rs.7000/- 12494
3rd Prize Rs.3500/-
06939 20678 23962 25897 39768
41038 44139 65854 73102 93642
4th Prize Rs.200/-
0761 2400 3374 4552 4849
5612 6374 6736 8487 9916
5th Prize Rs.100/-
0004 0346 1422 2972 3622
4355 5361 6099 6908 8477
6th Prize Rs.50/-
0032 1532 2978 4795 6801 8269
0074 1555 3004 5347 6840 8307
0152 1802 3013 5375 7106 8804
0250 1858 3333 5474 7129 8914
0323 1885 3366 5542 7131 8949
0399 1916 3426 5631 7137 8961
0484 2021 3471 5647 7147 8990
0575 2120 3618 5710 7233 9032
0591 2164 3759 6138 7242 9094
0646 2199 4015 6265 7384 9348
0689 2200 4051 6451 7487 9453
0696 2373 4068 6464 7589 9571
0849 2499 4155 6578 7804 9661
1097 2719 4159 6611 7887 9797
1120 2727 4207 6702 8084 9812
1123 2847 4291 6717 8105
1339 2969 4417 6743 8210

SWARNALAXMI SERIES Dr No:20
1st Prize Rs.100000/- 965271
2nd Prize Rs.7000/- 87266
3rd Prize Rs.3500/-
19942 21342 21617 32625 43634
54593 65772 76409 76809 98133
4th Prize Rs.200/-
1102 1822 1894 2146 3758
4954 5526 8192 8462 9131
5th Prize Rs.100/-
0037 2218 2358 3723 3875
6808 8646 8924 9256 9914
6th Prize Rs.50/-
0109 1953 3603 5626 6774 8598
0111 2378 3689 5699 7033 8599
0163 2489 3692 5719 7090 8685
0482 2554 3791 5897 7130 8744
0535 2729 3978 5951 7255 8842
0583 2733 4759 5987 7295 9235
0604 2773 4942 6002 7563 9332
0756 2803 4956 6019 7696 9415
0787 3115 5090 6102 7783 9495
0800 3124 5175 6163 7786 9558
0893 3176 5178 6234 7936 9595
1105 3247 5207 6345 8178 9607
1260 3379 5318 6371 8282 9781
1305 3459 5332 6401 8358 9912
1392 3470 5418 6509 8371 9943
1586 3513 5421 6515 8404
1811 3519 5458 6709 8476

LION SERIES Dr No:20
1st Prize Rs.100000/- 742498
2nd Prize Rs.7000/- 64898
3rd Prize Rs.3500/-
18205 18633 18980 29499 31518
42750 53491 75355 86385 97593
4th Prize Rs.200/-
0420 0994 1669 5623 6377
7030 7556 7595 8421 8596
5th Prize Rs.100/-
2605 3524 3821 4725 6427
6757 7332 8403 8575 9780
6th Prize Rs.50/-
0042 2120 4026 5491 6751 8134
0062 2330 4094 5759 6830 8150
0082 2556 4105 5773 6908 8160
0203 2663 4181 5810 7003 8179
0476 2802 4228 5822 7009 8218
0525 3012 4248 5917 7117 8505
0543 3115 4457 6009 7127 8659
0599 3272 4587 6043 7251 8728
0613 3283 4638 6051 7308 8761
0825 3288 4643 6117 7322 8790
0922 3303 4698 6143 7408 8866
0969 3447 4989 6193 7470 8869
0974 3448 5070 6286 7522 9024
1355 3511 5081 6386 7529 9256
1576 3585 5099 6397 7583 9793
1764 3936 5316 6622 7614
2093 3938 5489 6748 7892



శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు

# కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. శుక్రవారం సాయంత్రం విజయవాడ నుంచి ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాజధాని అమరావతికి ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ఇస్తున్న రూ.15వేలకోట్ల రుణం తదితర అంశాలపై ఆర్థిక మంత్రితో చంద్రబాబు చర్చించినట్టు సమాచారం. అమరావతి నిర్మాణ పనుల పునః ప్రారంభం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం తదిరంశాలపై చంద్రబాబంఉ మాట్లా డినట్లు సమాచారం. నిర్మలా సీతారామన్‌తో భేటీ ముగిసిన తర్వాత విదేశాంగశాఖ మంత్రి జై శంకర్‌తో సీఎం సమావేశమయ్యారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ పథకాలు, ఇతరం శాలు, విదేశాల్లో ఉన్న తెలుగువారి సంక్షేమం తదితరం శాలపై సీఎం చంద్రబాబు జైశంకర్‌తో మాట్లాడారు. ఈ రాత్రికి అమిత్‌షాతో చంద్రబాబు మాట్లాడే అవకాశం శనివారం ఆంగ్ల పత్రిక హిందుస్థాన్ టైమ్స్ నిర్వహిస్తున్న లీడర్‌షిప్ సమ్మిట్‌లో సీఎం పాల్గొననున్నారు. కార్యక్రమం అనంతరం ఢిల్లీ పర్యటన ముగించుకుని మధ్యాహ్నం మహారాష్ట్రకు వెళ్లనున్నారు. మహారాష్ట్రలో రెండు రోజులపాటు ఎన్డీఏ తరపున ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు.

# వచ్చే విద్యాసంవత్సరానికి టీచర్ పోస్టుల భర్తీ



>> షన్లు లేకుండా టీచర్ పోస్టుల భర్తీ చేయాలన్నదే తమ లక్ష్యం.1994నుంచి కేసుల వివరాలు తెప్పించాం,పకడ్బందీగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించాం.టీచర్ పోస్టుల భర్తీకి చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నాం. డిఎస్సీ అభ్యర్థులకు వయోపరిమితి సడలింపుకు సంబంధించిన ఫైలు సీఎం వద్ద ఉంది,అక్కడ నుంచి ఫైలు వచ్చాక ఎంత సడలింపు ఇవ్వాలో నిర్ణయిస్తాం.1994కి ముందు జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో టీచర్స్ రిక్రూట్ మెంట్ జరిగింది.ఆ తర్వాత టిడిపి ప్రభుత్వాల హాయాంలోనే 15డిఎస్సీలునిర్వహించాం. 2.20లక్షల పోస్టులు నోటిఫై చేసి,1.80లక్షల పోస్టులు భర్తీ చేసింది మా ప్రభుత్వాలే.ఇదొక చరిత్ర,గత వైసీపీ ప్రభుత్వ హాయంలో డిఎస్సీ ద్వారా భర్తీచేసిన పోస్టులు సున్నా.ఎన్నికలకు రెండు నెలల ముందు 12-2-2024న నిరుద్యోగులను మభ్యపెట్టడానికి హడావిడిగా 6,100పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చారు.ఆ తర్వాత ప్రక్రియ ముందుకు సాగలేదు.నిరుద్యోగులను మభ్యపెట్ట డానికి మభ్యపెట్టడానికి అరకొరగా ఎన్నికలకు ముందు నోటిఫికేషన్ ఇచ్చారు.జీవో 117తెచ్చి స్కూళ్ళ విలీనం పేరుతో గత ప్రభుత్వం పేద విద్యార్థులు,టీచర్లను ఇబ్బందులకు గురిచేసింది. సమాజంలో మార్పునకు కారణమైన టీచర్లను గత ప్రభుత్వం పనిగట్టుకొని వేధించింది.ఏపి మోడల్ ఎడ్యుకేషన్ తెచ్చే క్రమంలో టీచర్లు భాగస్వాములను చేయాలి.గత ప్రభుత హాయాంలో ప్రభుత్వ స్కూళ్ళలో 6లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు.ప్రభుత్వ విద్యలో నాణ్యత పెంచాల్సి ఉంది.జీవో 117పై ఉపాధ్యా సంఘాలతో కమీషనర్ మాట్లాడుతున్నారు, వాస్తవాలను తెలుసుకుంటున్నాం.జీవో 117కి ప్రత్యామ్నాయం తెస్తాం. ఉపాధ్యాయులపై వేధింపులు ఉండకూడదు. గతంలో తమ సమస్యలపై ఉపాధ్యాయులు ధర్నాలు చేసినప్పుడు దొంగకేసులు పెట్టారు.ఆ కేసులన్నీ డిజిపితో మాట్లాడి తొలగిస్తాం. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మానిటరింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ తెస్తాం.రాబోయే అయిదేళ్ళలో ఏపి మోడల్ ఎడ్యుకేషన్ తెస్తామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# ప్రభుత్వం ఒప్పందం

>> ర్జాతీయంగా అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతికతను ఉపయోగించి విశాఖ మహానగరాన్ని ఇంటర్నెట్ గేట్‌వేగా అభివృద్ధి చేసేలా ఐటీ శాఖతో ఒప్పందం చేసుకున్నారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, డేటా సైన్స్ రంగాల్లో సాఫ్ట్వేర్ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి ఆర్‌టీజీఎస్‌తో ఒప్పందం కుదిరింది. అమరావతి రాజధానిలో అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో స్మార్ట్ టెక్ ఎనేబుల్డ్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ఐఐటీఎం ద్వారా సాంకేతిక సలహాలు పొందేందుకు క్రీడల శాఖ ఒప్పందం చేసుకుంది.

# ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే

>> దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభించిన విధానాలను చూసి కేంద్ర ఆర్థిక శాఖ విస్తు పోయిందన్నారు. మద్యం మీద వచ్చే ఆదాయం రాష్ట్ర ఖజానాకు రావాలన్నది ఉదాహరణ అని అన్నారు. ప్రభుత్వ పరిమితికి లోబడి నీళితీలీ లిమిట్సులో అప్పులు చేయాలి, కానీ ఆ లిమిట్స్ దాటి అప్పులు చేయ డంతో అప్పులు పుట్టని పరిస్థితి వచ్చిందని విమర్శించారు. దీన్ని అధిగమించడానికి మద్య ఆదాయాన్ని రెండు కార్పోరేషన్లకు మళ్లించారన్నారు. మెగా కార్పొరేషన్ మీద మద్యం ఆదాయాన్ని 25ఏళ్లకు తాకట్టు పెట్టి రూ.14,275 కోట్లు అప్పు తెచ్చారని, బాండ్లు రెయిజ్ చేసి అప్పులు తెచ్చి దారి మళ్లించారని మంత్రి పయ్యావుల ధ్వజమెత్తారు. అప్పుల కోసమే రాష్ట్ర ఆర్థిక సంస్థ పేరిట కార్పోరేషన్ పెట్టారని ఆరోపించారు. ఎన్టీఆర్ హెల్త్, స్త్రీ నిధి కార్పోరేషన్, బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ ఫండ్ ఇలా రూ.4738 కోట్ల రూపయలను ఆయా సంస్థల నుంచి డిపాజిట్ల రూపంలో సేకరించి, ఆ డబ్బును దారి మళ్లించి ప్రభుత్వానికి ఇచ్చిందన్నారు. ఇప్పుడు ఆ డిపాజిట్లకు వడ్డీ చెల్లించడానికి ఆ కార్పోరేషన్‌లో ఒక్క రూపాయి కూడా లేదని అన్నారు. బోర్డు తిప్పేసే ఫైనాన్స్ సంస్థలకు ఈ కార్పోరేషనుకు ఉన్న తేడా ఏంటో స్టేట్మెంట్లు ఇస్తున్న పెద్ద మనుషులే చెప్పాలని మండిపడ్డారు. ఈ అప్పులన్నీ ప్రభుత్వ ఆస్తులు. అంటే ఎమ్మార్వో ఆఫీసులు, రైతు బజార్లు, సర్క్యూట్ హౌసులు ఇలా తాకట్టు పెట్టి మరీ తెచ్చారని విమర్శించారు.

స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం దారి మళ్లించిందని మంత్రి పయ్యావుల ఆరోపించారు. రూ.5,308 కోట్లను అభయహస్తం పేరుతో రోజుకు ఒక్క రూపాయి చొప్పున డ్వాక్రా మహిళలు ఎల్ఐసీ వద్ద దాచుకున్న నిధిని వాడేశారన్నారు. 31032019 నాటికి అప్పు రూ.3,75,295 కోట్లు కాగా 12062024 నాటికి అప్పు రూ.9,74,556 కోట్లు ఉందని అన్నారు. పబ్లిక్ అకౌంట్స్ లయబెలిటిస్ కింద రూ.80,914 కోట్ల రూపాయలు ఉన్నాయని తెలిపారు. ఇందులో ప్రభుత్వ ఉద్యోగులు కూడబెట్టుకున్న ప్రావిడెంట్ ఫండ్ నిధులు రూ.16,771 కోట్లు ఉన్నాయని పేర్కొన్నారు. సీపీఎస్ కాంట్రిబ్యూషన్ కింద రూ.1307 కోట్లు, డిపాడజిట్ ఆఫ్ లోకల్ ఫండ్స్ కింద రూ.11,708 కోట్ల రూపాయల నిధులను కూడా మళ్లించారని మండిపడ్డారు. పుస్తకాల ప్రకారం ఈనిధులు ప్రభుత్వం వద్ద ఉన్నాయి. కానీ వాస్తవంగా లేవు. అంటే వాడబడ్డాయని అన్నారు.

**గత ఐదేళ్లలో 227 ఎంవోయూలు పైసా పెట్టుబడి రాలేదు: సీఎం చంద్రబాబు:** విద్యుత్ ఉద్యోగుల సేవింగ్స్ దాదాపు రూ.5,243 కోట్ల రూపాయలు దారి మళ్లాయని మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు. సీసీఎస్ స్కీంలు కేంద్ర పథకాల నిధులనూ మళ్లించేసిందని మండిపడ్డారు. ఈ ఏడాది జూన్ 12వ తేదీ నాటికి 93 కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి దాదాపు రూ.6078.16 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఈ రోజుకు దాదాపు రూ.6306.28 కోట్ల రూపాయల నిధులను చెల్లించి 73 కేంద్ర పథకాలను పునరుద్ధరించామని వివరించారు. 60:40 భాగస్వామ్యం లో వచ్చిన 60 శాతం నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాదాపు రూ.12,367 కోట్ల రూపాయల బకాయిలను చెల్లించామని మంత్రి పయ్యావుల కేశవ్ వివరిచారు.

**అడవి పందుల తరహాలోనే:** రాష్ట్రంలో రహదారులన్నీ పూర్తిగా గుంతలు పడిన పరిస్థితి అని ధ్వజమెత్తారు. అడవి పందులు 10 శాతం పంటను తిని మిగతా 90 శాతం పంటను నాశనం చేస్తామని, అదే తరహాలో ఏపీలోనూ అన్ని వ్యవస్థలనూ ధ్వంసం చేశారని విమర్శించారు. ప్రజలు నమ్మి ఓటేసినందుకు దుర్మార్గంగా పాలన చేశారన్నారు. సంపద సృష్టించేందుకు ఒక్క పనిని, ప్రాజెక్టును కూడా చేపట్టలేదని విమర్శించారు. పెట్టుబడుల కోసం వస్తే పారిశ్రామిక వేత్తలను కూడా తరిమేశారన్నారు. ఈసారి ఎన్డీఏ అధికారంలోకి రాకపోతే రాష్ట్రంలో ఉన్న ఆస్తులు అమ్ముకుని వెళ్లిపోవాలని చాలా మంది చెప్పారన్నారు. తెచ్చిన అప్పులను రెవెన్యూ ఖర్చుల కోసం వినియోగిస్తే రాష్ట్రం అప్పుల విష వలయంలో చిక్కుకుంటుందని మంత్రి పయ్యావుల అన్నారు. అప్పులకు వడ్డీలు తీర్చడానికి, ప్రభుత్వాన్ని నడపడానికి కూడా కొత్త అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. అప్పుల విష వలయంలో చిక్కుకుని తిరిగి కట్టడానికి అప్పులు పుట్టని పరిస్థితి అన్న మంత్రి, దీన్ని అధిగమించడానికి అప్పులు కోసం తప్పులు చేశారని ఆరోపించారు.

**ప్రభుత్వ అప్పు రూ.4,38,728 కోట్లు**

**పబ్లిక్ అకౌంట్ లయబిలిటీస్ (ఉద్యోగస్తుల డబ్బు) రూ.80,914 కోట్లు, కార్పొరేషన్ల అప్పులు రూ.2,48,677 కోట్లు., పౌర సరఫరాల కార్పొరేషన్ అప్పు రూ.36,000 కోట్లు, విద్యుత్ రంగం రూ.34,267 కోట్లు, అవుట్ స్టాండింగ్ డ్యూస్ టు వెండార్స్ స్కీమ్ లు (కాంట్రాక్టర్లకు బకాయిలు) రూ.1,13,244 కోట్లు, ఇప్పటికిప్పుడు ఉద్యోగులకు ఇవ్వాల్సింది రూ.21,980 కోట్లు, నాన్ కంట్రిబ్యూషన్ టు సింకింగ్ ఫండ్ రూ.1,191 కోట్లు. ఇవన్నీ కలిపితే రూ.9,74,556 కోట్లు ఇప్పటివరకు తేలిన అప్పులు... అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.**

ఇంకా తవ్వితే ఎంత వస్తుందో నాకు తెలియదు అని వ్యాఖ్యానించారు. దివాలా తీశాం అని ప్రకటిస్తే మా అప్పు కూడా ఉందని అందరూ వస్తుంటారని తాము అలా చెప్పడంలేదని, గుంభనంగా ఏం చేయాలో అదే చేస్తున్నాం అని పేర్కొన్నారు. ఇప్పుడు తాను చెప్పిన అప్పులు తప్పు అని ఎవరైనా అంటే. రండి లెక్కలు చూపి స్తా అని చంద్రబాబు సవాల్ విసిరారు. ఆ లెక్కలు చూపించిన తర్వాత గుంజీళ్లు తీయిస్తా అని హెచ్చరించారు. ప్రజా జీవితాన్ని దుర్వినియోగం చేయొద్దు పిల్ల చేష్టలు వద్దు లెక్కలు లెక్కలే... ఈ లెక్కలను ఎవరూ మార్చలేరు అని స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 16-11-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
పాడ్యమి రా.11.51
కృత్తిక రా.7.27
వర్జ్యం : ఉ.8.41-10.07
దు.ఉ.6.21-7.54
శుభసమయం:ఉ.7.50-8.15, సా.5.20-6.40
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఇంటర్వ్యూలకు హాజరవుతారు. దీర్ఘకాలిక సమస్యలు ఎదురై చికాకులుపెడతాయి.

**వృషభం :** చేపట్టిన పనులలో, పిల్లల చదువులలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా జరుగుతాయి.

**మిథునం:** స్థలాలు, భూములు కొనుగోలుచేస్తారు. బంధువులనుండి శుభవార్తలు అందుకొంటారు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. అనుకోని అతిథులనుండి ఆహ్వానాలు అందుతాయి.

**సింహం:** కీలక వ్యవహారాలు అనుకున్న రీతిలో పూర్తిచేస్తారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును.

**కన్య:** ఉద్యోగాలలో ఆటంకాలు ఎదురైనా అధికమిస్తారు. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**తుల :** దీర్ఘకాలిక సమస్యలనుండి బయటపడతారు. కుటుంబ సభ్యుల నుండి సాయం అందుకొంటారు.

**వృశ్చికం:** గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**ధనుస్సు:** సోదరులనుండి విలువైన సమాచారం అందుకొంటారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** మిత్రుల ద్వారా కొన్ని సమస్యలు ఎదురై చికాకులకలిగిస్తాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:** వృత్తి-వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో ముందుకుసాగుతారు. వాహన సౌఖ్యం.

**మీనం:** మెలకువ అవసరం. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విద్యాసాగర్ బెయిల్ పిటిషన్‌పై నేడు తీర్పు

## నటి కాదంబరి జెత్వానీ కేసు

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** బాలీవుడ్ నటి కాదంబరి జెత్వానీ కేసులో ప్రధాన నిందితుడు కుక్కల విద్యాసాగర్ బెయిల్ పిటిషన్‌పై విజయవాడ కోర్టులో గురువారం విచారణ జరిగింది. తనను తప్పుడు కేసులో ఇరికించి అరెస్టు చేసి వేధింపులకు గురి చేశారని కొద్ది రోజుల క్రితం కాదంబరి జెత్వానీ ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేయగా, వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్‌పై కేసు నమోదు అయిం ఈ కేసులో పరారీలో ఉన్న కుక్కల విద్యాసాగర్‌ను పోలీసులు ఇటీవల డెహ్రాడూన్‌లో పట్టుకుని అరెస్టు చేశారు. ఆయనను పోలీసులు కోర్టులో హాజరుపర్చగా, న్యాయమూర్తి రిమాండ్ ఉత్తర్వులు ఇవ్వడంతో జైలుకు తరలించారు. ఈ క్రమంలో విద్యాసాగర్ బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై గురువారం న్యాయస్థానం విచారణ జరపగా, జెత్వానీ తరపున న్యాయవాది శ్రీనివాసరావు వాదనలు వినిపించారు. విద్యాసాగర్‌కు బెయిల్ మంజూరు చేస్తే ఆయన కేసును ప్రభావితం చేస్తారని కోర్టుకు తెలిపారు. నిందితుడికి ఐపీఎస్ అధికారులు సైతం సహకరించారని తెలిపారు. తప్పుడు పత్రాలు సృష్టించి జెత్వానీని 42 రోజుల పాటు జైలులో ఉంచారని చెప్పారు. విద్యాసాగర్‌కు బెయిల్ మంజూరు చేస్తే వాస్తవాలు బయటకు రాకుండా చేస్తారని అన్నారు. నిందితుడు పారిపోయే అవకాశం ఉందని జెత్వానీ తరపున న్యాయవాది శ్రీనివాసరావు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. బెయిల్ పిటిషన్‌పై ఇరుపక్షాల వాదనలు ముగియడంతో న్యాయమూర్తి తీర్పును రిజర్వు చేశారు. ఈ నెల 16న బెయిల్ పిటిషన్‌పై తీర్పు వెల్లడించనుంది.

# వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభానికి డీఎస్సీ ప్రక్రియ పూర్తి

## - విద్యామంత్రి నారా లోకేష్



**విజయవాడ.నవంబరు 15,ప్రభాతవార్త ప్రతినిధి:** వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభ సమయానికి డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. న్యాయపరంగా చిక్కులు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసనసభలో ఆయన ప్రసంగించారు. గత ఐదు సంవత్సరాల్లో ఉద్యోగ నియామకాలు సున్నా అని విమర్శించారు. గత ప్రభుత్వంలో డీఎస్సీ (దీలీది) ద్వారా ఒక్క పోస్టు భర్తీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి తర్వాత వదిలేశారని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక తొలి సంతకమే మెగా డీఎస్సీ పైనే చేశామని గుర్తు చేశారు. మొత్తం 16,345 పోస్టుల భర్తీకి నిర్ణయం తీసుకున్నట్టు శాసనసభకు వెల్లడించారు. టీడీపీ హయాంలో మొత్తంగా 15 సార్లు డీఎస్సీ నిర్వహించామని వెల్లడించారు. ప్రస్తుతం కూటమి సర్కార్ మెగా డీఎస్సీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోందని అన్నారు. ఇందుకు సంబంధించి అభ్యర్థులకు వయో పరిమితిని పెంచేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో 6 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గారని లోకేశ్ ఆరోపించారు. ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకునేందుకు తమ ప్రభుత్వ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని వెల్లడించారు. ఉపాధ్యాయ సంఘాలతో గత ఐదు నెలలుగా చర్చిస్తూనే ఉన్నామన్నారు. జీవో 117 కు ప్రత్యామ్నాయం చేస్తామన్నారు. ఎక్కడా వేధింపులు లేకుండా చూడాలన్నదే తమ లక్ష్యం అన్నారు. అలాగే పాఠశాలల్లో మరుగుదొడ్ల ఫొటోలు తీయటం ఉపాధ్యాయుల బాధ్యత కాదని ఇప్పటికే తేల్చి చెప్పామన్నారు. ఉపాధ్యాయులపై వైఎస్సార్సీపీ హయాంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రంపై చిత్తశుద్ధితో ఉన్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ మోడల్ ఎడ్యుకేషన్‌లో ఉపాధ్యాయుల్ని భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. గత ప్రభు త్వం ఎలాంటి అధ్యయనం నిర్వహిం చకుండా హై స్కూల్ ప్లస్ అంటూ జూనియర్ కళాశా లలను మార్చిందని మంత్రి లోకేశ్ వ్యాఖ్యా నించారు. ఇంటర్‌కు, పాఠశాల విద్యకూ తేడా ఉందని మంత్రి శాసనసభలో అన్నారు. దీనిపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు.

# తిరుమల సమాచారం

## రాష్ట్ర ప్రజలకు తాతయ్యగుంట గంగమ్మ ఆశీస్సులు ఉండాలి

### - ఆలయంలో వేడుకగా చండీహోమం



**తిరుపతి,నవంబర్ 15ప్రభాత వార్తప్రతినిధి:** రాయలసీమజిల్లాలకే తలమానికంగా ఉన్న గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ కరుణాకటాక్షాలతో రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు ఆలయ మాజీ ఛైర్మన్ ఆర్‌సి మునికృష్ణ తెలిపారు. కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా గంగమ్మ ఆలయంలో శుక్రవారం ఉదయం అర్చకులు శాస్త్రోక్తంగా ఛండీహోమం నిర్వహించారు. ఇందుకు తొలుత ఆలయం ఆవరణలో గణపతిపూజ, విశ్వక్సే నారధన, హోమం చేపట్టి మహాపూర్ణాహుతితో ముగించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు సంతోషంగా గడపాలని వేడుకున్నారు. అనంతరం గృహస్థభక్తులకుఅమ్మవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ ఇఒ జయకుమార్ ,అర్చకులు పాల్గోన్నారు.

## శ్రీవారి సేవలో హిమాచల్‌ప్రదేశ్ డిప్యూటీ సిఎం ముఖేశ్‌అగ్నిహోత్రి



**తిరుమల,నవంబర్ 15ప్రభాత వార్తప్రతినిధి:** తమ హిమాచల్‌రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలని, అందరికీ శ్రీవారి ఆశీస్సులు మెండుగా కలగాలని ప్రార్థించినట్లు హిమాచల్‌ప్రదేశ్ డిప్యూటీ సిఎం ముఖేశ్‌అగ్నిహోత్రి తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి దర్శనం తనకెంతోసంతోషం కలిగించిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల బరిలో ఉన్న రైల్వే కార్మిక సంఘాలు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 15,ప్రభాతవార్త** రానున్న డిసెంబరు 4,5,6వ తేదీల్లో జరగబోయే రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో నామినేషన్ల ఉపసంహారణ ప్రక్రియ అనంతరం ఎన్నికలలో పోటీ చేస్తున్న కార్మిక సంఘాల వివరాలను,ఆయా కార్మిక సంఘాలకు కేటాయించిన ఎన్నికల గుర్తులను/చిహ్నాలను దక్షిణ మధ్య రైల్వే ఎన్నికల అధికారి ఆర్ మోహన్‌రాజా శుక్రవారం వెల్లడించారు. ఈ ఎన్నికల నామినేషన్ల గడువు అక్టోబరు 25తో ముగిసిన విషయం విధితమే. నామినేషన్ల ఉపసంహారణ అనంతరం పోటీలో ఉన్న కార్మిక సంఘాల వివరాలు వాటికి కేటాయించిన ఎన్నికల గుర్తుల వివరాలు ఇలా వున్నాయి. ఆల్ ఇండియా రైల్వే ట్రాక్ మెయిన్టైనర్ యూనియన్(ఏఐఆర్‌టియు) ఎన్నికల గుర్తు-రైలు మార్గం, దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘ్(డిఎంఆర్‌కెఎస్)ఎన్నికల గుర్తు-కార్మికుని పిడికిలి, ఇండియన్ రైల్వే మజ్దూర్ యూనియన్(ఐఆర్‌ఎంయు) ఎన్నికల గుర్తు-స్టార్, రైల్ మజ్దూర్ యూనియన్ (ఆర్‌ఎంయు) ఎన్నికల గుర్తు-టైగర్/పులి, దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్(ఎస్‌సిఆర్‌ఇఎస్) ఎన్నికల గుర్తు-రైలింజన్, దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్(ఎన్ సి ఆర్ ఎం యు)ఎన్నికల గుర్తు-జెండాలను పోటీ చేస్తున్న కార్మిక సంఘాలకు కేటాయించినట్లు తెలిపారు.

# ప్రశ్నోత్తరాల సమయానికి ఆలస్యంగా వచ్చిన మంత్రిపై స్పీకరు అసహనం



స్పీకరు అయ్యన్న పాత్రుడు

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీకి ఆలస్యంగా వచ్చిన ఒక మంత్రిపై స్పీకర్ అయ్యన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ప్రారంభం అవ్వగానే ప్రశ్నోత్తరాల సమయం ఉంటుంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయా మంత్రులు సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది.ఇందు కోసం మంత్రులు విస్తృతమైన కసరత్తే చేస్తుంటారు. వీలైనంతవరకు ముందుగానే అసెంబ్లీకి కూడా వచ్చి తమ ప్రశ్నల కోసం ఎదురు చూస్తుంటారు. ప్రశ్నలకు లిఖిత పూర్వకంగా బదులిస్తారు.ఒక వేళ మంత్రి రాలేకపోతే,స్పీకరుకు సమాచారం అందించి.,మరో మంత్రితో సమాధానం చెప్పిస్తారు.ఈరోజు ఒక మంత్రి తాను సమాధానం చెప్పాల్సిన సమయానికి అసెంబ్లీకి రాలేదు. దీంతో స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇంతకీ ఎవరా మంత్రి అంటే? సాధారణంగా అసెంబ్లీ ఉదయం సరిగ్గా తొమ్మిది గంటలకు ప్రారంభమవుతుంది. ప్రారంభమవగానే ప్రశ్నోత్తరాల సమయాన్ని తీసుకుంటారు. ఆ సమయానికి మంత్రులందరు చేరుకుంటారు. ఈరోజు కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ నాలుగో ప్రశ్నకి సమాధానం చెప్పాల్సి ఉంది. మొదటి మూడు ప్రశ్నలు వాయిదా పడడంతో.. ఈరోజు ప్రశ్నోత్తరాల సమయానికి మొదటి మూడు ప్రశ్నలు వాయిదా పడ్డాయి. దీంతో నేరుగా నాలుగో ప్రశ్నకే మొదటి సమాధానం చెప్పాల్సిన పరిస్థితి అసెంబ్లీలో ఏర్పడింది. మొదటి మూడు ప్రశ్నలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వేసిన ప్రశ్నలు. వాళ్ళు ఎవరు అసెంబ్లీకి రాకపోవడంతో ఆ ప్రశ్నల్ని స్పీకర్ వాయిదా వేసే అవకాశం ఉంటుంది. ఎందుకంటే ప్రశ్న వేసిన సభ్యులే రాకపోతే ఇక సమాధానం ఎవరికి చెప్పాలి? దానికి సంబంధించిన క్లారిఫికేషన్ ఎవరికి ఇవ్వాలి? అంటూ స్పీకర్ వాయిదా వేశారు. దీంతో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆరుమిల్లి కార్మిక శాఖ మంత్రికి ఒక ప్రశ్న వేశారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఈఎస్‌ఐ హాస్పిటల్ ఏర్పాటుకు సంబంధించిన ప్రశ్న ఆది. అయితే ఆ సమయానికి కార్మిక శాఖ మంత్రి అసెంబ్లీకి చేరుకోలేదు. దీంతో స్పీకర్ చేసేదేం లేక తర్వాత ప్రశ్నకు వెళ్లారు. మంత్రి రాగానే చురకలు మొదటి మూడు ప్రశ్నలు వాయిదా పడ్డ విషయాన్ని తెలుసుకున్న కార్మిక శాఖ మంత్రి హడావిడిగా అసెంబ్లీకి చేరుకున్నారు. అప్పటికే ఆయన ప్రశ్న వాయిదా పడిపోయింది. దీంతో కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు స్పీకర్ అయ్యన్న చురకలు అంటించారు. ప్రశ్నోత్తరాల సమయానికి అసెంబ్లీలో మంత్రి లేకపోవడంతో ప్రశ్నను వాయిదా వేసిన స్పీకర్ అనంతరం వచ్చిన మంత్రిని ప్రశ్నోత్తరాల సమయాన్ని సీరియస్‌గా తీసుకోవాలని కోరారు. మంత్రులే లేట్‌గా వస్తే ఎలా అంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. సకాలంలో వచ్చేందుకు మంత్రులు ప్రయత్నించాలని కోరారు. దీంతో ఆలస్యానికి క్షమాపణ చెప్పిన మంత్రి సుభాష్ తర్వాత తన ప్రశ్నకు సమాధానం చెప్పారు.

మరో వైపు ఏపీ అసెంబ్లీలో పలువురు మంత్రులు సభా సంప్రదాయం పాటించడం లేదు.సభలో అడుగుపెట్టినప్పుడు., బయటకు వెళ్ళేటప్పుడు ప్రతి సభ్యుడు స్పీకరు నమస్కరించడం సంస్కారంగా ఉంది.సీఎం. డీసీఎం,సీనియర్ మంత్రులే ఈ విధానం పాటిస్తుంటే కొందరు ఎంఎల్ఏ ఈ పద్ధతిని పాటించడం లేదు.

# ఆర్టీసి బస్సుల్లో వృద్ధులకు రాయితీ

## మార్గదర్శకాలు జారీ

**విజయవాడ నవంబర్ 15 ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్సుల్లో వృద్ధుల ప్రయాణానికి రాయితీ టికెట్లు జారీకి పాటించాల్సిన నిబంధనలకు సంబంధించి సిబ్బందికిఏపీఎస్‌ఆర్టీసీ మార్గదర్శకాలు జారీ చేసింది. అన్నీ జిల్లాల డీపీటీవో, ఈడీలకు ఆర్టీసీ ఆపరేషన్స్ ఈడీ అప్పలరాజు ఆదేశాలు జారీ చేశారు. 60 ఏళ్లు నిండిన వృద్ధులకు బస్సుల్లో ప్రయాణానికి టికెట్ ధరలో 25 శాతం రాయితీని ఆర్టీసీ ఎప్పటినుంచో కల్పిస్తోంది. టికెట్లు జారీ చేసే సమయంలో వయసు నిర్ధరణ కోసం గుర్తింపు కార్డులు చూపించే విషయమై సిబ్బందికి వృద్ధులకు మధ్య బస్సుల్లో వాగ్వాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆధార్‌కార్డు ఒరిజినల్ ఉంటేనే సిబ్బందికి టికెట్లు జారీ చేస్తున్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఇతర కార్డులను అంగీకరించడం లేదు. ఒరిజినల్ లేనప్పుడు డిజిటల్ కార్డులు చూపించవచ్చని తెలిపినా అవగాహన లేమితో టికెట్లు జారీకి నిరాకరిస్తున్నారు. దీనిపై పలు ప్రాంతాల నుంచి వృద్ధులు ఆర్టీసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. దీంతో రాయితీ టికెట్లు జారీ కోసం పాటించాల్సిన నియమ నిబంధనలను తెలియజేస్తూ సిబ్బందికి తాజాగా మరోసారి ఆదేశాలిచ్చింది. వృద్ధులు తమ ఆధార్ కార్డు లేదా సీనియర్ సిటిజన్ ఐడీ కార్డు, పాన్ కార్డు, ఓటర్ ఐడి, పాస్‌పోర్టు , రేషన్ కార్డులో ఏదో ఒకటి చూపించి రాయితీ పొందవచ్చునిస్పష్టం చేసింది. ఒరిజినల్ గుర్తింపు కార్డు లేకపోతే ఫోన్‌లో డిజిటల్ గుర్తింపు కార్డులు చూపించినా రాయితీ టికెట్ జారీ చేయాలని సిబ్బందిని ఆర్టీసీ ఆదేశించింది. ప్రాంతం, రాష్ట్రంతో సంబంధం లేకుండా అందరికీ, అన్ని బస్సుల్లో వృద్ధులకు రాయితీ టికెట్లు ఇవ్వాలని సిబ్బందికి యాజమాన్యం స్పష్టం చేసింది.

## అంతా మంచి జరగాలని వేడుకున్నా

### - శ్రీవారి సేవలో సినీనటుడు విశ్వక్‌సేన్



**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు అంతా మంచి జరగాలని, తాను నటిస్తున్న "మెకానిక్‌రాక్స్"చిత్రం విజయవంతంగా పూర్తికావాలని స్వామివారిని వేడుకున్నట్లు సినీనటుడు విశ్వక్‌సేన్ తెలిపారు. తెరకెక్కుతున్న ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని నిర్మిస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం ఉదయం ఆయన విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కార్తికపున్నమి వెలుగుల్లో గరుడునిపై మలయప్ప



**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసం పౌర్ణమిఘడియల వేళ పౌర్ణమి వెలుగుల్లో శుక్రవారం రాత్రి మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకుని సహస్రదీపాలంకరణసేవలో వయ్యారంగా పూజలందుకున్నారు. అక్కడ నుంచి బయలుదేరి వాహనమండపం చేరుకున్నారు. వాహనమండపం వద్ద ఆలయ అర్చకులు విశేషఅలంకారభూషితుడైన మలయప్పను కొలువుదీర్చి వేదమంత్రాల నడుమ కర్పూర హారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవింద నామస్మరణల మధ్య గరుడవాహనం మెల్లగా ఆలయం ముందునుంచి కదులుతూ మాఢవీధుల్లో ఊరేగారు. ఈ వాహనసేవలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్‌ఒలు నెట్టంతులసీవెంకటరామ్‌కుమార్, అల్లం సురేంద్ర, అర్చకులు,భక్తులు పాల్గోన్నారు.

# సిబిఐ వలలో మరో రైల్వే చేప

**గుంతకల్లు రైల్వే,నవంబరు 15,ప్రభాతవార్త** కేంద్ర అవినీతి నిరోధక సంస్థ సిబిఐ వలలో రైల్వేకి చెందిన మరో అవినీతి చేప పడింది. వివరాల్లోకి వెళితే ఉత్తరప్రదేశ్‌లోని ఈశాన్య రైల్వే,లక్నో డివిజన్ గోండా రైల్వే స్టేషన్‌లో ఇంజనీరింగ్ విభాగానికి చెందిన రైలు మార్గాల నిర్వహణ విభాగం(పిడబ్ల్యుఐ) సీనియర్ సెక్షన్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న సీనియర్ సబార్డినేట్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన మెటీరియల్ డిపో నుంచి మెటీరియల్‌ను తరలించేందుకు టన్నుకు రూ.100లు చొప్పున రెండు మాసాల నుండి తరలించిన ఐదువందల టన్నుల రైల్వే మెటీరియల్‌కు గాను రూ.50వేలు లంచం డిమాండ్ చేశారు. రూ.50వేలను ఇవ్వని పక్షంలో ఆపివేయడంతో పాటు,కొనసాగుతున్న టెండర్‌ను రద్దు చేస్తామని బాధిత గుత్తేదారును బెదిరించడంతో సదరు గుత్తేదారు సిబిఐని ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన సిబిఐ అవినీతి నిరోధక బృందం బాధిత గుత్తేదారును లంచం డిమాండ్ చేసిన పట్టుకుని రిమాండ్‌కు పంపారు.

# కల్తీనెయ్యి విచారణకు వచ్చే వారంలో తిరుమలకు సిబిఐ సిట్ టీమ్

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాల తయారీకి గతంలో కల్తీనెయ్యి వినియోగించారనే ఆరోపణలపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో నియామకమైన సిబిఐ సిట్ బృందం రానున్న వారంలోతిరుమలకు వస్తున్నట్లు సమాచారం. దేవదేవుడి దర్శనం తరువాత అంతటి పవిత్రత, ప్రాధాన్యత ఉన్న లడ్డూలను కల్తీనెయ్యితో తయారుచేసి విక్రయించారనేది ప్రస్తుత ప్రభుత్వం ఆరోపణ. ఈ ఆరోపణలతో విచారణకు సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రత్యేక టీమ్ నియామకమైంది. ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో సిబిఐ నుండి హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, విశాఖపట్నంలోని సిబిఐ శాఖనుండి ఎస్‌పి మురళీరాంభాతో బాటు ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ నుండి గుంటూరు రేంజి డిఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, విశాఖపట్నం రేంజి డిఐజి గోపీనాధజెట్టీ, కేంద్ర ఆహారభద్రత విభాగం నుండి సలహాదారుడు డాక్టర్ సత్యేనకుమార్ ఉన్నారు. ఈ బృందం ఈనెల 18వతేదీ టిటిడి ధర్మకర్తలమండలి సమావేశం తరువాత తిరుపతి,తిరుమలకు చేరుకుంటుంది. దాదాపు వారం.పదిరోజులు ఇక్కడే ఉండి సమగ్ర విచారణ చేయనుంది. విచారణ క్షేత్రస్థాయి నుండి లడ్డూల తయారీ, విక్రయాల వరకు చేపడతారనేది తెలుస్తోంది. రాష్ట్రంలోని గత వైసిపి ప్రభుత్వం, హయాంలోని టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, అధికారులు మొత్తం కలసి దేవుని లడ్డూప్రసాదాల తయారీకి నాణ్యతలేని పలురకాల కల్తీనెయ్యి వినియోగించారనే ప్రధాన ఆరోపణలు నెలన్నరరోజుల క్రిందట సంచలనం రేకెత్తించిన విషయం తెలిసిందే. సిబిఐ టీమ్‌లోని అధికారులు ఇక్కడకు చేరుకున్న తరువాత చేపట్టే దర్యాప్తుపై ఇప్పటికే టిటిడి అధికారులు, మార్కెటింగ్ విభాగం, కొనుగోళ్ళు విభాగంలో కీలకమైన పూర్వ అధికారులు, ఉన్నతాధికారులను విచారణకు పిలుస్తారనే వాదనలు లేకపోలేదు. మరీ సిబిఐ సిట్ బృందం రాకకుముందే తిరుపతిలో,తిరుమలలో టిటిడి ఉద్యోగుల్లో మళ్ళీ ఆందోళన మొదలైంది. ఈ వ్యవహారం కొలిక్కివస్తే తప్పులు చేసిన వారికి, పాపం పండినట్లేనని ఉద్యోగులు,భక్తులు చర్చించుకుంటున్నారు.

# టిటిడికి 15 ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలు విరాళం

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి దాతలు ,భక్తులు పలు రకాలుగా విరాళాలు అందజేస్తున్నారు. కార్తీకపౌర్ణమి పర్వదినం సందర్భంగా శుక్రవారం ఉదయం తెలంగాణా హైదరాబాద్‌కు చెందిన ఫెరల్ మినరల్స్ మైన్స్‌ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండి సి.వెంకటనాగరాజ 15 టివిఎస్ ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలను విరాళమిచ్చారు. ఈ వాహనాలకు ఉదయం ఆలయం ముందు ప్రత్యేక పూజలు చేసి అనంతరం వాహనాల తాళాలను,రికార్డులను దాత టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. ఈ వాహానాల విలువ సుమారు 22లక్షలు రూపాయలు ఉంటుందని తెలిపారు. టిటిడి అధికారులు, ఉద్యోగులు విధి నిర్వహణలో భాగంగా అవసరమైన సేవలకు ఈ వాహనాలను వినియోగించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, రవాణావిభాగం డిఐ సుబ్రమణ్యం, దాత కుటుంబం పాల్గొన్నారు.

# దక్షిణ భారత న్యాయవాదుల సదస్సుకు హాజరుకండి : సుంకర

## నూతన క్రిమినల్ చట్టాల అమలు నిలిపివేయాలని కోరుతూ ఉద్యమం

### పలు రాష్ట్రాల నుండి విచ్చేస్తున్న న్యాయవాదులు

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్త** జులై 1 నుండి కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన నూతన క్రిమినల్ చట్టాల అమలును నిలిపివేయమని కోరుతూ ఈ నెల 17 ఆదివారం మద్రాసులో జరుగనున్న న్యాయవాదుల సదస్సుకు న్యాయవాదులు హాజరుకావాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియర్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్రప్రసాద్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మద్రాసు నగరం లోని తెనియంపేట్ లోని కామరాజర్ హాల్ నందు తమిళనాడు,పుదుచ్చేరి న్యాయవాదుల జెఎసి అధ్వర్యంలో నిర్వహించనున్న దక్షిణ భారత న్యాయవాదుల సదస్సుకు దేశంలోని తమిళనాడు,పుదుచ్చేరి,కేరళ,కర్నాటక రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున న్యాయవాదులు పాల్గొంటారని,మన రాష్ట్రం నుండి కూడ న్యాయవాదులు విరివిగా హాజరుకావాలని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమలులోకి తీసుకు వచ్చిన భారతీయ న్యాయ సంహిత,నాగరిక్ సురక్షా సంహి,సాక్షా అధినియం చట్టాలు ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించే విధంగా ఉన్నాయని, న్యాయ వ్యవస్థలో పోలీస్ యంత్రాంగానికి యథేచ్ఛగా అధికారాలను కల్పిస్తూ,న్యాయ వ్యవస్థకున్న అధికారాలను కుదిస్తూ,న్యాయ వ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఈ చట్టాల అమలుకు ప్రజలకు నష్ట దాయకం అని దేశ వ్యాప్తంగా న్యాయవాదులు ఉద్యమం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఉద్యమ కార్యాచరణను రూపొందించు కోడానికి, వెంటనే నూతన క్రిమినల్ చట్టాల అమలును నిలుపుదల చేయాలని డిమాండ్ చశారు.

# రాష్ట్ర వ్యాప్తంగా మరికొంత మంది ఎపిపిల నియామకాల రద్దు

**విజయవాడ క్రైం,నవంబరు 15,ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా ఎపిపిలుగా కొనసాగుతున్న కొంతమంది నియామకాలను రద్దు చేస్తూ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ సిఫార్స్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మచిలీపట్నం లోని అసిస్టెంట్ సెషన్స్ కోర్టుకు ఎపిపిగా నియామకమైన మురాల లక్ష్మీ వెంకటేష్ బాబు,విజయవాడ,5వ అదనపు అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో ఎపిపిగా పనిచేస్తున్న చామర్తి శ్రీరామచంద్రమూర్తి,విజయవాడ 4వ అదనపు అసిస్టెంట్ సెషన్స్ కోర్టుకు ఎపిపిగా పనిచేస్తున్న సంకా పరమేశ్వరరావు,రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎపిపిగా పనిచేస్తున్న జి.మాలతి,గుడివాడ లోని అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో ఎపిపిగా వ్యవహరిస్తున్న నీలం బెంజిమన్,అవనిగడ్డ లోని అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో ఎపిపిగా పనిచేస్తున్న చిట్టిప్రోలు వెంకట కృష్ణ ప్రసాద్,నూజివీడు లోని అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో ఎపిపిగా పనిచేస్తున్న జంగం దేవదాస్ గాంధి,తిరుపతిలో గంధపు చెక్కల స్మగ్లింగ్ కేసులను విచారించే అదనపు జిల్లా కోర్టుకు ఎపిపిగా నియామకం కాబడ్డ స్పెషల్ పిపి కె.నగేష్ నియామకాలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

స్కూటర్స్ ఇండియా లిమిటెడ్
యొక్క రెసిడ్యుయల్ షేర్ హోల్డర్‌ల యొక్క గమనిక నిమిత్తం ఎగ్జిట్ ఆఫర్
(ఒక భారత ప్రభుత్వ సంస్థ)
కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్ : L25111UP1972GOI003599
నమోదిత కార్యాలయం : 3/481, 1వ అంతస్తు, వికల్పఖండ్
గోమ్తీ నగర్, లక్నో, ఉత్తర ప్రదేశ్, ఇండియా-226010: టెలిఫోన్ నం: 0522-3119593
వెబ్‌సైట్ : www.scootersindialimited.com, ఇ-మెయిల్ ID : csscooterindia@gmail.com

ఈ ఎగ్జిట్ ఆఫర్ బహిరంగ ప్రకటన ("ఎగ్జిట్ ఆఫర్ PA") జారీ చేయబడుతూ తెలియచేయునది ఏమనగా, స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ ("కంపెనీ") BSE లిమిటెడ్ ("BSE") నుండి తనంటతానుగా డిలిస్టింగ్‌కు సంబంధించిన 2024, ఆగస్టు 17న మొదట్లో జారీచేసిన ప్రకటనకు కొనసాగింపుగా డిలిస్టింగ్ ఆఫర్ అనంతరం కూడా ఈక్విటీ షేర్‌లు కలిగి వుండి కొనసాగించే మరియు SEBI చే ("ఎగ్జిట్ విండో") చే జూన్ 20,2024 నుండి జూన్ 19, 2026కు లేదా అటువంటి మొదట్లోని తేదీ అనుమతి పొందిన, ఈక్విటీ షేర్ (ఎగ్జిట్ ధర) ఒక్కంటికి రూ.31.78/- యొక్క ఎగ్జిట్‌ధర వద్ద ఎక్వైరర్‌కు, వారి ఈక్విటీ షేర్‌లు ఇచ్చే కోర్కెగల మిగిలివున్న పబ్లిక్ షేర్ హోల్డర్‌లు ("రెసిడ్యుయల్ షేర్ హోల్డర్‌లు")కు ఇవ్వబడుతున్న ఎగ్జిట్ ఆఫర్ గురించి తెలియచేయడానికి ఇందుమూలముగా ప్రకటించడమైనది. ఎగ్జిట్ దరఖాస్తు ఫారం ("ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్")తో సహా ది ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్, 16-11-2024న రెసిడ్యుయల్ షేర్ హోల్డర్‌లకు పంపబడుతున్నది. ఎక్వైరర్ నుండి ఎగ్జిట్ దరఖాస్తు ఫారం స్వీకరించిన సంబంధిత కేలండర్ నెల ముగింపు రోజు నుండి 10 పని రోజులలో ("నెలవారీ చెల్లింపు సైకిల్") నెలవారీ ప్రాతిపదికపై, వారు చెల్లింపు చేయవలసి వుంది.
కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.scootersindialimited.com వద్ద, రిజిస్ట్రార్ యొక్క వెబ్‌సైట్ www.skylinerta.com వద్ద మరియు మేనేజర్ యొక్క వెబ్‌సైట్ www.corporateprofessionals.com కు లేదా క్రింద ఇవ్వబడిన లింక్ స్కాన్ వలన దయచేసి ఎగ్జిట్ దరఖాస్తు ఫారం ("ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్")తో సహా ది ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్, అందుబాటులో పొందవలసినదిగా ఇందుమూలముగా ప్రకటించడమైనది.

(ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్ చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)
(ఎగ్జిట్ దరఖాస్తు ఫారం చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)
(షేర్ ట్రాన్స్‌ఫర్ ఫారం చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)

ప్రదేశం : లక్నో
తేదీ : 16.11.2024
ఎక్వైరర్ తరపున మరియు కొరకు
సం/- నవీన్ కౌల్
(అధీకృత సంతకందారులు)

వార్త

ఏదైనా మంచి సాధించాలనుకున్నప్పుడు క్రమించే భావం, విమర్శలను భరించే సహనం ఉండాలి.

-షేక్స్పియర్

# ఈ సంపదకు అర్థం 'వ్యర్థా'లేనా!

చెత్త నుంచి సంపద సృష్టిస్తానని ఎవరేనా అంటే అదోలా చూస్తాం. అది సాధ్యమో అసాధ్యమో తెలుసుకోకుండా ఎద్దేవా చేసేస్తాం. ఇదేదో ఎవరికీ తెలియని రసాయనిక ప్రక్రియ ఏమీ కాదు. ఇందులో మాయామర్మం ఏమీలేదు.కానీ అందులో దాగి ఉన్న తత్వమేమిటో తెలియాలి. స్వచ్ఛభారత్ నేపథ్యంలో వ్యర్థాల నిర్వహణలో ఇప్పటికే కొత్త కొత్త అలవాట్లు ఆలోచనలతో మంచి ఆదాయం సమకూరుతోందంటే ఆశ్చర్యమే మరి. దేశంలో విసర్జన వ్యర్థాలపై ఈ యేడాది కేంద్రప్రభుత్వం రూ.650 కోట్లు ఆర్జించింది. నిజానికి మన దేశమే ప్రపంచంలో అతిపెద్ద ఇ-వేస్ట్ ఉత్పత్తిదారు.సాధారణంగా చెత్తనుంచి విద్యుత్ తీయగలుగుతామన్న మూడు దశాబ్దాలనాడు ఏలికలు చెప్పిన మాటలు ఇప్పుడు నిజమయ్యాయి. సంపద సృష్టించడమంటే ఇలాగే. ఫలానా విధంగానే అని లేదు. ఏదో విధంగా రోడ్లపై, కార్యాలయాల్లో, ఫ్యాక్టరీలో ఉన్న 'చెత్త'ను అక్కడలేకుండా చేయాలి. గత పదేళ్లుగా స్వచ్ఛభారత్ మిషన్ బాగా పనిచేస్తూ వ్యర్థాల నిర్వహణలో సమగ్ర యాజమాన్య విధానాలు పాటించే విధంగా చేయడం వల్ల అటు శుభ్రత, ఇటు రాబడి ఉభయతార కంగా ప్రభుత్వ ఖజానాకు చేరుతోంది.శుభ్రత వలన కలిగే ఆరోగ్యంఎంతో గొప్పది, అలాగే ఆదాయమూను. పరిశుభ్రత పాటించే కార్యక్రమంలో భాగంగా నిన్న మొన్నటివరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'చెత్త' మీద 'పన్ను' వేసి ప్రజల శాపనార్థాలకు లోనైంది. 'చెత్త'నుంచి సంపాదనే ధ్యేయంగా ఉన్న మధ్య కొత్తగా గద్దెనెక్కిన పాలకులు ఈ కార్యక్రమాన్ని 'పన్ను' రద్దు చేయడం ద్వారా చెత్త సేకరణ, పేరుకుపోయిన చెత్తపట్ల చిరాకుపడే పరిస్థితి నుంచి జనాన్ని కాపాడారు. కేంద్రప్రభుత్వమే కాదు కొన్ని ప్రైవేట్ సంస్థలు కూడా 'చెత్త'ను అమ్ముకోవడం ద్వారా ఆదాయం సాధించాయి. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించి కేంద్రప్రభుత్వం వద్ద ఎక్స్పెండెడ్ ప్రొడ్యూసర్ లయబిలిటీ విధానాన్ని అమలు చేస్తోంది. ప్లాస్టిక్‌తోపాటు శహరీ వ్యర్థాలు, పారిశ్రామిక వ్యర్థాలు, వాణిజ్య వ్యర్థాలు, నిర్మాణ వ్యర్థాలు, ఔషధ వ్యర్థాలు కూడా వినియోగదారునికి ఆదాయాన్నిస్తాయి. ఈ వ్యర్థాలలో ప్లాస్టిక్ లోహాలు, కాథోడ్ రేట్యూబ్స్ ప్రింటెడ్ కేబుల్స్, సర్క్యూట్ బోర్డులు ఉంటాయి. 'చెత్త' అనగానే అదేదో ఉపయోగం లేని మాటలా అనిపిస్తుంది. కానీ దేశ జనాభాకు అదెంత మేలు చేస్తుందన్నదీ అర్థం చేసుకోకపోతే ఇక తిప్పలే. భారతదేశంలో 2020 నుంచి 2023 వరకు ప్రతిరోజూ 3.5 మిలియన్ టన్నుల ఘన వ్యర్థాలు పేరుకుపోతున్నట్లు నమోదైంది. ప్లాస్టిక్ ఉత్పత్తి చేసే కంపెనీలు, వాటి సేకరణ, రీసైక్లింగ్ బాధ్యతను చేపడ్తాయి. ఈ ప్రక్రియ జరిపే సంస్థలనుంచి ప్రభుత్వానికి ఫీజుల రూపంలో ఆదాయం, పునర్వినియోగ, వ్యర్థాల నుంచి శక్తిఉత్పత్తి కేంద్రాలు కూడా తయారవుతాయి. శహరీ వ్యర్థాల నిర్వహణలో కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాటా సొమ్మునువారే వినియోగించుకుంటారు. యేటా 2.5 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తిఅయితే అంటే దానిపైనే పదివేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అంచనా.కానీఇప్పుడు ఘనవ్యర్థాలు బాగా పెరిగినందున వాటిపై రాబడి కూడా పెరిగింది. పునర్వినియోగ వ్యర్థాలు కూడా చెప్పుకోదగిన రాబడినందిస్తున్నాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంలో నాలుగు వేల కోట్ల రూపాయలు ఆర్జించారు. ఆ యేటికాయేడు ఈ రాబడి పెరుగుతూనే ఉంది.ఇక శహరీ వ్యర్థాల నిర్వహణలో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ఏటా 50 మిలియన్ టన్నుల వ్యర్థాలు పేరుకుపోతాయి.నగరాల నుండి సేకరిస్తున్న తడి చెత్త, పొడి చెత్త చాలా చోట్ల ప్రజలు విడిగా తీయడంతో శ్రద్ధవహించకపోవడం వలన కొంతభాగంకుళ్లిపోయి మట్టిలో కలిసిపోతుంది. అయినా ఇలాంటి మునిసిపల్ వ్యర్థాలు కూడా ఆయాసంస్థలకు ఆదాయాన్నితెచ్చిపెడుతున్నాయి. ఉపయోగం లేక బయటపడేసిన ఎలక్ట్రానిక్ పరికరాలు 'ఇ' వ్యర్థాలవలన సమకూరే రాబడికూడా చెప్పుకోదగినదే. అయితే సూక్ష్మరూపంలో ఉండే విష పూరిత పదార్థాలు పర్యావరణ ముప్పును కలిగిస్తాయి. వాటి విషయంలో అప్రమత్తం అవసరం. గ్లోబల్ ఈ-వేస్ట్ 2024 మానిటర్ ప్రకారం 2022లో ప్రపంచవ్యాప్తంగా 6.2 కోట్ల టన్నుల ఇ-వ్యర్థాలు ఉత్పత్తయ్యాయి. 2030 నాటికి 32శాతంమేరకు పెరిగి 8.2కోట్ల టన్నులకు చేరుతుంది. కాగా సగటున ప్రతి యేటా 25 లక్షల టన్నులు పెరుగుతున్నట్లు గుర్తించాలి.ఇలా వ్యర్థాలు ఎంత పెరిగితే అంత ఆదాయం సమకూరినట్లే. 2030 నాటికి దేశంలో ఇ-వ్యర్థాల సేకరణ, రీసైక్లింగ్ రేట్లను 60శాతానికి తీసుకురాగలిగితేనే మానవ ఆరోగ్యసూచీ ప్రయోజనాలుకలుగుతాయి. నిజంగా ఈ వ్యర్థాలన్నీ మానవాళి ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరం, పర్యావరణానికీ ముప్పే. చెత్త మీద పన్నుతొలగింపు 'చెత్త నిర్వహణలో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటిస్తే 'చెత్త' మీద వచ్చే ఆదాయం మరింత పెరుగుతుంది. స్క్రాప్‌ల విక్రయం ద్వారా కేంద్ర ప్రభుత్వం భారీగా రాబడి పొందగలుగుతోందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌మాటల్లో తెలుస్తోంది.గత మూడేళ్లలో శహరీ స్క్రాప్‌వలన కేంద్రం 2,364 కోట్లు ఆర్జించింది. ఆదాయం పెరుగుతోందని ఈ-వ్యర్థాలను పెరిగే స్థాయిని అదుపుచేయాల్సిన అవసరముంది. ఈ-వ్యర్థాల విషయంలో మహారాష్ట్ర,తమిళనాడు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. వ్యర్థాల సేకరణలో ఇప్పుడున్న పద్ధతుల్లో మంచి చెడులను విశ్లేషించుకొని సాధారణ చెత్త శుద్ధికి జాతీయ కాలుష్యమండలి సూచించే పద్ధతులను పాటిస్తే 'స్వచ్ఛభారత్' లక్ష్యం నెరవేరుతుంది.

మననం చేయకుండా చదవడం, జీర్ణశక్తికి మించి తినడం లాంటిది.



ఆల్బన్ బెర్గ్

శారీరకంగా కానీ, మానసికంగా కానీ, నైతికంగా కానీ ఆధ్యాత్మికంగా కానీ ఏవిధంగా కూడా బలహీనత పనికిరాదు.



సోక్రటీస్

# ప్రజావాక్కు



## వ్యర్థ ప్రేలాపనలు సిగ్గుచేటు!

అసెంబ్లీ సమావేశాలకు వెళ్లడానికి మొహంచాటేసిన పులివెందుల శాసనసభ్యులు వైఎస్ జగన్, నన్ను డిస్క్వాలిఫై చేస్తారా,రండి చూసుకుందాం అంటూ సవాల్ విసరడం హాస్యాస్పదంగా ఉంది.ప్రజలుఆయనను తమ ప్రతినిధిగా ఎందుకు ఎన్నుకున్నారో కూడా స్పృహ లేకుండా ఈ విధంగా మాట్లాడటం సదరు శాసనసభ్యునికి సిగ్గనిపించడం లేదా?ఒక ప్రతినిధిగా వారికి న్యాయం చేయనప్పుడు ఇంకా ప్రతినిధిగా కొనసాగడం ఎందుకు? వారిలో ప్రజాస్వామ్యస్ఫూర్తి కొరవడింది అని చెప్పడానికి ఇంతకంటే ఏమికావాలి? అయిదు సంవత్సరాలు పరదాల చాటున పాలన సాగించారు. ఇప్పుడు కాలు గడప దాటడం లేదు! అంతమాత్రానికే సవాళ్లు ఎందుకు?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## జైలు భయం లేని రాజకీయులు

ఏ తప్పు చేసినా చేయక పోయినా పోలీసులు స్టేషనుకు రమ్మంటేగుండె దడదడలాడుతుంది.అరెస్టు చేస్తే యింటిల్లపాది భయభ్రాంతులకు గురి అవుతారు. ప్రభుత్వోద్యోగులు ఏప్రబల కారణం లేకుండా అరెస్టయితే వారి ఉద్యోగాలు ఊడతాయి.అవమానం భరించలేక సమాజంలో బ్రతకలేక ఆత్మహత్యలు చేసుకున్నవారున్నారు.కానీరాజకీయ నాయకులు దమ్ముంటే తమను అరెస్టు చేయమంటున్నారు. అరెస్టయితే వారి పరపతి పెరుగుతుంది. ఎన్నికల్లో గెలుస్తారు. మంత్రి పదవులను చేపట్టగలరు. వీరికి జైలు జీవితం మరింత గౌరవాన్ని తెచ్చిపెడుతుంది. ఇదే సామాన్యులకు రాజకీయులకు ఉన్న తేడా.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## రిటైర్మెంట్ పై ప్రభుత్వం నిర్ణయం ప్రకటించాలి

ఏ.పి. మోడల్‌స్కూల్స్ రెగ్యులర్ టీచర్స్ , ప్రిన్సిపల్స్‌కు రిటైర్మెంట్‌వయస్సు ను60ఏళ్లనుంచి 62ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయాలని సిబ్బంది ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసు కుని010హెడ్ ఆఫ్ఎకౌంటు పద్ధతిలో జీతాలు అందిస్తు న్నందున,మోడల్ స్కూల్ రెగ్యులర్‌టీచింగ్ స్టాఫ్‌కు జిల్లా పరిషత్ సిబ్బందికి అందించే అన్ని రకాల సర్వీస్ ప్రయోజనాలు కూడా కల్పించబడాలని ప్రభుత్వ ఉత్తర్వులు జీవోఎంఎస్ 23లో స్పష్టం చేసింది.

-పి.రాజు, శ్రీకాకుళం

## గుట్ట బోర్డుపై పునరాలోచించాలి

ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డియాదాద్రిని తిరిగి యాదగిరి గుట్టగా పేర్కొంటూ హుకుంజారీచేశారు. ఇది మంచి నిర్ణయం. కానీ అయన గుట్టలో కూడా టీటీడీ తరహాలో బోర్డును నెల కొల్పుతామని తెలిపారు.ఇది కొంతవరకు ఆలోచించాల్సిన విషయం. ఇక్కడ బోర్డు పెడితే అందులో రాజకీయాలకు పార్టీలకు చోటీవ్వాలి. బోర్డు పాలన అందులో అవకతవకలు ఎన్నో ఉంటాయి. మళ్ళీ ఇక్కడ వీఐపీ దర్శనం మొదలు అవుతుంది. రేకమండేషన్లు పుట్టుకొస్తాయి. బోర్డు దాని నిర్వహణ ఎన్నికలు ఇవన్నీ వ్యయంతో కూడిన పనులు. కావునా ప్రభుత్వం ఈ నిర్ణయంపై పునరాలోచించాలి. భక్తుల నిర్ణయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## భారత్‌పై అమెరికా ప్రభావం

డెమొక్రటిక్ పార్టీ స్వయంకృతాపరధాన్ని సొమ్ము చేసుకొని డోనాల్డ్ ట్రంప్ గెలిచాడని అనిపిస్తుంది. డెమొక్రటిక్ పార్టీ శ్రామిక వర్గజనాన్నిపట్టించుకోవడం మానేసిందేమోఅనే భావన కలుగుతోంది.ఈ సారి అమెరికన్ ఓటింగ్ విధానం చూస్తే ప్రొటెక్టివ్ వే ఆఫ్ ఓటింగ్ అనేది జరిగిందనేది సుస్పష్టం అవుతే ఈ ఓటింగ్ సరళిలో వారు తమ ఉద్యోగాల గురించి తమ పేదరికంగురించి మాట్లాడినారు.భారత్‌లో మొన్న జరిగిన లోక్‌సభ ఎన్నికలలో బీహార్ మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలలో విపక్ష కూటమి వాళ్లు ఎక్కువ సీట్లు గెలుచుకోవడానికి కారణం ప్రజలు నిత్యావసరాల ధరల పెరుగుదల గురించి పిల్లలకు ఉద్యోగాలు గురించే అడిగారు కాబట్టే విపక్ష కూటమి ఎక్కువ సీట్లు గెలుచుకోవడానికి కారణమయింది.

-భారత అవినాష్, జనగామ

## ప్రజారవాణాని ఉపయోగించుకోవాలి

బెంగళూరు ట్రాఫిక్‌రద్దీ గురించి అందరికి తెలిసిందే. ఒక్కోసారి గంటల తరబడి ట్రాఫిక్‌లో ఉండిపోవలసి వస్తుంది. సమయం వృధాతోపాటు, కాలుష్యం కూడా పెరిగిపోతుంది. ఈ మధ్య ట్రాఫిక్‌లో ఇరుక్కున్న కొందరు తమవాహనాలను అక్కడే వదిలేసి ఆఫీసులకి వెళ్లిన సంఘటనలని మనం చూసాం. ఎన్నో ప్రయోగాల పిమ్మట అధికారులుట్రాఫిక్ విభాగం వారు కనీసం వారానికి ఒకసారి అయినా సొంతవాహనాలకి బదులు ప్రజారవాణాని ఉపయోగించాలని బెంగళూరువాసులకి సూచిస్తున్నారు. దీనివల్లకొంతవరకైనా కాలుష్యాన్ని,రద్దీని నివారించవచ్చు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# వ్యాపారంగా మారుతున్న భిక్షాటన

**భిక్షాటన ఆరంభించేటప్పుడు కొంత ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వంటి పదాలకు చోటివ్వకుండా అవి త్యాగం చేయగలిగితే అంతకుమించిన లాభసాటి వృత్తి మరొకటి లేదనేది నిర్వివాదం. విధివంచనకు గురై, అంగవికలురై మరో పనిచేయలేక పొట్టగడవక, నా అనేవారు లేక మరో గత్యంతరం లేక భిక్షాటనవైపు మొగ్గుచూపుతున్న వారి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వారికి అంతో ఇంతో చేయూతనిచ్చి సాయం చేయవచ్చు. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. సాటి మానవునిగా చేతనైనంత సాయం చేయడం మన విధి, ధర్మం. కానీ దాన్ని ఆసరాగా తీసుకుని కాళ్లూ చేతులూ అన్నీ సక్రమంగా ఉన్నా పనిచేసేశక్తి ఉన్నా భిక్షాటన చేపట్టడం ఎంత, వరకూ సమంజసం?**

దామెర్ల సాయిబాబ

ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే పరిస్థితులు దారుణంగా ఉంటాయి. అడ్డుదారులకు అదుపు ఆజ్ఞలుండవు. భిక్షాటన కూడా అలా రూపాంతరం చెందుతున్నదేమోననిపిస్తున్నది. యజమానులు లేని సమయంలో వారి పిల్లలను తీసుకుపోయి వారిని చూపి భిక్షాటన చేస్తున్న సందర్భం పలువురిని కలిచివేస్తున్నది.ఈ సమాజం ఎటు వైపు పయనిస్తున్నది. చివరకు ఎటు దారితీస్తున్నది? తదితర అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. కేవలం భిక్షాటన చేయించేందుకే కిడ్నాప్‌లు కూడా జరుగుతున్నాయి. ఇలా చిన్న పిల్లలను కిడ్నాప్ చేస్తూ పట్టుబడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. పరాయి పిల్లలను తీసుకువెళ్లి వారిని చూపి భిక్షాటన చేసే సంఘటనలు తరచుగా చోటు చేసుకుంటున్నాయి.భార్యాభర్తలిద్దరూ ఉద్యోగులు కావడంతో వారి ఏడాది వయసున్న బాబును ఇంటివద్ద పనిమనిషికి అప్పగించి కార్యాలయానికి వెళితే ఆ పనిమనిషి ఆ బాబును తీసుకువెళ్లి రైల్వేస్టేషన్ వద్ద చాపవేసి పడుకోబెట్టి భిక్షాటన చేసిన సంఘటన చర్చనీయాంశం అయింది. ఆ పనిమనిషిని గుర్తించిన పసికందు తండ్రి స్నేహితుడు ఫోన్ చేయడంతో మొత్తం సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇలాంటి నేరాలెన్నో పోలీసుల దృష్టికి వెళ్లడంలేదు. వెళ్లినా ఏదో నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారు.మరొక పక్క దేశంలో ఏటా వేలాది మంది చిన్న పిల్లలు అదృశ్యమౌతున్నారు. అన్నెంపున్నెం ఎరుగని పసిబాలలతో భిక్షాటన చేయించే కార్యక్రమం తెలుగురాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా పెరిగిపోతున్నది. భిక్షాటనే వృత్తిగా జీవించేవారి సంఖ్య పెరుగుతున్నది. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు విషయంలోనే పట్టించుకోవడంలేదు. భిక్షాటనకు మించి లాభసాటిగా ఉండే వృత్తి వ్యాపారం మరొకటి లేదనే చెప్పవచ్చు. ఎందుకంటే పెట్టుబడి ఉండదు. నష్టాలు వచ్చే అవకాశం లేదు. సర్వకాల సర్వావస్థలయందు వృత్తి ఆగే పరిస్థితి రాదు. అందుకే ఈ వృత్తిలోనికి దిగిన వారెవరయినా దాన్ని వదిలి రావడానికి ఏమాత్రం ఇష్టపడరు. కాకపోతే భిక్షాటన ఆరంభించేటప్పుడు కొంత ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వంటి పదాలకు చోటివ్వకుండా అవి త్యాగం చేయగలిగితే అంతకు మించిన లాభసాటి వృత్తి మరొకటి లేదనేది నిర్వివాదం. విధివంచనకు గురై, అంగవికలురై మరో పనిచేయలేక పొట్టగడవక, నా అనేవారు లేక మరో గత్యంతరం లేక భిక్షాటనవైపు మొగ్గుచూపుతున్న వారి పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. వారికి అంతో ఇంతో చేయూతనిచ్చి సాయం చేయవచ్చు. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. సాటి మానవునిగా చేతనైనంత సాయం చేయడం మన విధి, ధర్మం. కానీ దాన్ని ఆసరాగా తీసుకుని కాళ్లూ చేతులూ అన్నీ సక్రమంగా ఉన్నా పనిచేసేశక్తి ఉన్నా భిక్షాటన చేపట్టడం ఎంత వరకూ సమంజసం? చివరకు దీన్ని వ్యాపారంగా మార్చేసారు. చిన్నపిల్లలను సైతం ఈ వృత్తిలోనికిదించి వారితో వ్యాపారం చేస్తున్నారంటే ఎంతవరకూ వెళ్లిందో ఊహించుకోవచ్చు. ప్రాంతాల వారీగా అడ్డుక్కుతినే ప్రదేశాలను పంచుకుంటున్నారు. ఆయా ప్రదేశాల్లో తాము తప్ప మరొకరు అడుక్కోకూడదని నిషేధం విధిస్తున్నారు. దీనితో భిక్షగాళ్ల గ్రూపుల మధ్య తగాదాలు, ఈ వివాదాలు పోలీసు స్టేషన్ల వరకు వెళ్లిన సందర్భాలున్నాయి. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, ప్రార్థనా మందిర ప్రాంగణాలు ఒక్కచోట అనేమిటి అడుక్కోడానికి వీలైన ప్రతిచోటా వీరితో నిండిపోతున్నాయి. చౌరస్తాల్లో ముఖ్యంగా ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహనచోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. ముందు వెనకా చూడకుండా ఒక్కసారిగా వాహనాలకు అడ్డుపడుతున్నారు.

## ఒక్క మాట

కదులుతున్న వాహనాల్లో చేతులు చాస్తున్నారు. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. కొన్ని చోట్లపోలీసులు బలవంతంగా పారదోలినా మరుసటిరోజు మళ్లీ అక్కడే ప్రత్యక్షం అవుతున్నారు.వీటివెనుక పెద్ద ముఠాలున్నాయనే వార్తఆందోళన కలిగిస్తున్నది. తీవ్ర కరవుతో అన్నానికి జరక్క అల్లాడుతున్న రాష్ట్రాలలోని దుర్భిక్ష ప్రాంతాలకు ఆ ముఠాలు వెళ్లి తల్లిదండ్రులకు అంతో ఇంతో ముట్టచెప్పి పదేళ్లలోపు పిల్లల్ని తీసుకువస్తున్నారు.వారికి చింపిరి బట్టలు తొడిగి ఉదయాన్నే వ్యాన్‌లో అడుక్కుతినే కూడళ్ల వద్దకు తీసుకెళ్లి దింపుతున్నారు. మళ్లీ సాయంత్రం వారిని బసకు తీసుకువెళ్లడం ఆ ముఠాలకు నిత్యకృత్యంగా మారింది. ఇందులో కొందరు దొంగతనాలకు, దోపిడిలకు అలవాటుపడి నేరస్తులుగా మారిపోతున్నారు. దేశంలో మొత్తం దాదాపు 817 జువెనైల్ హోంలు ఉన్నాయి. జాతీయ నేరగణాంకాల సంస్థల లెక్కల ప్రకారం 2021లో దేశవ్యాప్తంగా 31 వేల మందికిపైగా బాల నేరస్తులతో ఆ హోంలు కిక్కిరిసిపోయాయి. పెరుగుతున్న బాలనేరస్తులకు జువెనైల్ హోంలు ఏమాత్రం సరిపోవడంలేదు. బాలనేరస్తుల సంఖ్య ఏటా ఐదారుశాతం పెరిగిపోతున్నట్లు అధికార లెక్కలే చెబుతున్నాయి. మొత్తం మీద నగరాల్లో భిక్షాటన చేసేవారి సంఖ్య విస్తరిస్తున్నదనే చెప్పవచ్చు.అయితే విదేశీ ప్రముఖులు నగరాలకు వచ్చినప్పుడు వీరివల్ల ఇబ్బందులు ఎదురవుతాయని తాత్కాలికంగా దూరప్రాంతాలకు తరలిస్తున్నారు.గతంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్‌క్లింటన్ హైదరాబాద్ నగరానికి వచ్చినప్పుడు ముందుజాగ్రత్త చర్యలుగా చిన్నపిల్లలతోసహా యాచకులందరినీ నగరానికి దూరంగా తరలించారు. ఆ తర్వాత జార్జి బుష్ మనదేశంలో పర్యటించినప్పుడు అధికారికంగా ప్రకటించకపోయినా అదే విధానం అవలంబించారు. ఎప్పుడు విదేశాల నుంచి ప్రము ఖులు వచ్చినా ఈ తంతు తప్పడం లేదు. అయితే ఇది ఎక్కువశాతం నగరాలకే పరిమితం అవుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో ఈసమస్య అంతగాలేదు. కాళ్లు చేతులు సక్రమంగా ఉండి అడుక్కుతినేందుకు సంసిద్ధులైతే గ్రామస్తులు అంగీకరించరు. పైగా అటువంటి ప్రయత్నాలు ఎవరైనా చేస్తే నిరుత్సాహపరచడమే కాదు మందలిస్తారు. ఒకరకంగా చెప్పాలంటే సంఘబహిష్కరణ లాంటివి చేయడానికి కూడా వెనుకాడరు. అందుకే ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదు రైనా ప్రాణత్యాగానికైనా సిద్ధపడతారు కానీ గ్రామాల్లో యాచనకు వెళ్లేందుకు ఇష్టపడరు. ఇక నగరాల్లో మాత్రం ఇందుకు పూర్తి విరుద్ధంగా ఉంటుంది. ఈ వృత్తిద్వారా లక్ష లాదిరూపాయలు సంపాదించేవారుకూడా ఉన్నారు.మంచి కుటుంబాల్లోని వారుసైతం కుటుంబ సభ్యుల మీద ఆగ్రహంతో ఇల్లువదిలి వచ్చి బతుకు దుర్భరమై ఆకలి బాధలు భరించలేక తిరిగి ఇంటికివెళ్లలేక, బల వంతంగా యాచనకు అలవాటుపడి ఆ తర్వాత దాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు ఇతర రాష్ట్రాల నుంచి యాచకులు చేరుకుంటున్నారు. ఆ మధ్య హైదరాబాద్‌లో సర్వే జరిపితే జార్ఖండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలనుంచి కేవలం ఆరునెలల కాలంలో ఆరేడు వేల మంది తరలివచ్చినట్లు బయటపడింది. అంతపెద్ద ఎత్తున ఎందుకు తరలివస్తున్నారంటే ఆ రాష్ట్రాల్లో భిక్షాటన అంత లాభదాయకంగా లేదని, తెలుగు రాష్ట్రాల్లో ప్రజల ఔదార్యం దానగుణం ఎన్నదగినవని యాచకులే మన పోలీసుల అధికారు లకు ఎన్నోసార్లు చెప్పారు. దీనితో కర్ణాటక ,మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో భిక్షాటన నిరోధక చట్టం అమలులోఉంది. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈచట్టం లేదని కాదు. ఏనాటి నుంచో అమలు చేస్తున్నట్లు చెపుతున్నారు. ప్రధానంగా హైదరాబాద్‌ను యాచకరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ఎన్నోసార్లు ప్రయత్నాలు జరిగాయి.1970నుంచి ఆ కోణం లో అడుగులు వేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేసింది. 1977లో జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భిక్షాటన నిరోధక చట్టాన్ని రూపొందించారు. (ఎపియాక్ట్ నెంబరు 12ఆఫ్1977).చట్టం అయితే చేసారు కాని అమలు చేసే విషయాన్ని విస్మరించారు. రాష్ట్రహైకోర్టు కూడా ఈ విషయంలో జోక్యంచేసుకుని ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని హెచ్చరించింది. రాష్ట్రప్రభుత్వప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి ఆరుమాసాలకు ఒకసారి చట్టం అమలు తీరును సమీక్షించాలని నిర్ణయించారు. కానీ అవన్నీ కాగితాలకే పరిమితమైయ్యాయి.ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి.పొరుగురాష్ట్రాలు చట్టాలను అమలు చేస్తుండటంతో పెద్దఎత్తున యాచకులు తరలివస్తున్నారు. పిల్లల్ని బలవంతంగా అంగవికలురుగా మార్చి యాచకవృత్తిలోకి దించుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు నేరాలు పెరిగేఅవకాశాలు కనిపిస్తున్నాయి.అవసరమనుకుంటే చట్టాన్ని మరింత పటిష్టంచేసి అమలుచేసేందుకు శ్రీకారం చుట్టారు. అలాగే మరోదారి లేక యాచకులైన వారి సంక్షేమాన్ని పాలకులు పట్టించుకోవాల్సిన అవసరముంది. ●

# నదుల కాలుష్యం భవిష్యత్తు తరాలకు ప్రమాదం


రాగిఫాని బ్రహ్మచారి

భారతదేశం సహజ వారసత్వంలో చాలా గొప్పది. ఇది అందమైన ప్రకృతి దృశ్యాలు, పర్వతాలు, కొండలు నీటి వనరులను కలిగిఉంది. నదులు మన దేశంలో అత్యంత ముఖ్యమైన నీటి వనరులలో ఒకటి. కొన్ని ప్రధాన నదులలో బ్రహ్మపుత్ర, గంగ, నర్మద, కావేరి, గోదావరి, కృష్ణ, సబర్మతి మొదలైనవి ఉన్నాయి. నదులు భారతీయుల జీవితంలో చాలా ముఖ్యమైన పాత్రపోషిస్తాయి.భారతదేశంలోని అనేక నగరాలు నదిఒడ్డున ఉన్నాయి. నీటిపారుదల, రవాణా, తాగునీరు మొదలైన వాటికి ఇవి సహాయపడతాయి. మనకు తెలిసినట్లుగా, మానవ నివాసం ఉన్నచోట, గందరగోళం ఉండాలి. మనుషులు సృష్టించే వ్యర్థాలు అన్నీ ఈ నదుల్లోకి పోవడం వల్ల నదుల కాలుష్యం ఏర్పడుతుంది. సాంకేతికత రావడంతో పాటు పారిశ్రామిక పరిణామంతో అనేక పరిశ్రమలు వచ్చాయి. ఈ పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలన్నింటినీ నదుల్లోకి వదులుతున్నారు. క్రమంగా ఈ వ్యర్థాల తీవ్రత పెరగడం మొదలైంది. కాలుష్య కారకాలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా నదుల్లోకి చేరాయి. ఇది భారతదేశంలో నదుల కాలుష్యం దృశ్యాన్ని తీవ్రతరం చేసింది. రసాయన వ్యర్థాలలో భారీలోహాలు, రేడియోధార్మిక వ్యర్థాలు, ప్లాస్టిక్‌లు, ఆయిల్ ట్యాంకర్ చిందులు మొదలైనవి ఉన్నాయి. రసాయన వ్యర్థాల ప్రభావాలు చాలా ప్రమాదకరమైనవి. నది కాలుష్య కారకాలను ప్రధానంగా సహజ సూక్ష్మక్రిములు,మానవ నిర్మిత రసాయనాలుగా వర్గీకరించవచ్చు. ప్రాథమికంగా వివిధ వ్యాధులకు కారణమయ్యే జీవులు, మృత దేహాలు మొదలైనవాటిని కలిగి ఉంటాయి. మృతదేహాలను ఎటువంటి ఆలోచన లేకుండా నదుల్లోకి విసిరివేస్తారు. ఇది నదికాలుష్యానికి దారితిస్తుంది.మురుగు, మలమూత్రాలను బహిరంగంగానే నీటిలోకి వదులుతున్నారు. మురుగు నుండి వచ్చే సూక్ష్మజీవుల కాలుష్యాలు తరచుగా అంటువ్యాధులకు దారితీస్తాయి,ఇవి త్రాగునీటి ద్వారా జల జీవులకు భూసంబంధమైన జీవులకుసోకుతాయి. రసాయనాలు వివిధ కర్మాగారాలు, పరిశ్రమలు మొదలైన వాటి నుండి విడుదలయ్యే కాలుష్య కారకాలను కలిగి ఉంటాయి. ఈ వ్యర్థాలను నదుల్లోకి విడుదల చేయడానికి ముందు వాటిని సరిగ్గా శుద్ధిచేయకపోవడం వలన వాటిని కలుషితం చేస్తుంది. ఒక సర్వేప్రకారం, భారతదేశంలో అత్యంత కలుషితమైన నదులలో గంగా, యమునా సబర్మతి ఉన్నాయి. ఈ నదీతీరాలు దేశంలోని అత్యంత అభివృద్ధి చెందిన కొన్ని నగరాలకు నిలయంగా ఉన్నాయి. గంగానదిలో కాలుష్యం ఎక్కువగా గృహవ్యర్థాల కారణంగా ఉంది. ఈపవిత్ర నదిలో అనేక మతపరమైన ఆచారాలు నిర్వహించబడుతున్నాయి. సామూహిక స్నానం ఆచారాలు కాలుష్యానికి చాలాదోహదం చేస్తాయి. అంతేకాకుండా, గృహవ్యవసాయ వ్యర్థాలు కూడా చాలా ఆందోళన కలిగిస్తున్నాయి. మరోవైపు యమునా నదిలో పారిశ్రామికవ్యర్థాలు ఎక్కువగా పారుతున్నాయి. హర్యానాలో, ఇది పురుగుమందులు వ్యవసాయ వ్యర్థాలతో కలుషితమవుతుంది. కానీ అది ఢిల్లీలోకి ప్రవేశించినప్పుడు, ఇది పారిశ్రామిక చెత్త పారవేసే కాలువగా మారుతుంది. నదుల కాలుష్య నివారణకు వివిధ చర్యలు తీసుకోవచ్చు. ముందుగా, ఈ సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. నీటి కాలుష్యంప్రమాదకర ప్రభావాలను అర్థం చేసుకోకపోతే, వారు దానిని నిరోధించడానికి శ్రద్ధ చూపరు. సరైన మురుగునీటి వ్యవస్థను నిర్మించాలి. నేటి సమాజంలో సరైనవ్యర్థాల నిర్వహణ అత్యంత ముఖ్యమైనది. పారిశ్రామిక వ్యర్థాలను నదుల్లోకి వదిలే ముందు వాటిని శుద్ధి చేయాలి. నదుల కాలుష్యానికి సంబంధించి కఠినమైన నిబంధనలు రూపొందించాలి. అంతేకాకుండా నిబంధనలను కూడా అమలు చేయాలి. మానవ జాతి మనుగడకు అభివృద్ధికి ఇది చాలా ముఖ్యమైనది. మరెవరి కోసం కాకపోయినా కనీసం మన స్వార్థం కోసం అయినా నదులను కలుషితం కాకుండా కాపాడుకోవాలి. బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండి మన నదులను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరంఉంది. కృష్ణానది ఉపనది మూసీ నది, అనంతగిరి కొండల్లో జన్మించి పారుకుంటూ మహానగరం హైదరాబాద్ చేరుకోగానే పూర్తికాలుష్యమయం అవుతుంది.ఈ మూసీనే ఒకప్పుడు పట్నంకు త్రాగునీరు,నేడు విషంగా మారిపోయింది, పట్టణానికి మొత్తం పరిశ్రమలకుసంబంధించి వ్యర్థాలు, గృహాలలోని వ్యర్థాలు, అని మూసీలోనే వదులుతున్నారు. రసాయనాలు కలిసిన నీరు పూర్తిగా కాలుష్యం గామారి ఒక్క హైదరాబాద్ మాత్రమే కాకుండా మూసీ పారుతున్న ప్రతీప్రాంతానికి శాపంగా మారుతోంది. ఇట్టి తరుణంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేపడు తున్న మూసీనది ప్రక్షాళన అభినందించదగిన విషయం. ●

# మృత్యుఘంటికలు మోగిస్తున్న రహదారులు

బి.మధుసూదన్ రెడ్డి

రోడ్డు ప్రయాణాలు ప్రమాదకరంగా, ప్రాణాంతకంగా మారుతూ మృత్యుఘంటికలు మోగిస్తున్నాయి. బయటకు వెళితే ఇంటికి సురక్షితంగా చేరతామనే గ్యారంటీ ఉండడం లేదు. మనం ఏ తప్పు చేయకపోయినా ఎదుటి వారి నిర్లక్ష్యం మన ప్రాణాలను హరిస్తున్నది. రోడ్డు ప్రమాదాల గూర్చి వార్తల్లో వినని లేదా పత్రికల్లో చదవని రోజులేదంటే అతిశయోక్తి లేదు. రోడ్డు ప్రయాణాలు నరకానికి నకళ్లుగా మారుతున్నాయి. వాహన/రోడ్డు యూజర్స్ రద్దీ, ట్రాఫిక్ నిబంధనలను తుంగలో తొక్కడం, అతి వేగంగా నడపడం, రోడ్లపై సైన్ బోర్డులు/స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడం, ట్రాఫిక్ పోలీసుల కొరత, గుంతలతో కూడిన వంకరటింకర రోడ్లు, వాహన చోదకుల నిర్లక్ష్యపు పోకడలు, వాహనాల అధ్వాన్న దుస్థితులు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి.రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం, తీవ్రంగా గాయపడడం, శాశ్వతంగా అంగవైకల్యం రావడం అత్యంత బాధాకరం, ఆక్షేపణీయం.రోడ్డు ప్రమాద బాధితుల జ్ఞాపకార్థం 'రోడ్‌పీస్' అనే స్వచ్ఛందసంస్థ 1993లో నవంబరు 17న ప్రారంభించిన ప్రపంచ రోడ్డు ప్రమాద బాధితుల జ్ఞాపకార్థ దినం లేదా వరల్డ్ రోడ్ ట్రాఫిక్ విక్టిమ్స్ రిమెంబరెన్స్ డే" వేదిక ను 2005లో ఐరాస కూడా తీర్మానించడంతో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చర్చించడం,బాధితులు వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేయడం, ప్రాణాలు కోల్పోయిన అభాగ్యులకు నివాళులు అర్పించడం, ప్రభుత్వాలు/స్వచ్ఛంద సంస్థలకు చేయూత/సూచనలు ఇవ్వడం లాంటి కారణాలను చర్చించడానికి, అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడింది. ఐరాస అంచనాల ప్రకారం 2018లో ప్రపంచవ్యాప్తంగా 1.35 మిలియన్ల ప్రజలు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని, వీరిలో 5-29 ఏండ్ల పిల్లలు/యువత అధికంగా ఉన్నారని తేలింది. పాదచారులు, సైకిల్/బైక్/ ఆటోల్లో ప్రయాణించే వారు అధిక శాతం రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2020వరకు రోడ్డు ప్రమాదాలను 50 శాతం వరకు తగ్గించాలని నిర్ణయం తీసుకున్నప్పటికీ ఆ లక్ష్యాలను నాటికి చేరడంలో విఫలం కావడం శోచనీయం. 2021-30 దశాబ్దాన్ని గ్లోబల్ ప్లాన్ ఫర్ జిడికేడ్ ఆఫ్ యాక్షన్ ఫర్ రోడ్ యూజర్స్"గా కూడా ప్రకటించడం గమనార్హం.రోడ్డు ప్రమా




దాలు అభివృద్ధి చెందుతున్న భారత్‌లాంటి దేశాల్లో అధికంగా నమోదు అవుతున్నాయి. దేశవ్యాప్తంగా 2022లో రోడ్డు ప్రమాదాల్లో 74వేల మంది స్త్రీలు, 355వేల మంది పురుషులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. మన దేశంలో సగటున రోజుకు 1,264రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అందులో 462మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలుస్తున్నది. ప్రతి గంటకు 53ప్రమాదాలు, 19మరణాలునమోదు అవుతున్నాయి. ప్రపంచ వాహనాల్లో ఒక శాతం వాహనాలను వినియోగిస్తున్న భారత్‌లో రోడ్డు ప్రమాదాల్లో మాత్రం 6 శాతం నమోదు అవుతున్నాయి. దాదాపు 70 శాతం రోడ్డు ప్రమాద బాధితులు యువకులే కావడం బాధాకరం. గత దశాబ్దంలో 15.3లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు విడిచారు. 2023లో 1.7 లక్షల మంది చనిపోగా, 4.63 లక్షలు గాయపడ్డారు.ఒక్క ఏపీలోని సగటున నెలకు 1,600 ప్రమాదాలు నమోదు కాగా 680 మంది ప్రాణాలు కోల్పోతున్నారని అధికారిక గణాంకాలు తెలుపుతున్నాయి. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, సురక్షితంగా డ్రైవింగ్ చేయడం, డ్రైవర్లు మద్యానికి/డ్రగ్స్‌కు దూరంగా ఉండడం, వేగాన్ని అందులో ఉంచడం, ప్రమాదకర మలుపుల వద్ద జాగ్రత్తగా ప్రవర్తించడం,ప్రతికూల వాతావరణంలో నెమ్మదిగా నడపడం, వాహనాలను కండీషన్‌లోఉంచడం, మౌలిక వసతులను కల్పించడం, ఆధునిక టెక్నాలజీని వినియోగించడం, రోడ్డు సెఫ్టీని ప్రచారం చేయడం, నిబంధనలు ఉల్లంఘించిన వారితో కఠినంగా వ్యవహరించడం,రోడ్డు నిబంధనలను తెలుసుకోవడం, ప్రజారవాణాలను బలోపేతం చేయడం, అవసరమైన చోట సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం, నిరంతర నిఘా ఏర్పాటు చేయడం, సీటు బెల్టులు/హెల్మెట్లు విధిగా వాడడం, రాత్రి డ్రైవింగ్‌ను తగ్గించడం, ప్యాసింజర్లను పరిమితులకు లోబడి తీసుకోవడం, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవడం లాంటి చర్యలు రోడ్డుప్రమాదాలను తగ్గిస్తాయి. వేగం కన్న ప్రాణం మిన్న, స్పీడ్ థ్రిల్స్ బట్ కిల్స్ అనే నినాదాలకు కట్టుబడి సురక్షితప్రయాణంతో విలువైన ప్రాణాలను కాపాడుకుందాం. ప్రయాణం ప్రమాదదాయకం కావాలే కాని ప్రాణాంతకం కారాదు. ప్రయాణం గంటలు, నిమిషాలే, కాని జీవితం నిండు నూరేళ్లు. క్షణకాలపు మన నిర్లక్ష్యం నూరేళ్ల జీవితాన్ని బుగ్గిపాలు చేస్తుంది. రోడ్డుపై నడిచినా, వాహనం నడిపినా మన జాగ్రత్తల్లో మనం ఉంటూ అందరం సురక్షితంగా ఇంటికి చేరుదాం, విలువైన జీవితాలను సుసంపన్నం చేసుకుందాం. ●

# 80 గంటలు పని చేస్తేనే 'డోజ్'లో జాబ్



## అటువంటి వారికే అవకాశమన్న ట్రంప్ అధికారులు

## దరఖాస్తులను స్వయంగా పరిశీలించనున్న ఎలాన్‌మస్క్, రామస్వామి

**వాషింగ్టన్, నవంబరు 15:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్.. టెస్లా అధిపతి ఎలాన్ మస్క్, భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామిలకు కీలక బాధ్యతలు అప్పగించారు. వీరిని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డిఒజిఇ) సంయుక్త సారథులుగా నియమించిన విషయం తెలిసిందే. కాగా ఈ శాఖ సోషల్ మీడియా ఎక్స్‌లో పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. మస్క్, వివేక్ కోసం వారానికి 80 గంటలు పనిచేసేవారు, హై ఐక్యూతో పనిచేసేవారు ఈ శాఖకు కావాలని సంబంధిత వర్గాలు అభ్యర్థించాయి. డోజ్ కోసం పని చేయాలనుకునేవారు ఈ శాఖకు కావాలని సంబంధిత వర్గాలు అభ్యర్థించాయి. డోజ్ కోసం పని చేయాలనుకునేవారు ఎక్స్‌లోని తమ అధికారిక ఖాతాకు దరఖాస్తులు పంపించాలని కోరాయి. అయితే ఎక్స్ ప్రీమియం అకౌంట్ సబ్‌స్క్రిప్షన్ ఉన్న వారు మాత్రమే ఈ పోస్టులకు అర్హులని, ఎంపిక చేసిన 1 శాతం దరఖాస్తులను ఎలాన్ మస్క్, వివేక్ పరిశీలిస్తారని వెల్లడించారు. అంతేకాకుండా పార్ట్‌టైమ్ ఐడియాలు ఇచ్చేవారు తమకు అవసరం లేదని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో పని చేయాలనుకునేవారు తమ రెజ్యూమోలను ఎక్స్‌లో డైరెక్ట్ మెసేజ్ ద్వారా పంపాలని కోరారు. కాగా ఈ వారం ప్రారంభంలో రూపొందించిన ఈ ఖాతా ఇప్పటికే 1.2 మిలియన్ల మంది ఫాలోవర్లను సంపాదించుకుంది.

ప్రస్తుతం అమెరికా ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తోందని.. ప్రభుత్వ వ్యవస్థల్లో సమూల మార్పులే లక్ష్యంగా 'డోజ్' ప్రాజెక్టు రూపొందించామని అధికారులు పేర్కొన్నారు. ఈ శాఖను సమర్థంగా ముందుకు తీసుకువెళ్లి ప్రభుత్వ వ్యవస్థల్లో మస్క్, వివేక్ మార్పులు తెస్తారని తాను ఆశిస్తున్నట్లుగా డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. యేటా ప్రభుత్వం ఖర్చు పెడుతున్న 6.5 ట్రిలియన్ డాలర్లలో దుబారా, అవినీతిని అరికడతామన్నారు. ఫెడరల్ సంస్థలను పునర్నిర్మించి మస్క్, వివేక్ తన పాలనకు మార్గం సిద్ధం చేస్తారని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. 'సేవ్ అమెరికా' ఉద్యమానికి ఈ మార్పులు తప్పనిసరి అని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో వృథా ఖర్చులకు కత్తెర వేయాలని వారిరువుని ఆదేశించారు. గతంలో ఓ కార్యక్రమంలో ఎలాన్ మస్క్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తున్నదని దుయ్యబట్టారు. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వస్తే దాదాపు రూ.168 లక్షల కోట్లు ఆదా చేయొచ్చని అన్నారు. దీని కోసం ట్రంప్ ప్రభుత్వం సమర్థత విభాగం కృషి చేస్తుందని మస్క్ పేర్కొన్నారు.



## గిరిజన నేత బిర్సాముండాకు నివాళులర్పించిన రాష్ట్రపతి

**న్యూఢిల్లీ, నవంబరు 15:** గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సా ముండా జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనకు ఘన నివాళి అర్పించారు. పార్లమెంటు కాంప్లెక్స్‌లోని శక్తిప్రేరణస్థల్ వద్ద ఉన్న బిర్సా ముండా విగ్రహం వద్ద రాష్ట్రపతి ముర్ము నివాళులు అర్పించారు. ఈరోజును దేశవ్యాప్తంగా జన్‌జాతీయ గౌరవ్‌దివస్‌గా జరుపుకుంటున్నారు. రాష్ట్రపతితోపాటు ఉపాధ్యక్షుడు జగదీప్‌ధంకర్; లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్‌లు కూడా ఈ నివాళిఅర్పించిన వారిలో ఉన్నారు. రాష్ట్రపతి అక్కడినుంచి వెళ్లినవెంటనే ఉపాధ్యక్షుడు ధంకర్; స్పీకర్ ఓం బిర్లాలు గిరిజనవాయిద్యాలతో కొంతసేపు వారితో కలిసి వాయిద్యాలను మోగించారు. 2021 నుంచి బిర్సా ముండగా జయంతిని దేశవ్యాప్తంగా జన్‌జాతీయ గౌరవ్‌దివస్‌గా నిర్వహిస్తున్నారు. దేశ అభ్యున్నతికోసం త్యాగాలు చేసిన గిరిజన హీరోల సంస్మరణార్థం ఈ దినోత్సవం నిర్వహిస్తున్నారు. మాతృభూమి పరిరక్షణకు బిర్సా ముండా ప్రాణత్యాగంచేసారని అన్నారు. అదేవిధంగా గవర్నర్ సంతోష్‌కుమార్ గాంగ్వార్ గిరిజన నేతకు పూలమాలలతో నివాళులర్పించారు. ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ మాట్లాడుతూ ఈరోజు జార్ఖండ్‌ప్రజలకు ఎంతో ముఖ్యమైన రోజు అని గిరిజన దిగ్గజ నేత సాహసోపేతమైన పోరాటంతోనే రాష్ట్రం వచ్చిందని, ఇదేరోజు జార్ఖండ్ రాష్ట్రం ఆవిర్భవించడం కూడా జరిగిందని అందుకే ఈరోజు జార్ఖండ్ ప్రజలకు ఎంతోముఖ్యమైన రోజు అని బిర్సా ముండాకు ఆయన ప్రత్యేక నివాళులు అర్పించారు.



## హోంమంత్రి అమిత్‌షా హెలికాప్టర్ తనిఖీచేసిన ఎన్నికల అధికారులు

**ముంబయి, నవంబరు 15:** కేంద్ర హోం మంత్రి అమిత్‌షా బ్యాగేజిని కూడా ఎన్నికల అధికారులు తనిఖీలుచేసారు. మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారానికి వెళుతుండగా ఆయన కాన్వాయ్‌ను నిలిపివేసి లగేజ్ తనిఖీచేసారు. అత్యంత ఉన్నతస్థాయి నాయకులయినా సరే ఎన్నికల సంఘం పరిశీలిస్తుందని సిఇసి స్పష్టంచేసినట్లుగానే ఎన్నికల అధికారులు తమ తనిఖీలు ముమ్మరంచేసారు. తన సోషల్‌మీడియా వెబ్‌సైట్ ఎక్స్‌లో అమిత్‌షా పోలింగ్ అధికారులు తన బ్యాగేజిని తనిఖీచేస్తున్న ఫోటోలను పోస్టుచేసారు. హింగోలి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయన ఎన్నికల ర్యాలీలో పాల్గొనేందుకు వస్తున్న సందర్భంగా ఈ తనిఖీలు జరిగాయి. అంతేకాకుండా షా తనపోస్టులో ఎన్నికల ప్రచారం సందర్భంగా హింగోలి అసెంబ్లీ నియోజకవర్గ ప్రాంతంలో నా హెలికాప్టర్‌ను ఎన్నికల సంఘం అధికారులు తనిఖీలుచేసారని బిజెపి నిరంతరం నిష్పాక్షిక ఎన్నికలనే విశ్వసిస్తుందని, ఆరోగ్యకరమైన ఎన్నికల వ్యవస్థ ఉండాలని ఎన్నికల సంఘం రూపొందించిననిబంధనలు ఖచ్చితంగా అమలుకావాలని ఆయన తన పోస్టులో వివరించారు. కేంద్రప్రజాప్రతినిధులు అయినా సరే మనమంతా ఎన్నికల విధులను నిష్పాక్షికంగా నిర్వర్తించేందుకు వీలుగా వారందరికీ సహకరించాల్సిందేనని అదే పటిష్టమైన ప్రజా స్వామ్య వ్యవస్థకు నిదర్శనంగా నిలుస్తుందని అమిత్‌షా తన పోస్టులో వివరించారు.

# టీకాలను వద్దనే కెన్నడీ జూనియర్‌కు ఆరోగ్యశాఖ

## డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన




**వాషింగ్టన్, నవంబరు 15:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. తన కార్యవర్గ కూర్పుపై ప్రత్యేకంగా దృష్టి సారించిన రిపబ్లికన్ నేత.. కీలక పదవుల నియామకానికి భారీ కసరత్తులు చేస్తున్నారు. ఇప్పటికే తన విజయంలో ప్రముఖ పాత్ర పోషించిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్, ఇండో అమెరికన్ వివేక్ రామ స్వామికి కీలక బాధ్యతలు అప్పగించిన విషయం విదితమే. తాజాగా అమెరికా తదుపరి ఆరోగ్యమంత్రిగా మాజీ డెమోక్రటిక్ నేత రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్‌ను నామినేట్ చేశారు. ఈ మేరకు తాజాగా తన నిర్ణయాన్ని ప్రకటించారు. 'ఆరోగ్యం, మానవ సేవల మంత్రిత్వ శాఖ అధిపతిగా రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్ పేరు ప్రకటించడం ఆనందంగా ఉంది. శాస్త్రీయ పరిశోధనల్లో ప్రమాణాలను పెంచి, ఆరోగ్య విభాగాల్లో ఆయన పారదర్శకత తీసుకొస్తారని విశ్వసిస్తున్నా. దీర్ఘకాల వ్యాధుల వ్యాప్తిని అరికట్టి అమెరికాను మళ్లీ ఆరోగ్యకర దేశంగా మార్చేస్తారని నమ్మకంగా ఉన్నా' అని ట్రంప్ తన 'ట్రూత్' పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ నామినేషన్‌ను యుఎస్ సెనేట్ ఆమోదించాల్సి ఉంటుంది. అమెరికాలోని ప్రముఖ రాజకీయ కుటుంబ వారసుడిగా, లాయర్‌గా జూనియర్ కెన్నడీ సుపరిచితం. మాజీ అటార్నీ జనరల్ రాబర్ట్ ఎఫ్ కెన్నడీ కుమారుడే ఈ జూనియర్ కెన్నడీ. అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీకి దగ్గరి బంధువు.

గతంలో వ్యాక్సిన్లకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రచారం చేశారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి గత యేడాది జరిగిన డెమోక్రటిక్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో జో బైడెన్‌కు పోటీగా అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం బరిలోకి దిగారు. ఆ తర్వాత స్వతంత్ర అభ్యర్థిగా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేశారు. అనంతరం డొనాల్డ్ ట్రంప్‌నకు మద్దతు ప్రకటిస్తూ పోటీ నుంచి వైదొలిగారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారం చివరలో రిపబ్లికన్ నేతతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొని ఆయన విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈక్రమంలోనే కాబోయే అధ్యక్షుడు ట్రంప్ తన కార్యవర్గంలో చోటు కల్పించారు.

# సాంకేతిక లోపంతో మోడీ విమానం నిలిపివేత

## క్లియరెన్స్ రాక రాహుల్‌గాంధీ హెలికాప్టర్‌కూ బ్రేక్



**న్యూఢిల్లీ, నవంబరు 15:** ప్రధాని నరేంద్రమోడీ ప్రయాణిస్తున్న ఎయిర్‌క్రాఫ్ట్ సాంకేతిక లోపం ఎదుర్కొనడంతో కొంతసేపు పర్యటనకు అంతరాయం కలిగింది. జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్‌లో శుక్రవారం మధ్యాహ్నం మోడీ ప్రయాణిస్తున్న విమానం సాంకేతికసమస్యలు ఎదుర్కొంది. అందువల్ల వెంటనే ఎయిర్‌పోర్టులోనే నిలిపివేసి లోపాన్ని సరిచేసేంతవరకూ మరో విమానాన్ని దేవ్‌ఘర్‌కు పంపించారు. దేశరాజధానికి తిరిగి వచ్చేందుకు వీలుగా వెంటనే ఎయిర్‌ఫోర్స్ అధికారులు మరో విమానం పంపించారు. ప్రధాని జార్ఖండ్‌లో రెండుర్యాలీల్లో పాల్గొన్నారు. గిరిజన మహానేత బిర్సా ముండా వర్ధంతి సందర్భంగా జన్‌జాతీయ గౌరవ్‌దివస్‌ను అక్కడ జరుపుకుంటారు. రెండో విడత పోలింగ్‌కూడా సమీపిస్తుండటంతో మోడీ ఈ రెండుర్యాలీల్లోను పాల్గొన్నారు. దేవ్‌ఘర్‌కు 80 కిలోమీటర్ల దూరంలోనే జార్ఖండ్‌లోని గోడ్డాలో కూడా రాహుల్‌గాంధీ హెలికాప్టర్ 45 నిమిషాలపాటు నిలిచిపోయింది. ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్‌నుంచి క్లియరెన్స్ రాకపోవడంతో అక్కడే నిలిచిపోయింది. కేవలం కావాలని కుట్రపూరితంగానే మా నాయకుడి ప్రచారాన్ని నిలిపివేసారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. పిఎం మోడీ సభ జరిగిన తర్వాతనే ఇవ్వాలన్న కుట్రతోనే క్లియరెన్స్ ఇవ్వలేదన్నారు. 45 నిమిషాల తర్వాత హెలికాప్టర్‌ను అనుమతించారు. ప్రధాని మోడీ కూడా తన ర్యాలీల్లో కాంగ్రెస్ పార్టీనే లక్ష్యంగాచేసుకుని విమర్శల దాడిచేసారు. యువరాజు అంటూ రాహుల్‌ను సంబోధిస్తూ రిజర్వేషన్ల రద్దుకు కుట్రలుచేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ ఒబిసి కులాల రిజర్వేషన్లను తొలగించి వారిని మరింతగా నిర్వీర్యం చేయాలని చూస్తున్నారన్నారు. అలాంటి కుట్రలన్నింటినీ తిప్పికొడతామని చెప్పారు. జార్ఖండ్ ముక్తిమోర్చా రాష్ట్రంలో చొరబాటుదారులను ప్రోత్సహిస్తోందని, వారిని శాశ్వత నివాసులుగా హోదా ఇస్తూరాజకీయ లబ్ది పొందుతున్నదన్నారు. ఇదే ఆరోపణలు మరికొందరు బిజెపి నేతలు కూడా చేసారు. హోం మంత్రి అమిత్‌షా సైతం ఇదే ఆరోపణ చేసారు. రాహుల్‌గాంధీ మాత్రం గోడ్డా జిల్లాలో జరిగిన ర్యాలీల్లో దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని అప్పుడే అధికార బిజెపిలో వణుకు ప్రారంభం అవుతుందన్నారు. కులగణన ఖచ్చితంగా జరిగితీరాలని, 50శాతం రిజర్వేషన్ల పరిమితులు ఎత్తివేయాలని, ఆయన అన్నారు. అయితే ప్రధాని మాత్రం ఆయన ఏం చేయాలనుకుంటే అది చేసేస్తారని ఎద్దేవా చేసారు.




## గుజరాత్ తీరంలో 700 కిలోల మెథ్ స్వాధీనం

### బహిరంగ మార్కెట్‌లో రూ.1700 కోట్ల విలువ

### ఎనిమిది మంది ఇరాన్ దేశస్తుల అరెస్టు

**అహ్మదాబాద్, నవంబరు 15:** గుజరాత్ తీరంలో ఒక రిజిస్టరుకాని నౌకనుంచి నార్కోటిక్స్ అధికారులు జరిపిన ఆకస్మిక దాడుల్లో సుమారు 1700 కోట్ల విలువైన మెథంఫెటమైన్ మత్తు మందును స్వాధీనంచేసుకున్నారు. భారత ప్రాదేశిక జలాల్లోకి వచ్చిన ఈ రిజిస్టరుకాని నౌక నుంచి 700 కిలోల మెథంఫెటమైన్‌ను పట్టుకున్నట్లు నార్కోటిక్స్ అధికారులు తెలిపారు. గుజరాత్‌పోలీసులు, భారత నౌకాదళం, నార్కోటిక్స్ సంయుక్త ఆపరేషన్‌లో ఇంత భారీ మొత్తం పట్టుబడటం ఇదే మొదటిసారి. మెథ్‌తోపాటు ఎనిమిది మంది విదేశీయులు కూడా పట్టుబడ్డారు. వారివద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు కూడా లేకపోవడంతో వారిని అరెస్టుచేసారు. వారంతా ఇరాన్ దేశస్తులని నేవీ అధికారులు తెలిపారు. నార్కోటిక్స్ విభాగం డిప్యూటి డైరెక్టర్ జనరల్ ఆపరేషన్స్ గ్యానేశ్వర్‌సింగ్ మాట్లాడుతూ స్పష్టమైన సమాచారం తమకు అందిందని, అన్‌రిజిస్టర్డు నౌకలో భారీ మొత్తం డ్రగ్స్ వెళుతున్నట్లు తేలిందని, ఎలాంటి రిజిస్ట్రేషన్‌లేకుండా భారత జలాల్లోకి ప్రవేశిస్తున్నట్లు కూడా గుర్తించి వెంటనే మాటువేసి పట్టుకున్నట్లు తెలిపారు. సాగర్‌మంథన్ కోడ్‌నేమ్‌తో నిఘా వేగుల సమాచారంతో భారత జలాల్లోకి వస్తున్నట్లు గుర్తించామని, మారిటైమ్ పెట్రోలింగ్ నౌకలను వెంటనే అప్రమత్తంచేసి ఆప్రాంతానికి వెళ్లి నౌకను స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ప్రారంభంలోనే సాగర్‌మంథన్ ఆపరేషన్‌ను ప్రారంభించారు. ఎన్సీబీ అధ్వర్యంలో ఎన్సీబీ కేంద్ర కార్యాలయం అధికారులు, నౌకాదళం నిఘా విభాగం, ఇండియన్ కోస్ట్‌గార్డ్, గుజరాత్ ఎటిఎస్‌లు సంయుక్తంగా సముద్ర జలాల్లో యాంటి ఆపరేషన్లు చేపట్టిన సంగతి తెలిసిందే. మత్తు ఉత్పత్తుల అక్రమ రవాణాతోపాటు సముద్రమార్గంలో దేశభద్రతకు ముప్పు పొంచి ఉండే ప్రమాద ఘంటికలు ఎదురవుతుండటంతో ఈ సాగర్ మంథన్ ప్రారంభించారు. ఇండియన్ కోస్ట్‌గార్డ్ సహకారంతో ఇప్పటివరకూ ఎన్సీబీ 3400 కిలోల నార్కోటిక్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుంది. ఇప్పటివరకూ భారత్‌లో 11 ఇరాన్‌దేశవస్తులు, 14 మంది పాకిస్థానీయులను అధికారులు అరెస్టు చేసారు. మొత్తం అందరూ ఇపుడు జైలులో ఉన్నారు. వీరిపై విచారణ జరగాల్సి ఉంది. దేశంనుంచి నిషేధిత డ్రగ్స్‌ను నిర్మూలించేందుకుగాను కేంద్రం ఇటీవలే ఎన్సీబీకి 111 పోస్టులు అదనంగా మఒంజూరు చేసింది. వాటిలో ఐదుగురు ఎస్పీ స్థాయి అధికారులుంటారు. ప్రస్తుతం ఉన్న 425 పోస్టులకు అదనంగా ఈ 111 పోస్టులు కొత్తగా మంజూరు చేసింది.

# వచ్చే ఐదేళ్లలో భారత్ ఆర్థికవృద్ధి 7.7%

## క్రిసిల్ రేటింగ్స్ అంచనా




**న్యూఢిల్లీ, నవంబరు 15:** భారత ఆర్థికవ్యవస్థ రానున్న ఐదేళ్లకాలంలో 6.7శాతం వృద్ధిని నమోదుచేస్తుందని ఆర్థిక వ్యవస్థల రేటింగ్ సంస్థ క్రిసిల్ వెల్లడించింది. 2025 నుంచి 2031 మధ్యకాలంలో ఏడు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థను టచ్‌చేస్తుందని సంస్థ వెల్లడించింది. కరోనా ముందున్న దశాబ్దం నాటి ఆర్థిక వ్యవస్థల వృద్ధిని తాకుతుందని, అంటే 6.6శాతంగా నమోదవుతుందని వెల్లడించింది. భారత జిడిపి కూడా 6.8శాతంగా ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో నమోదు కావచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో ఎక్కువ వడ్డీరేట్లు, కఠినమైన రుణ పరపతి నిబంధనలు కారణంగా అర్బన్ డిమాండ్‌పై కొంత ప్రభావం చూపిస్తుందనిక్రిసిల్ అంచనా వేసింది. రిటైల్‌ద్రవ్యోల్బణం కూడా 4.5శాతంగా ఉంటుంది. అంతకుముందు ఏడాది నమోదయిన 5.4శాతంనుంచి కొంతమేర తగ్గి 4.5శాతంగా రావచ్చని అంటే ఆర్బీఐ అంచనాలకు అటూ ఇటూగా నమోదవుతుందని క్రిసిల్ వెల్లడించింది. అయితే వాతావరణ పరిస్థితులు, భౌగోళిక అనిశ్చిత వాతావరణం ఆర్థికవృద్ధి, ద్రవ్యోల్బణ అంచనాలకు కీలకం అవుతాయని కూడా క్రిసిల్ వెల్లడించింది. ఖరీఫ్ నాట్లు ఈసారి ఆయకట్టు భారీగాపెరిగింది. అకాల వర్షాలు కూడా ఇందుకు దోహదం చేసాయి. ఇక రానున్న కాలంలో ప్రతికూల వాతావరణ పరిస్థితి ఆహారద్రవ్యోల్బణానికికొంత సమస్యను తెస్తుందని, అంతేకాకుండా వ్యవసాయ రాబడులకు కొంతమేర విఘాతం కలుగవచ్చని కూడా క్రిసిల్ ఆర్థికవేత్తలు వెల్లడించారు. ఇక భౌగోళిక ఉద్రిక్తతలు మరికొంత పెరిగాయంటే సరఫరా వ్యవస్థలపై ప్రభావం పడుతుందని, వాణిజ్యం దెబ్బతింటుందని, చమురుధరలు పెరుగుతాయని, ద్రవ్యోల్బణం మరింతపెరిగే ప్రమాదం లేకపోలేదని వెల్లడించింది. దీనివల్ల ఉత్పత్తి వ్యయాలు కూడా పెరిగే అవకాశం లేకపోలేదు. భారత కరెంటు ఖాతాలోటు కూడా ఇప్పటివరకూ రక్షణాత్మక స్థితిలోనే ఉంది. సేవల ఎగుమతులు, ఆరోగ్యకరమైన జమల రాక పెరుగుతుండటంతో జిడిపిలో ఒకటిశాతం పెరిగే అవకాశం ఉంటుందని అంచనావేసింది. 2024-25 సంవత్సరంలో గత ఏడాది నమోదయిన 0.7శాతంకంటే పెరిగి ఒకటిశాతానికి చేరుతుందని వెల్లడించింది. ఇక వాణిజ్యమంత్రిత్వ శాఖ ఎగుమతుల డేటాను విడుదలచేసింది. వాణిజ్య ఎగుమతులు 17.25శాతంపెరిగి 39.20 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు వెల్లడించింది. అదే గత ఏడాది అక్టోబరునెలలో 33.43 బిలియన్ డాలర్లతోపోలిస్తే కొంతమేర పెరిగాయి. ఎగుమతుల్లో రెండంకెల వృద్ధి ఇంజినీరింగ్ వస్తువులు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, సేంద్రీయ,రసాయనాలు టెక్స్‌టైల్స్ వంటి వాటిలో వృద్ధినమోదయింది. దీనితో భారత్‌లోని ఉత్పత్తిరంగానికి మరింతగా వెన్నుదన్ను లభించినట్లయింది. ఇక భారత్ అక్టోబరు నెల మొత్తం ఎగుమతులను పరిశీలిస్తే 73.21 బిలియన్‌డాలర్లుగా ఉంది. 19.08శాతంగా వృద్ధి ఉంది. మొత్తం దిగుమతులు అంటే వాణిజ్య దిగుమతులు, సేవలరంగం దిగుమతులు చూస్తే అక్టోబరులో 83.33 బిలియన్ డాలర్లుగా ఉంటాయి. అదే గతఏడాదిఅక్టోబరుతో పోలిస్తే 7.77 శాతంవృద్ధి నమోదు చేసినట్లు క్రిసిల్ అంచనా వేసింది.



## 'ఆత్మాహుతి' ఆయుధాలను భారీగా ఉత్పత్తి చేయండి

### ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ ఆదేశం

**ప్యాంగ్‌యాంగ్, నవంబరు 15:** భారీ మొత్తంలో ఆత్మాహుతి డ్రోన్లను తయారుచేయాలని ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే రష్యా సేనలతో కలిసి ఉక్రెయిన్ సరిహద్దుల్లోకి ప్యాంగ్‌యాంగ్ సేనలు చేరిన సమయంలో ఆయన ఆదేశాలు మరింత ఆందోళనకరంగా మారాయి. కిమ్ గురువారం ఓ ఆత్మాహుతి డ్రోన్ పరీక్షలో నేరుగా పాల్గొన్నారు. భూఉపరితలంపై, సముద్రంలోని లక్ష్యాలను ఆ డ్రోన్ ఛేదించింది. ఆ మర్నాడే సూసైడ్ డ్రోన్లను భారీ మొత్తంలో ఉత్పత్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు స్థానిక మీడియా పేర్కొంది. 'వీలైనంత వేగంగా డ్రోన్ల ఉత్పత్తిని మొదలు పెట్టాలని ఆయన నొక్కి చెప్పారు' అని కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ కథనంలో పేర్కొంది. అత్యంత తేలిగ్గా వినియోగించే శక్తిమంతమైన ఆయుధంగా దీనిని కిమ్ అభివర్ణించారని తెలిపింది. ఈ యేడాది ఆగస్టులో ఉత్తరకొరియా తొలిసారి ఆత్మాహుతి డ్రోన్లను ప్రదర్శించింది. రష్యా దోస్తీతో సంపాదించిన టెక్నాలజీతో వాటిని ఉత్తరకొరియా నిర్మించినట్లు నాడు పలువురు నిపుణులు పేర్కొన్నారు. 2022లో కూడా కిమ్ సేనలు చిన్నచిన్న డ్రోన్ల దండును దక్షిణ కొరియా సరిహద్దులకు తరలించాయి. నాడు వాటిని కూల్చలేక సియోల్ సేనలు అవస్థలు పడ్డాయి. ఆ తర్వాత ఆ దేశం డ్రోన్ ఆపరేషన్స్ కమాండ్‌ను ఏర్పాటు చేసుకోవాల్సి వచ్చింది.

**ఇజ్రాయెల్ నుంచి దొంగిలించిన టెక్నాలజీనా..?**

ఉత్తరకొరియా ఈ యేడాది ఆగస్టులో పరీక్షించిన డ్రోన్లు ఇజ్రాయెల్‌కు చెందిన హారోప్, హీరో-30, రష్యాలోని లాన్సెట్-3లను పోలి ఉన్నాయి. మరోవైపు ఇజ్రాయెల్‌లో ఇరాన్ హ్యాకింగ్‌కు పాల్పడి ఈ సాంకేతికతను దొంగిలించి మాస్కో చేతికి అప్పజెప్పి ఉండొచ్చని.. కిమ్ సేనలు ఈ టెక్నాలజీ రష్యా నుంచి సంపాదించి ఉండొచ్చని భావిస్తున్నారు.

## ఆదివాసి బిడ్డను రాష్ట్రపతిని చేయడం ఎన్డీయే అదృష్టం

### పాట్నాలో ప్రధాని నరేంద్ర మోడీ

**పాట్నా, నవంబరు 15:** దేశ చరిత్రలో ఎన్నడూలేనివిధంగా ఓ ఆదివాసి మహిళకు తమ ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి పదవిని ఇచ్చి గౌరవించిందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఆదివాసి బిడ్డ అయిన ద్రౌపది ముర్మును రాష్ట్రపతిపదవిలో కూర్చోబెట్టడం ఎన్డీయే అదృష్టంగా భావించిందన్నారు. మొదట్లో ఆపదవికి ఆమెపేరును ప్రతిపాదించగానే ముర్మును భారీ మెజార్టీతో గెలిపించాలని బీహార్ సీఎం నితీశ్‌కుమార్ దేశం మొత్తం పిలుపునిచ్చారని ప్రధాని గుర్తు చేసారు. పీఎం జన్‌మన్ యోజన పథకం ద్వారా పనుల ప్రారంభ ఘనత ద్రౌపది ముర్ముదేనని కొనియాడారు. ఆదివాసీల కష్టాలు తీర్చేందుకు ఈపథకం ద్వారా రూ.24వేల కోట్లు ఖర్చుచేస్తున్నామని ప్రధాని అన్నారు. బీహార్‌లోనిర్వహించిన సభలో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. ఆదివాసీలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

# శ్రీలంకలో అధికార కూటమికే అత్యధిక స్థానాలు

**కొలంబో, నవంబరు 15:** శ్రీలంక పార్లమెంటుకు నిర్వహించిన ఎన్నికల్లో అధికార నేషనల్ పీపుల్స్ పవర్ పార్టీ మెజార్టీ సాధించింది. శ్రీలంక ఎన్నికల కమిషన్‌ప్రకారం ఎన్పీపీ సారథ్యంలోని కూటమి 107 సీట్లను గెలిచింది. సుమారు 62 శాతం అంటే 6.8 మిలియన్ ఓట్లు కూటమి వచ్చాయని శ్రీలంక ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. దీనితో మూడింట రెండొంతుల మెజార్టీకి కూటమి చేరువైంది. రాజధాని కొలంబో శివార్లలో ఎన్‌పిపి మద్దతుదారులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకుంటున్నారు. విపక్ష నేత సజిత్‌నరపేమదాస నేతృత్వంలోని సమగి జన బలవేగయ పార్టీ 28 సీట్లు గెలిచింది. పోల్ అయిన ఓట్లలో ఆపార్టీకి సుమారుగా 18శాతం ఓట్లు పోల్ అయ్యాయి. ఇక మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే మద్దతున్న న్యూడెమొక్రటిక్‌ఫ్రంట్‌కేవలం మూడు సీట్లు మాత్రమే గెలిచింది. శ్రీలంక పార్లమెంటులో మొత్తం 225 స్థానాలున్నాయి. దామాషా ప్రాతినిధ్య విధానంప్రకారం 196 మంది సభ్యలను ఓటర్లు నేరుగా పార్లమెంటుకు ఎన్నుకుంటారు. ఇక మిగిలిన 29 స్థానాలను దామాషా ఓటు ప్రకారం భర్తీ చేస్తారు. పార్టీలకు వచ్చిన ఓటుశాతం ప్రకారం సీట్లు కేటాయిస్తారు. శ్రీలంక అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయకే దశాబ్దాలుగా పార్లమెంటులో ఆధిపత్యం చెలాయిస్తున్న కుటుంబ పార్టీలను విపక్షాలకే పరిమితం చేసారు. తాజా ఎన్నికల ఓటింగ్‌సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది శ్రీలంకకు ముఖ్యమైన మలుపు అన్నారు. బలమైన ప్రభుత్వం ఏర్పాటుకు ఈ తీర్పు దోహదపడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేసారు. ప్రజలు మాకు అనుకూలంగానే తీర్పు ఇచ్చారన్నారు.

## రాకెట్ లాంచర్ 'పినాకా' ప్రయోగం సక్సెస్

**న్యూఢిల్లీ, నవంబరు 15:** పినాకా రాకెట్ లాంచర్‌ను శుక్రవారం డిఆర్డీఓ విజయవంతంగా పరీక్షలు నిర్వహించింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యవస్థకు డిమాండ్ ఉన్న క్రమంలో అడ్వాన్స్‌డ్ గైడెడ్ వెపన్‌సిస్టమ్‌ను రక్షణరంగ పరిశోధన అభివృద్ధిసంస్థ డిఆర్‌డిఒ రూపొందించింది. పినాకా ఆయుధ వ్యవస్థకు చెందిన రేంజి, ఖచ్చితత్వాన్ని స్థిరత్వాన్ని ఫైరింగ్‌రేట్‌ను పరీక్షించారు. ప్రొవిజినల్ స్టాఫ్ క్వాలిటేటివ్ అవసరాలను పరిగణనలోనికి తీసుకుని పినాకా క్షిపణి వ్యవస్థను సిద్ధంచేసారు. పినాకా లాంచర్ల ద్వారా 12 రాకెట్లు ఫైర్‌చేసారు. మేకిన్ ఇండియా ఉత్పత్తికి రక్షణశాఖ ఊతం ఇస్తున్న సందర్భంగా ఇతర దేశాలు ఆ వ్యవస్థపై ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నాయి. పినాకా మల్టీ బారెల్ రాకెట్ లాంచర్‌పై ఫ్రాన్స్ ఆసక్తితో ఉంది. అమెరికాకు చెందిన హిమార్స్ సిస్టమ్‌తో సమానంగా పినాకా వెపన్‌సిస్టమ్ పనిచేస్తుందని చెపుతున్నారు. రక్షణ ఉత్పత్తుల్లో ఇపుడు పినాకా ఎగుమతుల రికార్డు నమోదుచేస్తుందనిడిఆర్‌డిఒ అధికారులు చెపుతున్నారు. ఆర్మేనియా తొలుత వీటికోసం ఆర్డర్ ఇచ్చింది. ఆర్మీని బలోపేతం చేసుకునేందుకు



ఫ్రాన్స్ కూడా ఆ వెపన్ సిస్టమ్‌పై ఇంట్రెస్టింగ్‌గా ఉంది. మరికొన్ని వారాల్లో ఆసిస్టమ్‌ను టెస్ట్ చేయనున్నట్లు ఫ్రాన్స్ తెలిపింది. శివుడి విల్లును పినాకం అని పిలుస్తారు. వీటిలో ఆరేసి రాకెట్లను అమరుస్తారు. ఆ తర్వాత కేవలం 44 సెకన్లలోనే ఆ 12 రాకెట్లను ఫైర్ చేస్తారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో 6382 ఫిర్యాదులు

### రూ.537 కోట్ల నగదు, వివిధ వస్తువులు స్వాధీనం



**ముంబయి, నవంబరు 15:** మహారాష్ట్ర ఎన్నికల్లో నిబంధనలు అతిక్రమించారంటూ రాజకీయ పార్టీలనుంచి అభ్యర్థులనుంచి మొత్తం 6382 ఫిర్యాదులు అందినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. గడచిన నెలరోజుల్లోనే భారీ ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని, అన్నింటిని పరిష్కరించామని, అలాగేఏజెన్సీలు ఇప్పటివరూ నగదు, వివిధ వస్తురకూపేణా మొత్తం 536 కోట్లు విలువైన వాటిని స్వాధీనంచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. సివిజిల్ యాప్‌లో ఈ ఫిర్యాదులన్నీ వచ్చాయి. అక్టోబరు 15నుంచి నవంబరు 14వ తేదీవరకూ వచ్చిన ఫిర్యాదుల్లో ఎక్కువగా ఎన్నికల నియమావళి ఉల్లంఘించినట్లు చేసిన ఫిర్యాదులే ఎక్కువ ఉన్నట్లు రాష్ట్ర సిఇఒ తెలిపారు. మొత్తం 6381 ఫిర్యాదులను పరిషనకరించినట్లు వెల్లడి అయింది. ఒకసారి ఫిర్యాదు చేయగానే సంబంధించిన టీమ్ దర్యాప్తుచేసి తక్షణ చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఇక నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుంచి 536.45 కోట్లు విలువైన వస్తు, నగదును స్వాధీనం చేసుకుంది. వీటిలో నగదు తోపాటు మద్యం, డ్రగ్స్, విలువైన ఆభరణాలు కూడా ఉన్నాయని సిఇఒ తెలిపారు. ఎన్నికల్లో ఎలాంటి నిబంధరనలు ఉల్లంఘించినా కేంద్ర ఎన్నికల సంఘం కఠినమైన చర్యలు చేపట్టే విధంగా నియమాలను రూపొందించింది. అభ్యర్థుల ప్రచారంనుంచి నేతల ర్యాలీల వరకూ అన్నింటినీ కూడా ఎన్నికల నియమావళి పరిధిలోనే చేర్చింది.

# అధికార దాహం తీర్చుకోవడం కోసం సూపర్ సిక్స్ హామీల తుఫాన్

## - సీఎం చంద్రబాబుకు ముద్రగడ లేఖ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కిర్లంపూడి, నవంబర్ 15, ప్రభాతవార్త:** మోసాల ముఖ్యమంత్రి అబద్ధాల చక్రవర్తి చంద్రబాబు నాయుడు అంటూ జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి ముద్రగడ పద్మనాభరెడ్డి స్వగృహంలో సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖను విడుదల చేశారు. ఆ లేఖలో అధికార దాహం తీర్చుకోవడం కోసం సూపర్ సిక్స్‌హామీల తుఫాను సృష్టించి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయలేక చేతులు ఎత్తేయడం మీలాంటి సీనియర్ రాజకీయ వేత్తకు తగునా అని ప్రశ్నించారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత మీ దొంగ సూపర్ సిక్స్ హామీలు గురించి తలుచుకుంటే భయమేస్తుందని సొల్లు కబుర్లు చెప్పడంలో మీకు మీరే సాటి వీటిని అమలు చేయాలంటే కోట్లాది రూపాయల నిధులు కావాలన్న సంగతి మీకు తెలియదా తెలిసే అబద్ధాలు చెప్పి ఎందుకు ఓట్లు వేయించుకున్నారు అంటూ ముద్రగడ లేఖలో పేర్కొన్నారు. మీరిచ్చిన అబద్ధాల హామీలు అమలు అయితే పేద ప్రజల యొక్క జీవితాలు బాగుంటాయని అందరూ అనుకున్నారే వారికి ఆ ఆనందం లేకుండా అవే గుర్తుకు రాకుండా ప్రజల దృష్టి మార్చడానికి మీరు ప్రక్క మార్గాలు తిరుపతి ప్రసాదంలో, రెడ్ బుక్ పైన, అరాచకం పైన తప్పుడు పోస్టింగుల పైన ప్రజలను భయ భ్రాంతులకు గురిచేసి హామీలు గుర్తుకు రాకుండా చేయడం మీకు వెన్నతో పెట్టిన విద్య బాబు ఎప్పుడైనా తమ రాజకీయ జీవితంలో నిజం మాట్లాడారా అని లేఖలో ప్రశ్నించారు. సూపర్ సిక్స్ హామీలు, స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం అవ్వకుండా కాపాడటం, ప్రత్యేక హోదా అమలుకు కృషి చేయడం గాని, అమాయకులను జైలులో పెట్టి కొట్టించడం మంచిదే కాదు అంటూ ముద్రగడ చంద్రబాబుకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

**కార్తీక పౌర్ణమి మహా పర్వదినం సందర్భంగా పోటెత్తిన రత్నగిరి**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 15, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్య క్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంకు శుక్రవారం కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది.



దీపకాంతులతో కైలాసంలా శోభిస్తున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం

# ఇంద్రకీలాద్రిలో కోటి దీపోత్సవాలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 15, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాసం పౌర్ణమి పర్వదినాన కోటిదీపోత్సవం వేడుకలు అంబరాన్నంటాయి. సమస్తజగత్తులోని దేవీ, దేవతలకు ఆహ్వానం పలుకుతున్నట్లు కోటి దీపకాంతుల శోభతో దుర్గమ్మ ఆలయం వెలుగొందింది. కోటి దీపోత్సవంలో ఎండోమెంట్ కమిషనర్ ఎస్ సత్యనారాయణ పాల్గొని ఇఒ కెఎస్ రామారావు, పాలక మండలితో కలిసి దీప ప్రజ్వలన చేశారు. అలాగే పండితులు వేదమంత్రాల నడుమ శ్రీ స్వామి అమ్మవార్లకు పూజాదికాలు శుక్రవారం నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మీగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజలిసేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. ఈ సందర్భంగా జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహించారు. శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ప్రత్యేక బిల్వార్చన నిర్వహించారు. ప్రతి పౌర్ణమి పర్వదినాన వేడుకగా నిర్వహించే గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఆదిదంపతుల ముందు భజనలు, కోలాట ప్రదర్శనలు, నృత్యాలు ప్రదర్శిస్తూ ఇంద్రకీలాద్రికి గిరి ప్రదక్షిణ చేశారు. ఇఒ కెఎస్ రామారావు ముందుగా ఇంద్రకీలాద్రి పాత గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత, శ్రీ గణపతి స్వామివార్లకు పూజాదికాలు జరిపిన అనంతరం టెంకాయలు కొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తబృందాలు ప్రదర్శించిన గజకర్ణ, గోకర్ణ, టక్కు, టమార, పలు దేవతా మూర్తులతో కూడిన ప్రదర్శనలు ఆద్యంతం భక్తిపారవశ్యాన్ని నింపుతూ గిరి ప్రదక్షణ వైభవంగా జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్లకు దారిపొడవునా ఆయా ప్రాంత ప్రజలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ టెంకాయలు, పూలు పలు పూజా ద్రవ్యాలను సమర్పించి మొక్కుకున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు వేకువ ఝామునే అసంఖ్యాకంగా తరలివచ్చి పవిత్ర కృష్ణమ్మ నదీ జలాల్లో స్నానాచరించి దుర్గమ్మను దర్శించుకున్నారు. దుర్గమ్మ దర్శనానికి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తజనానికి త్వరితంగా దర్శనమయ్యేలా ఇవో అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇఒ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజలిసేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు.5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజలిసేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఒ కెఎస్ రామారావు ప్రకటించారు. దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా అన్నాభిషేకం నిర్వహిస్తామన్నారు.

# ప్రైవేటు సంస్థలకు దీటుగా ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలు

## - శాసనసభలో రాష్ట్ర విద్య,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,నవంబర్ 15,ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ఇంటర్మీడియట్ విద్యలో పలు సంస్కరణలు తెస్తున్నాం.గతంలో విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ కూడా ఇవ్వలేదు.నేను మంత్రి అయ్యాక తొలిసారి టెక్ట్స్ బుక్స్ ఇచ్చామని రాష్ట్ర విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు.శాసనసభలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ గత ప్రభుత్వ హయాంలో ఇంటర్మీడియట్ కు హైస్కూల్ ప్లస్ కాలేజీలు తెచ్చారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 15వేల అడ్మిషన్లు పెరిగాయి.నారాయణ సంస్థలతో పోటీపడేలా ప్రభుత్వ కళాశాలలను తీర్చిదిద్దాలని కృషిచేస్తున్నాం.ఇందుకోసం మంత్రి నారాయణన ఇన్‌పుట్స్ అడిగాం,నిన్న ఒక వర్క్‌షాప్‌కు ఆయన ముఖ్యఅతిథిగా వచ్చి సలహాలు,సూచనలు ఇచ్చారు.రాష్ట్రంలో ప్రభుత్వ స్కూళ్ళకు ర్యాంకింగ్ మెకానిజం తెచ్చి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేస్తాం,ఫలితాలపై ఎప్పటికప్పుడు సమీక్షించి తల్లిదండ్రులకు తెలియజేయాలని నిర్ణయించాం. డిసెంబర్ మొదటి వారంలో రాష్ట్రవ్యాప్తంగా మెగా పిటిఎం నిర్వహిస్తాం,గౌరవ శాసనసభ్యులంతా పాల్గొనాలని కోరుతున్నాం.ప్రతి సభ్యుడు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఫీడ్‌బ్యాక్ రిపోర్టు ఇవ్వాలని కోరుతున్నా...ఏం చేస్తే బాగుంటుందో మీరిచ్చే సలహాల మేరకు చర్యలు తీసుకుంటాం.తగరపువలస డిగ్రీ కాలేజి కెజిబివి స్కూల్‌లో రన్ అవుతుంది.త్వరలో ప్రత్యామ్నాయం చూపిస్తాం,అప్పటివరకు అక్కడే కొనసాగిస్తాం.సింహాచలం స్కూల్ భవనాల నిర్మాణాన్ని ఆరునెలల్లో పూర్తిచేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో 169గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలు ఉన్నాయి,49నియోజకవర్గాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు లేవు,91నియోజక వర్గాల్లో ఒకటి,27చోట్ల రెండు,8చోట్ల 3డిగ్రీ కాలేజీలు ఉన్నాయి.భీమిలి నియోజకవర్గంలో రెండు డిగ్రీ కళాశాలలు ఉన్నాయి.భీమిలిలో అడ్మిషన్ల రేటు 73శాతం ఉండగా,తగరపు వలసలో 36శాతం మాత్రమే ఉంది.ఏపి వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లు 50శాతం దాటడం లేదు.ఐటిఐకి మాత్రం డిమాండ్ ఉంది.ఫ్యాకల్టీ భవనాలు మీడియం కరెక్టుగా లేకపోవడమే అడ్మిషన్లు తగ్గుదలకు కారణం,డిగ్రీ కాలేజీలను ఇండస్ట్రీ సెంట్రిక్‌గా ఎలా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి లోకేష్

# భక్తులకు మరింత నాణ్యతగా అన్నప్రసాదాలు

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు మరింత నాణ్యతతో అన్నప్రసాదాలు అందిస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. ఇందుకు అన్నప్రసాదం భవనంలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది సేవాభావంతో సేవలందిస్తుండటంతోనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రతిరోజూ లక్షమందివరకు భక్తులు తిరుమలలో అన్నప్రసాదం స్వీకరిస్తున్నారని చెప్పారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో నిరంతరాయంగా భక్తులకు ఆకలి తెలియకుండా అన్నప్రసాదాలు రుచిగా, శుచిగా తయారుచేయడంలో సిబ్బంది కీలకంగా పనిచేస్తున్నారని అభినందించారు. దాతలు కూడా భక్తుల్లో భగవంతుని చూసుకుంటూ సేవలందిస్తున్నారని తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబఅన్నప్రసాదం భవనంలో ఆయుధపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అన్నప్రసాదాలు తయారీకి వినియోగించే యంత్రాలు, పాత్రలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నదానం సిబ్బందిని చౌదరి సన్మానించారు.

# ప్రాణదానట్రస్ట్‌కు రూ.50లక్షలు విరాళం



**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా పేదవారికి ఉచితంగా అవసరమైన శస్త్రచికిత్సలు, గుండె ఆపరేషన్లు ఇతరత్రా మెరుగైన వైద్యసేవలందించేందుకు వీలుగా టిటిడి అమలుచేస్తున్న ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు ఓ దాత శుక్రవారం ఉదయం 50లక్షలు రూపాయలు విరాళంగా అందించారు. ఉదయం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరిని కలసి దాత బెంగుళూరుకు చెందిన బిఎంకె నగేశ్ ఈ 50లక్షల రూపాయలు చెక్కును టిటిడి ధర్మకర్తలమండలి సభ్యుడు జి,భానుప్రకాష్‌రెడ్డితో కలసి అందజేశారు.

# గ్రంథాలయ వ్యవస్థలో మార్పులు తెచ్చే దిశగా ప్రస్థానం

## - గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు



జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో మంజు యనమదల రచించిన జీవన మంజూష వ్యాససంపుటిని ఆవిష్కరిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు

**విజయవాడ, నవంబర్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రంథాలయ వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చే దిశగా తన ప్రస్థానం మొదలుపెడతానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నవమల్లెతీగ మాసపత్రికకామ్రేడ్ జిఆర్కె పోలవరపు సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో బందరురోడ్డులో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో సాయంత్రం 5 గంటలకు మంజు యనమదల రచించిన జీవన మంజూష వ్యాససంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా వచ్చిన ఆయన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూగ్రంథాలయ వ్యవస్థను మూడు నెలల్లో గాడిలో పెడతానని... ప్రభుత్వ పెద్దలు నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తారని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన విశ్రాంత ఐఎఎస్ ఆఫీసర్, కృష్ణాజిల్లా పూర్వ కలెక్టర్, రచయిత ఎఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ సమాజాన్ని చదివిన రచయితల రచనలు ఎప్పటికీ సజీవంగా వుంటాయన్నారు. మంజు యనమదల రాసిన ఈ పుస్తకంలోని వ్యాసాలన్నీ ఆ కోవకు చెందినవేనన్నారు. అతిథులుగా హాజరైన సుప్రసిద్ధ రచయిత డా. యం. ప్రభాకర్ మాట్లాడుతూ మనిషిలో ఉన్నటువంటి మంచితనం వెలికి తీయాలంటే ఇలాంటి మంచి పుస్తకాలు ఇంకా రావాలన్నారు. మరో అతిథి గోళ్ళ నారాయణరావు మాట్లాడుతూ సీతమ్మవారు 14 ఏళ్ళు వనవాసం చేస్తే మంజూష గారు 14 పుస్తకాలతో ఖికవన్నఖి వాసం చేసిన రచయిత అన్నారు. సుప్రసిద్ధ నవలా రచయిత సాగర్ శ్రీరామకవచం పుస్తకాన్ని సమీక్షిస్తూ మంజు రాసిన చిన్న చిన్న వ్యాసాలు చలం మ్యూజింగ్స్ ను గుర్తుకు తెస్తున్నాయన్నారు. పుస్తక రచయిత్రి మంజు మాట్లాడుతూ తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ కు నూతన ఛైర్మన్ గా ఎంపికైన గోనుగుంట్ల కోటేశ్వరరావును నిర్వాహకులు, గ్రంథాలయాధికారిణి కె. రమాదేవి, కార్యదర్శి రవికుమార్, గ్రంథాలయ సిబ్బంది ఆత్మీయంగా సత్కరించారు. మల్లెతీగ కలిమిశ్రీ అతిథుల్ని వేదిక మీదకు ఆహ్వానించగా కుర్రా సురేష్ బాబు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# రాజధాని అమరావతిలో భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో భూ కేటాయింపులపై సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. రాజధానిలో పలు సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రుల కమిటీ నిర్ణయం తీసుకోనుంది. మంత్రులు పయ్యావుల కేశవ్, నారాయణ, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేశ్, టీజీ భరత్ సబ్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు గతంలో రాజధాని ప్రాంతంలో భూ కేటాయింపులు చేసిన సంస్థల ప్రస్తుత పరిస్థితిపై పరిశీలన చేయనున్నారు. కొత్తగా వచ్చే సంస్థలకు చేయాల్సిన కేటాయింపులు, ప్రపంచ స్థాయి సంస్థలను అమరావతికి తీసుకురావడంపై కమిటీ చర్చించనుంది. గతంలో 120 పైగా సంస్థలకు చంద్రబాబు ప్రభుత్వం భూ కేటాయింపులు చేసింది. ప్రస్తుతం రాజధానిలో మళ్లీ భవనాలు నిర్మాణాన్ని పునః ప్రారంభిస్తామని 115 కు పైగా సంస్థలు ప్రభుత్వాన్ని సంప్రదించాయి. రాజధాని నిర్మాణ అంచనా వ్యయం రూ. 50 వేల కోట్లు కాగా ప్రపంచ బ్యాంకు, ఏడీబీల నుంచి రూ.15 వేల కోట్లు రుణాల రూపంలో మంజూరయ్యాయి. హడ్కో రూ. 12 వేల కోట్ల రుణానికి సూత్రప్రాయంగా అంగీకరించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర సంస్థల నుంచి రుణాలు, బాండ్ల ద్వారా మరో రూ. 23 వేల కోట్లు సమీకరించనున్నారు.

# ప్రాథమిక రాతపరీక్ష ప్రశ్నాపత్రం, తుది ఆన్సర్ కీ రికార్డులివ్వండి : హైకోర్టు ఆదేశం

**విజయవాడ.నవంబరు 15,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోస్టుల భర్తీకి సంబంధించి హైకోర్టులో మరో పిటీషన్ దాఖలైంది. ఈ పోస్టుల భర్తీకి సంబంధించి నిర్వహించిన ప్రాథమిక రాతపరీక్ష ప్రశ్నపత్రం, దీని తుది ఆన్సర్‌కీకి సంబంధించిన రికార్డులను తమ ముందు ఉంచాలని పోలీసు నియామక బోర్డును రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. తుదపరి విచారణను నవంబర్ 18కి వాయిదా వేసింది. న్యాయమూర్తులు జస్టిస్ జి నరేందర్, జస్టిస్ టీసీడీ శేఖర్‌తో కూడిన ధర్మాసనం (గురువారం) నవంబరు 14న ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది మొత్తం 6,100 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి 2022 నవంబరు 28న నోటిఫికేషన్ విడుదలవగా.. గతేడాది జనవరి 22న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 4,58,219 మంది హాజరయ్యారు. గతేడాది ఫిబ్రవరి 5న ఫలితాలు కూడా వెలువడ్డాయి. వీరిలో తదుపరి దశకు 95,209 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు పోలీసు నియామక బోర్డు వెల్లడించింది. ప్రాథమిక రాత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులంతా ఫిజికల్ టెస్టుల కోసం సన్నద్ధమవుతున్నారు. అయితే ఇప్పటి వరకూ ఈవెంట్స్ షెడ్యూల్ వెలువడలేదు. తాజాగా ఇందుకు సంబంధించిన తదుపరి చర్యలను చేపట్టాలని కూటమి సర్కార్ అధికారులను ఆదేశించింది. త్వరలోనే ఇందుకు సంబంధించిన తదుపరి చర్యలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో పోలీసు కానిస్టేబుల్ ప్రాథమిక రాతపరీక్ష ప్రశ్నపత్రంలో 7 ప్రశ్నలకు సరైన సమాధానాలను బోర్డు నిర్ణయించలేదని, దీంతో తాము దేహదారుఢ్య పరీక్షకు అనర్హుల య్యామంటూ అభ్యర్థులు సింగిల్ జడ్జి వద్ద పిటిషన్ దాఖలు చేశారు.

# కైలాసనాధుని చెంత కార్తిక దీపాల శోభ



**శ్రీకాళహస్తి నవంబర్ 15 ప్రభాతవార్త** దక్షిణకైలాసం కార్తీక దీపపు శోభతో అలరించింది. ఆధ్యాత్మిక క్షేత్రం హరహర నామస్మరణలతో మార్మోగింది. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని శివాలయాలు భక్తజనంతో కిటకిటలాడాయి. ఈ కార్తీకపౌర్ణమి అత్యంత విశిష్టమైందని పండితులు పేర్కొనడంతో శివాలయాలకు భక్తజనం పోటెత్తారు. వాయులింగేశ్వరుని దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి భక్తజనం తరలివచ్చారు. అటు విఐపిలు, ఇటు భక్తజనాలతో శ్రీకాళహస్తీశ్వరాలయం కళకళలాడింది. స్థానిక భక్తజనం ప్రధాన ఆలయానికి కన్నా ఉప ఆలయాలే మిన్న అన్నట్లు సమీపంలోని శివాలయాలకు తరలివెళ్ళడంతో దక్షిణకైలాస పర్వతశ్రేణుల్లోని శివాలయాలు భక్తజన సందడిగా మారాయి. శ్రీకాళహస్తి క్షేత్రానికి శిరస్సు భాగంగా పేర్కొనే వేయిలింగాల కోన భక్తజనంతో కళకళలాడింది. స్థానిక భక్తజనం అత్యధిక సంఖ్యలో సహస్రలింగేశ్వరుని ఆలయానికి తరలివెళ్ళారు. ఇక్కడ ప్రకృతి సౌందర్యంతో సహజసిద్ధంగా వున్న కోనలో భక్తజనం హరహరా.. శంభోశంకరా.. అంటూ పవిత్ర పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం సహస్రలింగేశ్వరుని సన్నిధిలో మహిళా భక్తులు కఠోర ఉపవాసదీక్షలతో కార్తీక దీపాలు వెలిగించి విశిష్టపూజలను నిర్వహించుకున్నారు. సహస్రలింగేశ్వరుని వద్ద భక్తులు విశిష్ట పూజలు జరుపుకొని మొక్కులు చెల్లించారు. సహస్ర లింగేశ్వరునికి శుక్రవారం సాయంత్రం విశిష్ట అభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. వందలాదిగా భక్తజనం తరలిరావడంతో వేయిలింగాల కోన భక్తజన సందడితో కార్తీక శోభతో వెలిగింది. కాగా పట్టణంలోని శ్రీచక్రేశ్వరస్వామి ఆలయం, శ్రీసంపతీశ్వరాలయం పట్టణ సమీపంలోని అర్ధనారీశ్వరాలయం, వేడాంలో వెలసిన శ్రీదక్షిణాకాళికామాత ఆలయం, ఈ కొండల్లో వెలసిన భరద్వాజేశ్వరాలయం, భైరవకోన, మూకేశ్వరాలయం, హరహర కోన తదితర ముక్కంటీశుని సన్నిదిలో వెలసియున్న తీర్థాల్లో భక్తజనం కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. విశిష్ట మైన కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఆయా తీర్థాల్లో పుణ్య స్నానాలు ఆచరించి శాస్త్రీయ, సాంప్రదాయపద్దతుల్లో దీపాలు వెలిగించి తీర్థాల్లో హరహర శంభోశంకరా అంటూ వదిలిపెట్టారు. అలాగే శుక్రవారం సాయంత్రం వందలాదిగా మహిళా భక్తులు తరలి వెళ్ళి అంజూరుమండపం వద్దనున్న రామాపురం రిజర్వాయర్‌లో కార్తీకదీపాలను శాస్త్రోక్తంగా వదిలిపెట్టారు. స్థానిక కన్యకాపరమేశ్వరాలయం ఆధ్వర్యంలో గిరిప్రదక్షణకు వెళ్ళిన మహిళలు అంజూరు మండపం వద్ద కార్తీకదీపాలకు పూజలు నిర్వహించి తమ ముత్తైదుతనాన్ని కాపాడాలంటూ మహదేవునికి విశేష పూజలు జరిపి పవిత్ర గంగాజలాల్లో సాంప్రదాయ పద్దతుల్లో గీతాలను ఆలపిస్తూ కార్తీకదీపాలను వదిలిపెట్టారు. కాగా పట్టణానికి చెందిన అనేక మంది మహిళలు శుక్రవారం సాయంత్రం స్వర్ణముఖి నదిలో శాస్త్రోక్తంగా కార్తీకదీపాలను వదిలిపెట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు స్వర్ణముఖి నదిలోకి వరదప్రవాహం రావడంతో స్థానిక మహిళలు స్వర్ణముఖి నది పవిత్రజలాల్లో పుణ్యస్నానాలు ఆచరించి కార్తీకదీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. కైలాసనాధుని చెంత కార్తీకదీప శోభతో కొత్త వెలుగులు విరజిమ్మాయి.

# వైద్య కళాశాల నిర్మాణంలో నిర్లక్ష్యం వహించిన గత ప్రభుత్వం : మంత్రి సత్తికుమార్ యాదవ్

**సచివాలయం,నవంబర్ 15,ప్రభాతవార్త :** వైద్య కళాశాల్లో సకాలంలో నిర్మించలేక పేద విద్యార్థులకు గత ప్రభుత్వం వైద్య విద్యను దూరం చేసిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మండలిలో తెలిపారు.శుక్రవారం శాసనమండలి ఛైర్మన్ రాజు అధ్యక్షతన జరిగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో భాగంగా టిడిపి సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఈ విధంగా బదులిచ్చారు.కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి 17వైద్య కళాశాలలో మంజూరు చేస్తే కేవలం ఐదు కళాశాల మాత్రమే కొనసాగుతున్నాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం 18నెలల కాలంలో మంగళగిరి దగ్గర ఎయిమ్స్ కళాశాలను నిర్మించి కొనసాగిస్తున్న సంగతులు గుర్తుచేశారు.ఐదు సంవత్సరాల కాలంలో కొన్ని కాలేజీలకు 0శాతం నిధులు వెచ్చించలేకపోవడం గత పాలకు నిదర్శనమన్నారు.గత ప్రభుత్వం ఆర్థికంగా రాష్ట్రాన్ని దెబ్బతీయడమే కాక విద్య ఆరోగ్య పరిస్థితులు కూడా నాశనం చేసిందని తెలిపారు.దీంతో వైకాపా మండల సభ్యులు ఛైర్మన్ అదుపు చేసేప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ప్రశ్నిస్తే గత ప్రభుత్వంపై విమర్శలుచేయడం సభా సాంప్రదాయం కాదని సూచించారు.ఏపి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మెడికల్ కాలేజీలక అనుమతులు తెచ్చిన ఘనత వైసీపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కే ఆ ఘనత దక్కుతుందని మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ సభ్యులు తెలిపారు.సభ ప్రారంభమైన రోజునుంచి మాజీ ముఖ్యమంత్రి పై విమర్శలు చేయడమే పనిగా అధికార పార్టీ మంత్రులు,ఎమెల్సీలు ప్రయత్నం చేస్తున్నారన్నారు.

# నూతన పరిశ్రమ 'నిడెక్ ఇండియా' ఉత్పత్తుల ప్రారంభం

## శ్రీసిటీలో మరింత బలోపేతమైన ఎసిల తయారీ పర్యావరణ వ్యవస్థ

**సత్యవేడు, నవంబరు 15 ప్రభాతవార్త:** ఎలక్ట్రిక్ మోటార్లు తయారు చేసే జపాన్‌కు చెందిన ప్రముఖ నిడెక్ కార్పొరేషన్ అనుబంధ సంస్థ నిడెక్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ శుక్రవారం శ్రీసిటీలో తన నూతన పరిశ్రమలో ఉత్పత్తిని ప్రారంభించింది. భారతదేశ ఎయిర్ కండీషనర్(ఏసీ) తయారీ రంగంలో ఇదో ప్రధాన మైలురాయి కాగా, పరిశ్రమ ఆవరణలో లాంఛనంగా నిర్వహించిన కార్యక్రమంలో చెన్నైలోని జపాన్ కాన్సులేట్ జనరల్ టకాహషి మునియోతో, నిడెక్ ఛైర్మన్ హిరోషి కోబె, నిడెక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కెయిజీ ఒషిమా, తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్రసన్నారెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శ్రీసిటి డొమెస్టిక్ టారిఫ్ జోన్‌లో ఏర్పాటైన ఈ ప్లాంటులో 2025 జనవరి నుంచి పూర్తి స్థాయిలో ఉత్పత్తులు ప్రారంభం కానుంది. సుమారు రూ.50 కోట్లు పెట్టుబడితో 6 మిలియన్ మోటార్ల వార్షిక ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఈ ప్లాంటులో 200 మందికి ఉద్యోగాలు దక్కాయి. డైకిన్, వోల్టాస్, అంబర్, హావెల్స్‌తో సహా ప్రధాన ఏసీ పరిశ్రమలకు కంపెనీ ఉత్పత్తులను సరఫరా చేయనుందంటూ నిడెక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కెయిజీ ఒషిమా తెలిపారు. తమ కొత్త ప్లాంటు కోసం శ్రీసిటీని ఎంచుకున్నందుకు నిడెక్ ఇండియాను టకాహషి మునియోతో అభినందించారు. భారతదేశపు ప్రధాన వ్యాపార కేంద్రాల్లో ఒకటిగా, ముఖ్యంగా జపాన్ పెట్టుబడులకు అనువైన సురక్షిత ప్రాంతంగా ఆయన శ్రీసిటీని ప్రశంసించారు. నిడెక్ పరిశ్రమ రాక ఇక్కడ పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేసిందన్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీసిటీ ప్రస్తుతం ఎయిర్ కండిషనింగ్ తయారీ కేంద్రంగా మారడంతో పాటు వివిధ తయారీ రంగాలకు చెందిన 220 ప్రముఖ సంస్థలకు నిలయంగా నిలిచిందన్నారు. ఆవిష్కరణకు ప్రోత్సాహం రూపంలో ఇక్కడ కంపెనీలు మరింత ప్రయోజనం పొందుతాయని తెలిపారు.

## రాష్ట్ర చరిత్రలో 17వైద్య కళాశాలలకు శ్రీకారం చుట్టిన ఘనత వైకాపాదే

**--ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్**

**సచివాలయం,నవంబర్ 15,ప్రభాతవార్త :** జగన్ ప్రభుత్వం 17కొత్త మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టింది.ఆ ఘనత వైసీపి కేనని ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ తెలిపారు.శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాహాయంలోనే 5మెడికల్ కాలేజీలు ప్రారంభమయ్యాయి.ఈ ఏడాదిలో మరో 5కాలేజీలు ప్రారంభం కావాల్సి ఉండగా ప్రభుత్వం మారింది.ప్రస్తుత ప్రభుత్వం కొత్త మెడికల్ కాలేజీల విషయంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది.సభలో దీనిపై ప్రశ్నిస్తే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మా సభ్యులను తూలనాడారు.మెడికల్ కాలేజీల విషయంలో పిపిపి విధానం అమలు చేయాలని చూస్తున్నారు.

# ఇపిఎస్ 95పింఛనర్ల విషయంలో కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లువ్యవహరిస్తున్నది

## - వైఎస్ షర్మిల

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఈపీఎస్ 95పింఛనర్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. 2022 నవంబర్‌లో నిశిలీ 95 పింఛనర్ల ప్రయోజనాలపై వారికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిందని తెలిపారు. కానీ నాటి నుంచి అందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వేలాది కుటుంబాలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అంశంపై జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, మనసుఖ్ మాండవీయలకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారికి శుక్రవారం ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి లేఖ రాశారు. పింఛన్‌దార్లకు పడుతున్న ఇబ్బందులకు కేంద్ర మంత్రుల దృష్టికి ఈ లేఖ ద్వారా ఆమె తీసుకు వెళ్లారు.

# నాటుబాంబు దాడి కేసులో నిందితుడు అరెస్ట్

**సూళ్లూరుపేట, నవంబర్ 15 ప్రభాతవార్త :** సూళ్లూరుపేట సర్కిల్ పరిధిలోని తడ పోలీసుస్టేషన్ పరిసరాల్లోని స్మార్ట్‌సిటీ హోటల్ వెనుక ఓ ఇంట్లో దాక్కొని ఉన్న ముఠాను పట్టుకోవడానికి వచ్చిన తమిళనాడు పోలీసులపై నాటుబాంబు విసిరి తప్పించుకుని పోయిన వర్గీస్ జోసఫ్ అనే నిందితుడిని శుక్రవారం తడ పోలీసులు పట్టుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాలతో నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు పర్యవేక్షణలో స్థానిక సిఐ మురళీకృష్ణ, తడ ఎస్ఐ కొండప్పనాయుడు, సిబ్బంది సహకారంతో నిందితుడు వర్గీస్ జోసఫ్ తడ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు సమాచారం తెలుసుకొని తడ రైల్వేస్టేషన్ సమీపంలో పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మురళీకృష్ణ మాట్లాడుతూ చెన్నైకి సమీపంలోని మాదవరం ప్రాంతానికి చెందిన జోసఫ్ చెన్నైలోని పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని తెలిపారు.

# కార్తీక పౌర్ణమి వేళ " శివోహం"

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

**తొండంగి , నవంబర్ 15 ( ప్రభాతవార్త ) :**

కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువ జామునుండీ భక్త జనం ఆలయాలకు చేరుకుని అభిషేకాలు నిర్వహించుకున్నారు. మండలంలోని ప్రధానంగా తొండంగి, రామలింగేశ్వర స్వామి ఆలయం, కొత్తపల్లి, విజయేంద్ర స్వామి ఆలయంతో పాటు దానవాయిపేట శివాలయాలు వేలాది భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా ఆలయాల్లో శివలింగాలకు, వేకువజామునే పంచామృత అభిషేకాలు, వివిధ ప్రత్యేక పూజలు, నీరాజన మంత్రపుష్పములు



నిర్వహించి, సుగంధ, పరిమళ పుష్పాలతో అర్చక స్వాములు రమణీయంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు, అభిషేకాలు నిర్వహించుకుని, పరమేశ్వరుని దర్శించి, తరిం చారు. వైభవంగా తెప్పోత్సవం : తొండంగి గ్రామం లో కొలువు తీరిన రామ లింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల కోనేరు నందు శుక్రవారం రాత్రి తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా రూపొందించిన హంస వాహనంపై , స్వామి, అమ్మ వారిని ఆశీనులు గావించి, కోనేరు నందు ముమ్మార్లు హంస వాహన సేవ నిర్వహించారు. ఈ వేడుకను తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలి వచ్చారు.

# నగరంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**మామిడికుదురు , నవంబర్ 15 ( ప్రభాతవార్త ) :**

మామిడికుదురు మండలం లోని నగరం గ్రామంలో హుసైనీ వెల్ఫేర్ అసోసియేషన్ భవనం నందు గురూహే తాజదారే ఫురాత్,అంజుమనే ఘాజీ అబ్బాస్,మెడ్ యునైటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మెడ్ యునైటెడ్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఉదయ్(జనరల్ మెడిసిన్),డాక్టర్ గురు ప్రసాద్(ఆర్థో పెడిక్)లు 102 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందించారు. బి.పి,షుగర్, ఇ.సి.జి,తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మీర్జా ఖాదం హుస్సేన్, కార్యదర్శి సయ్యద్ రాజక్ అలీ, మామిడికుదురు సర్పంచ్ గౌస్ మొహిద్దీన్,ఇలియాస్ హుస్సేన్ సజ్జాద్ హుస్సేన్, గుల్షన్, కిష్వర్ అబ్బాస్ కాజరాని,గులామే హసనైన్,ఆబెద్ అలీ,అన్వర్ షకీల్ అస్కరి,సయ్యద్ఆగా హుస్సేన్,అబ్రార్ హుస్సేన్, అలందార్ అబ్బాస్,మెడ్ యునైటెడ్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి మృతి

**అంబాజీపేట , నవంబర్ 15 ( ప్రభాతవార్త ) :**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి అమలాపురం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు అంబాజీపేట పోలీసులు తెలిపారు. అమలాపురం రూరల్ మండలం బండారులంకకు చెందిన బట్టు నాగపుల్లేశ్వరరావు (45) ఈ నెల 13న రాత్రి గంగలకుర్రు కుమ్మరిగరువులో జరుగుతున్న కలశ పూజకు తోటి అయ్యప్ప స్వాములతో మోటరు సైకిల్పై వెళుతూ ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన విషయం తెలిసిందే. దాంతో కాకినాడ ఆస్పత్రికి తరలించగా అక్కడ పరిస్థితి విషమించడంతో అమలాపురం ఏరియా ఆస్పత్రికి తీసుకువచ్చారన్నారు. ఇక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. మృతుడు సోదరుడు బట్టు జయరామ్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.చిరంజీవి తెలిపారు. మృతునికి భార్య, ఇరువురు కుమారులు ఉన్నారు.

# దేవి చౌక్ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్

**- స్వాగతం పలికిన రామసేన, దేవిచౌక్ కమిటీ సభ్యులు**

**గోకవరం , నవంబర్ 15 ( ప్రభాతవార్త ) :**

గోకవరం దేవి చౌక్ లో వెలిసిన శ్రీ కనకదుర్గమ్మ వారిని ఏలూరు రేంజ్ ఐజీ జీ.వీ.జీ అశోక్ కుమార్, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ తో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. వారి ఇరువురిని ఆలయ ఆర్చకులు, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన, దేవి చౌక్ కమిటీ సభ్యులు పూర్ణ కలశంతో స్వాగతం పలికారు. శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి, కనక దుర్గమ్మ వారి ఫొటోను బహుకరించారు. అమ్మవారి మహిమలు, విశిష్టతను వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాథ రావు శర్మ మాట్లాడుతూ ఈ ఏడాది అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఎంతో అంగరంగా వైభవంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు సంకల్పంతో అమ్మవారికి దసరా ఉత్సవాలలో 21 లక్షల రూపాయలు విలువ చేసే బంగారు నవరత్న ఖచిత స్వర్ణ కిరీటం అలంకరించడం జరిగిందని, భక్తులు 7 లక్షలు రూపాయలు విరాళాలు ఇవ్వగా, కంబాల శ్రీనివాస రావు 14 లక్షలు విరాళం ఇచ్చి, బంగారు స్వర్ణ కిరీటం చేయించడం జరిగిందని తెలిపారు. అలాగే వచ్చే ఏడాది అమ్మవారికి బంగారు చీర చేయించడానికి సంకల్పించమని, బంగారు



చీరకు 75 నుంచి 80 లక్షలు రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. మొత్తం విరాళం ఇవ్వడానికి కంబాల శ్రీనివాస రావు సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే అమ్మవారి ఆలయం వద్ద ధ్వజ స్థంభం, ఊరేగింపుకు రథం తయారికి కంబాల శ్రీనివాస రావు 25 లక్షల రూపాయలు విరాళం ఇచ్చారన్నారు. ఆలయ, గ్రామాల అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి అయన నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, అయన చేసిన దాన ధర్మాలు గురించి ఐజీ అశోక్ కుమార్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ.వి సుబ్బారాజు, కొవ్వూరు డిఎస్పీ జీ. దేవ కుమార్, సీఐ సత్య కుమార్, ఎస్ఐ పవన్ కుమార్, రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, ఆలయ ధర్మకర్త ఇనకోటి పెద్దులు, గుబ్బలమ్మ ఆలయ చైర్మన్ ఆచంట రాజు, వైస్ చైర్మన్ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు..

# కాకినాడ అపోలో ఆసుపత్రిలో గుండె వ్యాధికి అరుదైన చికిత్స



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , నవంబర్ 15 ( ప్రభాతవార్త ) :**

కాకినాడ అపోలో ఆసుపత్రి లో ఉభయగోదావరి జిల్లాలలో తొలిసారిగా గుండె కు సంబంధించిన అరుదైన నూతన చికిత్సను విధానాన్ని విజయవంతంగా నిర్వహించామని యూనిట్ హెడ్ ఐ.వి.రమణ వెల్లడించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో విలేకరులతో మాట్లాడుతూ అత్యంత ప్రమాదకర టాగి (ట్రాన్స్ క్యాథటిక్ అరోటికల్ ఇన్ఫలంటేశన్ )అనే శస్త్ర చికిత్సను కాకినాడ అపోలో ఆసుపత్రి కార్డియాలజిస్ట్ వైద్య నిపుణులు టి.వెంకటేశ్వరారావు ,జి.సంజీవ్ కిషన్ ,నాగేశ్వరావు.(ఏనాస్తిషియా) బృందంతో కలిసి విజయవంతంగా శస్త్ర చికిత్స పూర్తిచేశారని ఆయన తెలిపారు. రాష్ట్రంలోనే మొదటిసారిగా ఈ శస్త్ర చికిత్సను పిఠాపురం మండలం కందరాడ గ్రామానికి చెందిన74 సంవత్సరాల వయస్సు గల సేనాపతి రాఘవులు టాగి (ట్రాన్స్ క్యాథటిక్ అరోటికల్ ఇన్ఫలంటేశన్ ) అనారోగ్యంతో బాధ పడుతున్నాడని, గుండెకు సంబంధించిన సమస్య కావడం, మొదటి సారి ఈయనకు బైపాస్ సర్జరీ కూడా జరగటంతో ప్రమాదకర పరిస్థితిలో సుమారు మూడు గంటలకు పైగా సమయం తీసుకుని ఈ చికిత్స చేయడం జరిగిందన్నారు. గుండెలో ముసుకుపోయిన రంధ్రాలను క్లీన్ చేసే శస్త్రచికిత్సను కుట్టు, కోత లేకుండా తొడ కండరాల నుంచి పరికరాలు పంపించి విజయవంతంగా పూర్తిచేయడం జరిగిందన్నారు. ఇది హై రిస్క్ తో కూడుకున్న ఆపరేషన్ అని,ఆసుపత్రికి వచ్చే సమయంలో బాధితుడు చాలా క్రిటికల్ స్టేజ్ లో ఉన్నాడని,ఇప్పుడు చాలా ఆరోగ్యవంతంగా ఉన్నాడన్నారు. ఇప్పటివరకూ ఇతర రాష్ట్రాల్లో చేసిన ఆపరేషన్ మొదటి సారి కాకినాడలో మాత్రమే జరిగిందన్నారు. పేషంట్ తన అనుభవం వివరిస్తూ వైద్యులకు, అపోలో యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో డిజిఎమ్ కార్పోరేట్ మూర్తి,మార్కెటింగ్ హెడ్ అంజిబాబు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# సిఎం చంద్రబాబుకు ఘన సత్కారం

**: టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెల్యే నెహ్రూ**

**జగ్గంపేట / గండేపల్లి , నవంబర్ 15 ( ప్రభాతవార్త ) :**

టీటీడీ బోర్డు మెంబర్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబును రాష్ట్ర సచివాలయంలోఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కలిసి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సత్కరించారు. చంద్రబాబు నాయుడుతో తనకు ఉన్న అనుబంధాన్ని చిత్ర రూపంలో మెమెంటోను శ్రీవారి లడ్డూ ప్రసాదం చంద్రబాబుకు అందించినట్లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. స్వయంగా చంద్రబాబు జ్ఞాపికలో ఉన్న ఫోటోలు ఒక్కొక్కటిగా తిలకించి ఎప్పుడు ఎక్కడ తీయించుకున్న విషయాలను నెహ్రూ ను అడిగి తెలుసుకున్నారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ 74 సంవత్సరాల వయసులో నాకు ఆ భగవంతుడు కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేయాలని ఈరోజు ఆయనను కలవడం జరిగిందని ఆయనతో గత 40 సంవత్సరాలుగా నాకున్న అనుబంధాన్ని చిత్ర రూపంగా తీర్చిదిద్ది ఒక ఫోటో ఫ్రేమ్ లో నిక్షిప్తం చేసి అందించానని ఎమ్మెల్యే నెహ్రూ చెప్పారు.

# జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ పెళ్లి కానుక అందజేత



**జగ్గంపేట / గండేపల్లి , నవంబర్ 15 ( ప్రభాతవార్త ) :**

జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పేదింటి ఆడబిడ్డలకు పెళ్లి కానుక 20 వేల రూపాయలు పెళ్లి కుమార్తె తల్లిదండ్రులకు ఆసరాగా జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యులు సొంత నిధులు అందజేస్తున్నారని ఎస్వీఎస్ అప్పలరాజు మారిశెట్టి భద్రం అన్నారు. పేద కుటుంబాలలో ఆడబిడ్డల వివాహ సమయంలో నెహ్రూ ఫౌండేషన్ ఆర్థికంగా ఆదుకుంటుందని వారు తెలిపారు. ప్రతి పేద ఇంటి ఆడబిడ్డ తమ కుటుంబ సభ్యురాలిగా భావించి జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్వయంగా వివాహ వేదిక వద్ద పెళ్లి అందజేస్తున్నామన్నారు జగ్గంపేట కు చెందిన పడాల సత్య కుమార్ కుమార్తె పడాల స్వాతి సందాసి రాజేష్, మల్లిపాకకు చెందిన వజ్రంగి అర్జునుడు కుమార్తె నవ్యశ్రీ ,రాండి కుమార్ వివాహ వేడుకకు హాజరై జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ నూతన దంపతులకు 20 వేల రూపాయలు చెక్కులు రెండు జంటలకు 40 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శిఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, దేవరపల్లి మూర్తి, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కమిటీ సభ్యులు గద్దె మారుతి,పడాల బాలాజీ జగ్గంపేట, మల్లిపాక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నవోదయలో ఘనంగా బిర్సా ముండా జయంతి

**పెద్దాపురం , నవంబర్ 15 ( ప్రభాతవార్త ) :**


జార?ండ్ రాష్ట్ర గిరిజన తెగల స్వతంత్ర సమరయోధుదు బిర్సా ముండా జయంతిని జవహర్ నవోదయ విద్యాలయలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపల్ సనపల సత్యనారాయణ దిల్సా ముండా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బిర్సా ముండా జయంతి సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు పది రోజులపాటు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అధ్యాపకులు మాట్లాడుతూ, జాతీయ ఉద్యమంలో బిర్సా ముండా గారి పాత్రను ఘనంగా కొనియాడారు. ఈ సందర్భంగా సత్యనారాయణ గారు మాట్లాడుతూ మనకి అల్లూరు సీతారామరాజు ఏ విధముగా అయితే మన్యం నుండి వచ్చి ఒక స్వాతంత్ర వీరుడుగా పోరాడి తన ప్రాణాలను ఫణంగా పెట్టి మన్య ప్రజలను వారి సంపదను కాపాడి దేశ స్వాతంత్రానికి ఎంతగానో కృషి చేసారో అదేవిధంగా కూడా ఝార?ండ్ రాష్ట్ర గిరిజన తెగ నుండి ప్రాతినిధ్యం వహించి దేశ స్వాతంత్ర్యం నకు ఎంతగానో దోహదపడ్డారు అని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గురుకువెల్లి పాపారావు, భాస్కర్ రావు, డి అప్పారావు, కౌన్సిలర్ నగేష్,ఫిజిక్స్ టీచర్ ధనరాజు. పాల్గొన్నారు

# అధికార దాహం తీర్చుకోవడం కోసం సూపర్ సిక్స్ హామీల తుఫాన్

**- సీఎం చంద్రబాబుకు ముద్రగడ లేఖ**

**కిర్లంపూడి / గండేపల్లి , నవంబర్ 15, ( ప్రభాతవార్త ) :**

మోసాల ముఖ్యమంత్రి అబద్ధాల చక్రవర్తి చంద్రబాబు నాయుడు అంటూ జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి ముద్రగడ పద్మనాభ రెడ్డి స్వగృహంలో సి ఎం చంద్రబాబుకు బహిరంగ లేఖను విడుదల చేశారు. ఆ లేఖలో అధికార దాహం తీర్చు కోవడం కోసం సూపర్ సిక్స్ హామీల తుఫాను సృష్టించి అధికారంలోనికి వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయలేక చేతులు ఎత్తివేయడం మీలాంటి సీనియర్ రాజకీయవేత్తకు తగునా అని ప్రశ్నించారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత మీ దొంగ సూపర్ సిక్స్ హామీలు గురించి తలుచుకుంటే భయమేస్తుందని సొల్లు కబుర్లు చెప్పడంలో మీకు మీరే సాటి వీటిని అమలు చేయాలం



టే కోట్లాది రూపాయల నిధులు కావాలన్న సంగతి మీకు తెలియదా తెలిసే అబద్ధాలు చెప్పి ఎందుకు ఓట్లు వేయించుకున్నారు అంటూ ముద్రగడ లేఖలో పేర్కొన్నారు. మీరిచ్చిన అబద్ధాల హామీలు అమలు అయితే పేద ప్రజల యొక్క జీవితాలు బాగా ఉంటాయని అందరూ అనుకున్నారే వారికి ఆ ఆనందం లేకుండా అవే గు ర్తుకు రాకుండా ప్రజల దృష్టి మార్చ దానికి మీరు ప్రక్క చూపులు తిరుపతి ప్రసాదం పైన, రెడ్ బుక్ పైన, అరాచకం పైన తప్పుడు పోస్టింగుల పైన ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి హామీలు గుర్తుకు రాకుండా చేయ డం మీకు వెన్నతో పెట్టిన విద్య బాబు ఎప్పుడై నా తమ రాజకీయ జీవితంలో నిజం మాట్లాడారా అని లేఖలో ప్రశ్నించారు. సూపర్ సిక్స్ హామీలు, స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం అవ్వకుండా కాపాడడం, ప్రత్యేక హోదా అమలుకు కృషి చేయడం గానీ, అమాయకులను జైలులోపెట్టి కొట్టించడం మంచిదే కాదు అంటూ ముద్రగడ చంద్రబాబు కు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

# మధ్యాహ్నం భోజన కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

**ప్రత్తిపాడు , నవంబర్ 15 ( ప్రభాతవార్త ) :**

ఏపీ మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్నం భోజన పథక కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు కార్మికులు ధర్నా చేయడం జరిగింది .ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథక కార్మికుల యూనియన్ మండల అధ్యక్షురాలు అధ్యక్షురాలు సిహెచ్ వరలక్ష్మి సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ఏళ్ల తరబడి పని చేస్తున్న కనీస వేతనాలు లేవని ,విద్యార్థులకు వేడివేడిగా వంటలు చేస్తున్న సరిపడా బిల్లులు ఇవ్వడం లేదని ఇచ్చిన సమయానికి ఇవ్వడం లేదని అన్నారు .గత రెండు నెలలుగా బిల్లులు ,జీతాలు పడకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురికావడం జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు .మధ్యాహ్నం భోజనం కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజనం కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ,మట్టి ఖర్చులు, యూనిఫామ్ సంవత్సరానికి రెండు జతలు



ఇవ్వాలని అన్నారు .మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు సమస్యలు పరిష్కరించాలని నవంబర్ 22 జరుగుతున్న చలో కలెక్టరేట్ కు మండలంలో ఉన్న కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఈ సందర్భంగా అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం ఒక్కొక్క విద్యార్థికి ఇరవై రూపాయలు అయిన ఇవ్వాలని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి రాజబాబుకి వినపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్. నాగసత్య, అనంతలక్ష్మి,సింగర్ లక్ష్మీ,నాగలక్ష్మి,అర్జామణి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయండి : శాసనసభలో బత్తుల



**సీతానగరం , నవంబర్ 15 ( ప్రభాతవార్త ) :**
నియోజక వర్గంలో ఉన్న అనేక సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ పనులకు నిధులు కేటాయించాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా పలు అంశాలు సభలో లేవనెత్తారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతం అలాగే గత పాలకుల తీవ్ర నిర్లక్ష్యం వల్ల పదకాలన్నీ మూలాన పడ్డాయని సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలలో మోటార్లు రిపేర్ కూడా గత ప్రభుత్వం చేపట్టక పోవడం వల్ల వ్యవసాయ రంగం కుంటుబడిందని కాలువలు పూడిక పేరుకుపోయి ఉ ందని వాటి పరిష్కారానికి చొరవ తీసుకుని నిధులు కేటాయించాలని అన్నారు. అలాగే పురుషోత్తపట్నం సత్య సాయి త్రాగు నీటి సరఫరా సిబ్బందికి ఏడు నెలలుగా జీతాలు చెల్లించక ఇబ్బందులు పడుతున్నారని, జల్ జీవన్ మిషన్ ద్వారా కేటాయించిన 215కోట్లు మంజూరు చేసి త్రాగునీరు పూర్తిగా అందించేలా సహకరించాలని కోరారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం భూములు అందించిన రైతులు పరిహారం కోసం 2019నుంచీ ఎదురు చూస్తున్నారనీ, నియోజక వర్గంలో ప్రజల అవసరాలు త్రాగు, సాగు నీరు అందించడానికి, పలు సమస్యలు పరిష్కరించడానికి బడ్జెట్ లో నిధులు కేటాయించాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ కోరారు.

# కార్తీక పౌర్ణమి మహా పర్వదినం సందర్భంగా పోటెత్తిన రత్నగిరి

## - రెండు లక్షల మంది భక్తులతో వైభవపీతంగా స్వామివారి గిరిప్రదక్షిణ



**అన్నవరం , ( నవంబర్ 15, ( ప్రభాతవార్త ) :**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానమునకు శుక్రవారం నాడు కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈవో రామచంద్ర మోహన్ పర్యవేక్షించారు. రాత్రి 10 గంటల నుంచి వ్రతం టికెట్లు ఇవ్వడంతో ఒంటిగంట నుంచి వ్రతాలు ప్రారంభమయ్యాయి. మహిళలు రావిచెట్టు చుట్టూ ప్రదక్షిణ చేసి తమ భక్తిని చాటుకున్నారు. సుమారు గా 10,000 వ్రతాలు నిత్య కళ్యాణములు 17 జరిగాయని దేవస్థానం అధికారులు తెలియజేశారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి గిరిప్రదక్షిణ కార్యక్రమం అతి వైభవంగా జరిగింది . ఈ గిరి ప్రదక్షంలో సుమారు రెండు లక్షల మంది భక్తులు







పాల్గొన్నారు. గత సంవత్సరం ట్రాఫిక్ జాం సమస్యను దృష్టి లో పెట్టుకుని ఈ సంవత్సరం రెండు దఫాలుగా గిరిప్రదక్షిణ నిర్వహించారు. ఉ దయం 8 గంటల నుంచి 11 గంటల వరకు స్వామివారి పల్లకి మీద, మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు స్వామివారి ప్రచార రథం మీద గిరిప్రదక్షిణ నిర్వహించారు. పలు దాతల సహకారంతో భక్తులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా మంచినీళ్లు, మజ్జిగ, పండ్లు తదితర స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. 6 గంటలకు పంచ హారతులు ఏడు గంటలకు జ్వాల తోరణం నిర్వహించారు.

# తల్లిదండ్రులు లేని పిల్లలకు లయన్స్ క్లబ్ చేయూత

**కాకినాడ రూరల్ , నవంబర్ 15 ( ప్రభాతవార్త ) :**
రూరల్ మండలం కొవ్వాడ గ్రామంలో టైనీ టాట్స్ స్కూల్లో బాలల దినోత్సవం పురస్కరించుకొని తల్లిదండ్రులు లేని ఆయా పిల్లలకు కాకినాడ లయన్స్ క్లబ్ పదివేల రూపాయలు , ఆర్డీవో ఈట్ల కిషోర్ ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం విద్యార్థులకు సీట్లు పంచి చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్ ప్రెసిడెంట్ మామిడిపల్లి ఆదినారాయణమూర్తి,




సెక్రటరీ బెజవాడ సురేష్ కుమార్, గంటి భాస్కరరావు, గ్రంధి సతీష్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మరిడమ్మ వారి అన్నదానం పున: ప్రారంభం

## - ఆలయ కార్యనిర్వహణ అధికారి విజయలక్ష్మి



**పెద్దాపురం , నవంబర్ 15 ( ప్రభాతవార్త ) :**
కాకినాడ జిల్లా పెద్దాపురం పట్టణంలో వేంచేసి ఉ న్న శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని కార్తీక పౌర్ణమి సందర్భంగా పున ప్రారంభించినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి దేవదాయ శాఖ సహాయ సంచాలకులు కే విజయలక్ష్మి తెలిపారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి అన్నదాన ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించారు ఇకపై ప్రతి ఆదివారం అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఉచిత అన్నదానం జరుగుతుందన్నారు ట్రస్ట్ చింతపల్లి బ్రహ్మాజీ మహారాణి సత్రం మాజీ చైర్మన్ తూతిక రాజు, పట్టణ టిడిపి అధ్యక్షుడు రంది సత్యనారాయణ, ఆలయ ఆసధులు పురోహితులు పాల్గొన్నారు.

# సభకు రావొద్దంటే రాను.. నన్ను ప్రతి పక్షంగా చూడొద్దు

## - టీడీపీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట / గండేపల్లి , నవంబర్ 15 ( ప్రభాతవార్త ) :**
ఏపి అసెంబ్లీ సమావేశాల్లో ఇవాళ ఆసక్తికర ఘటన జరిగింది. తాను సభలో మాట్లాడుతుండగా డిప్యూటీ స్పీకర్ ట్రిపుల్ ఆర్ అడ్డుకోవడంపై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అసహనం వ్యక్తం చేశారు. నేను మొదలుపెట్టి మూడు నిమిషాలు కాలేదు. అడొస్తుంటే ఎలా కూర్చోమంటే కూర్చుంటా. సభకు రావొద్దంటే మానేస్తా. నన్ను ప్రతిపక్షంగా చూడొద్దు. ముందు మాట్లాడిన వారు నాకంటే సీనియర్లు కాదు' అని నెహ్రూ అసహనం వ్యక్తం చేశారు. ఇలా అయితే సభను నడపలేమని ట్రిపుల్ ఆర్ సైతం అసంతృప్తి వ్యక్తం చేశారు.

# బివిసిలో విపత్తులపై అవగాహన కార్యక్రమం

**అమలాపురం రూరల్ , నవంబర్ 15 ( ప్రభాతవార్త ) :**
విపత్తుల వలన సంభవించే అత్యవసర పరిస్థితులను ఎదుర్కోడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని విపత్తుల శాఖ ఇన్స్పెక్టర్ ఎన్. గోపాలకృష్ణ తెలిపారు. విపత్తులు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలపై శుక్రవారం అమలాపురం మండలం భట్లపాలెం బివిసి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన అవగాహనా కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా



ల్లో వరదలు, తుఫాన్లు, అగ్నిప్రమాధాలు, భూకంపాలు, గుండెపోటు సంభవించేటప్పుడు, పిడుగులు పడే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కొరకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వి.జి రామారావు,వైస్ ప్రిన్సిపాల్ ఎంసిఎస్ మదన్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జెక్కం కృష్ణారావు, వివిధ విభాగధిపతులు పాల్గొన్నారు.

# సమస్యలపై 104 ఉద్యోగుల వినతి

**కరప ,నవంబర్ 15 ( ప్రభాతవార్త ) :**
తమ సమస్యలు పరిష్కరించాలని 104 ఉద్యోగులు ఉప్పలంక సర్పంచ్ బొమ్మిడి నయోమికి శుక్రవారం వినతిపత్రం అందించారు. కాకినాడ జిల్లా 104 ప్రధాన కార్యదర్శి ఎం.త్రిమూర్తులు మాట్లాడారు. 104 వైద్య సేవలను పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ ద్వారా వైద్య సేవలు అందించాలని, 3 నెలల వేతన బకాయిలు చెల్లించాలని, 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కేవలం రూ.50 వేల ఖర్చుతో నిర్వహించి ప్రజా ధనం వథా కాకుండా చూడాలని కోరారు

# తెలుగు సాహిత్యాన్ని వారసత్వ సంపదగా అందించాలి



**అమలాపురం , నవంబర్ 15, ( ప్రభాతవార్త ) :**
మాతృభాష అమృతతుల్యమని, బాల్యం నుండి పిల్లలకు మాతృ భాషపట్ల ఆసక్తిని,అభిరుచిని కలిగించాల్సిన బాధ్యత తల్లి దండ్రులపైన,ఉపాధ్యాయులపైన ఉందని మహారాష్ట్రలోని పర్భిని ఆకాశవాణి కేంద్రం ఇంజినీర్ ఆర్ వి ఎస్ ఎస్ శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఎస్. కె .బి .ఆర్ కళాశాల తెలుగు విభాగంఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సాహితీ సదస్సుకు ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం నుండి అమ్మ భాషను,అమ్మ భాష లో ఉన్న వివిధ సాహితీ ప్రక్రియల ను అభ్యసిస్తే,పరిపూర్ణ వ్యక్తిత్వం కలుగుతుందని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ నూకల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇతర భాషల్లో ప్రావీణ్యం పొందాలంటే మాతృ భాషను పరిపూర్ణంగా అభ్యసించా లని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సాహిత్య పురస్కార గ్రహీత తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఎస్. ఆర్. ఎస్ కొల్లూరి మాట్లాడు తూ మాతృమూర్తి,మాతృభాష సర్వదా ప్రాతః స్మరణీయాలని అన్నారు. మాతృభాషలో ఉండే కవిత్వం ,కథలు, వ్యాసాలు మొదలైన సాహితీ ప్రక్రియలను బాల్యం నుండి పిల్లలకు నేర్పితే పరిపూర్ణమైన మానవులుగా తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకు లు పెమ్మరాజు గోపాల్,డాక్టర్ కె.టి.పద్మజ ,అమ్మ భాష అమృత తుల్యమని ప్రసంగించారు. ముఖ్య అతిథి శ్రీనివాస్ని కళాశాల ప్రిన్సిపాల్,తెలుగు అధ్యాపకులు ఘనంగా సత్కరించారు.

# సబ్ జూనియర్ సెపక్ తక్రా పోటీలు

**దేవరపల్లి , నవంబర్ 15 ( ప్రభాతవార్త ) :**
దేవరపల్లి అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తూర్పు గోదావరి జిల్లా సబ్ జూనియర్ సెపక్ తక్రా బాలుర ,బాలికల సెలక్షన్ జరిగాయి,సుమారు 50 మంది బాల,బాలికలు పాల్గొన్నారు. ఈ పోటీలలో .ఎంపికైన వారు ఈ నెల 26,27 వ తేదీలలో కర్నూల్



జిల్లా నందికొట్కూరు లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు తెలిపారు.

# అన్నవరం గిరి ప్రదక్షిణలో టిఫిన్స్ వాటర్ బాటిల్స్ పంపిణీ

## భారతీయ ధర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర చౌదరి

**గండేపల్లి , నవంబర్ 15 ( ప్రభాతవార్త ) :**
అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం నిర్వహిస్తున్న రత్నగిరి ప్రదక్షణ కార్యక్రమం శుక్రవారం తెల్లవారు జాము నుండి కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షులు, జగ్గంపేట రుచి హెూటల్స్ అధినేత పాలచర్ల



నాగేంద్ర చౌదరి ఆటోలు వ్యాన్ల లలో టిఫిన్స్,కూల్ డ్రింక్స్, మంచినీళ్ల బాటిల్స్ అన్నవరం తరలించి అక్కడ భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు టీటీడీ పాలకమండలి సభ్యులు,జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్ఫూర్తితో రత్నగిరి ప్రదక్షిణ కార్యక్రమం పాల్గొన్న భక్తులకు టిఫిన్స్, మంచినీళు ,, కూల్ డ్రింక్స్ అందిస్తున్నామని ఈ కార్యక్రమంలో మా మిత్ర బృందం సహాయ సహకారాలు అందించారని ఆ సత్య దేవుడి దివ్య ఆశీస్సులు తో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముచ్చుపల్లి వీర్రాజు, కురుమల్లి శ్రీను, రెడ్డి సాయి, ప్రసాద్, బాబి, భారతీయ ధర్మ పరిషత్ సేవకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదిత్య లో శ్రీ సహస్ర చండీ యాగం

## కార్తీక పౌర్ణమి సందర్భంగా పోటెత్తిన భక్తులు



**గండేపల్లి , నవంబర్ 15 ( ప్రభాతవార్త ) :**
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో "శ్రీ సహస్ర చండీ యాగం" నాల్గవ రోజు విశేష పూజ తో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కార్తీక మాసం అందునా కార్తిక పౌర్ణమి పర్వదినం సందర్భంగా సరస్వతి అమ్మవారికి విశేష అభిషేకం , సువాసినులచే పూజలు,బాల పూజ (బాలాత్రిపుర సుందరీ దేవి). చతుర్వేద పారాయణ పురస్సర ,రుద్రాభిషేకం, చండీ హెూమం,చండీ పారాయణ,నీరాజనం మంత్రపుష్పం సూర్య నమస్కారాలు తదితర కార్యక్రమాల తో ఆదిత్య ప్రాంగణం వేద ఘోషతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, భక్తులు పాల్గొని అమ్మ దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక అతిథులు, ఆదిత్య కుటుంబ సభ్యులు బంధు మిత్రులు, ఉపాధ్యా య,ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. సాయంత్రం జ్యోతిర్లింగార్చనలో విద్యార్థులు అందరూ వచ్చి ఒక్కొక్క జ్యోతిని వెలిగించారు. నీరాజనం మంత్రపుష్పం ప్రసాద వితరణ చేశారు.



# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఆయ్

**రాజమహేంద్రవరం , నవంబర్ 15 ( ప్రభాతవార్త ) :**
తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ ఆదివారం టాలీవుడ్ యంగ్ హీరో నార్నె నితిన్ ప్రధాన పాత్రలో నటించిన ఆయ్ సినిమాని ఈ వారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందించేందుకు సిద్ధమైందని తెలిపారు. థియేటర్లో సూపర్హిట్గా నిలిచిన ఈ సినిమా బుల్లితెర ప్రేక్షకులను అలరించేందకు వచ్చేస్తోందని రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ ఆయ్ నవంబర్ 17, ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు జీ తెలుగులో ప్రసారమవు తుం దన్నారు. ఈ సినిమా కథ గోదావరి నదిలోని పసలపుడిలంక నేపథ్యంలో సాగుతుందని కార్తీక్(నార్నే నితిన్), సుబ్బు(కసిరెడ్డి రాజ్కుమార్), హరి( అంకిత్ కొయ్య) కార్తీక్ పల్లవి(నయని సారిక) నటించిన అంజి కె మణిపుత్ర దర్శకత్వంలో రూపొందిన ఆయ్ సినిమా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్గా రిలీజై ప్రేక్షకులను బాగా ఆకట్టుకుందని ఆకట్టుకునే లవ్ ట్రాక్తో పాటు కడుపుబ్బా నవ్వించే కామెడీ పంచులతో ఆద్యంతం అలరించి, ఆసక్తికరమైన కథాంశం, ఊహించని ట్విస్ట్ లతో ప్రేక్షకులను మెప్పించిదన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# భోళాశంకరునికి రుద్రాభిషేకాలు:దేవేరికి పసిడి పుష్పాల అభిషేకం

**శ్రీకాళహస్తి,నవంబర్ 15 ప్రభాతవార** కార్తీక మాసం అంటే శివాలయాల్లో భక్తుల సందడే సందడి.ముఖ్యంగా పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయం దీపాల కాంతితోనూ, పూజలు, అభిషేకాలతో కళ కళ లాడింది. ఇటగా బాపిరెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత మహిళా మనోభావాలకు సంబంధించిన పూజా కార్యక్రమాలు మొదటిది. దాంతో ఆయన ఉదయం నుంచి ఆలయంలోనే పర్యవేక్షిస్తూ వచ్చిన మహిళా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బందిన పరుగులు తీయించారు.ఇక ఆయన ఆలయ పరిసరాల్లో పరిస్థితిని అధ్యయనం చేసారు.

స్వామికి అభిషేకాలు: అమ్మవారికి బంగారు అలంకారాలు:

భోళాశంకరుడు విభూదీశుడు.ఆయనకు పాములు,కపాలాలే అలంకారాలు. కానీ పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తిలో దేవతలే కాదు ఆలయమంతా బంగారు మయమే.ముఖ్యంగా 2016-2018లో ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా పోతుగుంట గురవయ్యానాయుడు సారధ్యంలో దాతలు ముందుకు వచ్చి ఉత్సవ వాహనాలను బంగారువి తయారు చేయించారు.ఆలయంలోని రాతి స్థంభాలకు బంగారు మయం చేసారు. ధ్వజస్థంభాన్ని బంగారు తాపటం చేయించారు. అలాగే 'పరమేశ్వరుని సతి పార్వతి దేవికి' ప్రతి శుక్రవారం బంగారుపుష్పాలతో అభిషేకించటమే కాకుండా, బంగారు చీరతో అలంకరించటం ఆనవాయితిగా వస్తుంది.

నిత్యోత్సవం కమనీయం:

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి.ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు,అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు.ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. శుక్రవారం కార్తీక మాసం కాబట్టి స్థానిక, చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. సాధారణంగానే శుక్రవారం అమ్మవారిని దర్శించుకొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది.ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది.

ఎనలేని మధురానుభూతి:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

# రామకుప్పంలో మాజీ సర్పంచ్ కుటుంబం కిడ్నాప్ కలకలం!

**రామకుప్పం, నవంబర్ 15 ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం బళ్ల పంచాయతీ పెద్ద కురబలపల్లిలో మాజీ సర్పంచ్ కుటుంబం కిడ్నాప్ సంఘటన కలకలం రేకెత్తించింది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. పెద్దకురబలపల్లికి చెందిన మాజీ సర్పంచ్ మాధవి గోవిందప్ప కుటుంబీకులను గురువారం రాత్రి 1.30గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు తొమ్మిది మంది మూడు వాహనాల్లో వచ్చి గోవిందప్ప ఇంటి తలుపులు తీయమని అతనిఅతనిపై గన్ చూపి తాము ఐటి అధికారులమని బెదిరించారు. మీకు ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని పేర్కొన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో గోవిందప్ప తండ్రి సిద్ధప్ప, తల్లి గంగమ్మ, పెద్దమ్మ అయిన సుబ్బమ్మ, భార్య మాధవి, కుమారుడు పునీత్ కుమార్, సోదరుడి కుమారుడు సోమశేఖర్‌లను అరిస్తే చంపేస్తామంటూ బెదిరించి వారిని మూడు వాహనాల్లో ఎక్కించుకుని రామకుప్పం వైపు వచ్చారు. మార్గమధ్యంలో బందార్లపల్లి క్రాస్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేసి వాహనాలు ఆపారు. పోలీసులు ఎవరు ఎక్కడనుంచి వచ్చారు అని ప్రశ్నిస్తున్న సమయంలో కిడ్నాపర్లు కొందరు ఓ కారులో పరారయ్యారు. జరిగిన విషయాన్ని పోలీసులు ఎస్పైకు తెలియజేయడంతో ఎస్పై అక్కడకు చేరుకుని గోవిందప్ప కుటుంబీకుల్ని కార్లలో నుంచి దింపుతుండగా కార్లు రోడ్డు పక్కన పెట్టాలని ఎస్పై సూచించడంతో మిగతా కిడ్నాపర్లు ఇదే అదునుగా భావించి కార్లలో ఉడాయించారని సమాచారం. కాగా గోవిందప్ప సోదరుడు జయరాముడు బెంగళూరులో తమ వద్ద కోట్ల రూపాయల నిధులు ఉన్నాయని పేర్కొన్నాడని ఈ నేపథ్యంలో గోవిందప్ప కుటుంబీకుల్ని కిడ్నాప్‌కు యత్నించారని స్థానికులు అనుమానిస్తున్నారు. రామకుప్పం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్రంలో అల్లెగ్రో పరిశోధన కేంద్రం ఏర్పాటు

### ప్రభుత్వం ఒప్పందం.. 500 మందికి ఉద్యోగావకాశాలు: మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** ఆటోమోటివ్, విద్యుత్తు వాహనాల తయారీలో ఉపయోగించే మ్యాగ్నెటిక్, సెన్సర్లు, చిప్‌ల తయారీలో దిగ్గజ సంస్థ అల్లెగ్రో మైక్రోసిస్టమ్స్ హైదరాబాద్‌లో పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డి) విభాగాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శుక్రవారం నాడు అల్లెగ్రో కంపెనీ ప్రతినిధులతో ఒప్పందం అనంతరం సచివాలయంలో మీడియా సమావేశంలో ప్రసంగించారు. ఈ సంస్థ పరిశోధన కేంద్రం ఏర్పాటు వల్ల 500 మంది ప్రతిభావంతులకు ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. తెలంగాణాలో ఉన్న పారిశ్రామిక అనుకూల వాతావరణానికి సంతృప్తి చెందిన తర్వాత హైదరాబాద్‌ను ఎంచుకున్నట్టు అల్లెగ్రో యాజమాన్యం తెలపడం హర్షదాయకమని శ్రీధర్ బాబు అన్నారు. అభివృద్ధి, పరిశోధన కేంద్రం ఏర్పాటులో ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. అల్లెగ్రో రాకతో రాష్ట్టంలో సెమీకండక్టర్ చిప్‌ల తయారీ పరిశ్రమకు ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. విద్యుత్తు వాహనాల సిగ్నల్ డిజైన్, వెరిఫికేషన్, వ్యాలిడేషన్‌తో పాటు రోబోటిక్ ఆటోమేషన్‌లో కూడా అల్లెగ్రా చిప్‌లను రూపొందిస్తుందని వెల్లడించారు. బిఎండబ్ల్యు విద్యుత్తు కార్ల తయారీ సంస్థతో పాటు ఇవి రంగంలో బ్యాటరీల నిర్వహణ, పవర్ చిప్‌ల తయారీలో ఈ సంస్థ అగ్రగామిగా ఉందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లెగ్రో మైక్రోసిస్టమ్స్ సిఇఓ వినిత్ నర్గోల్వాలా, సీనియర్ విపి సుమన్ నారాయణ్, మరో సీనియర్ విపి మ్యాక్స్ గ్లోవర్ లు పాల్గొన్నారు.

## సియోల్‌లో హాన్ నదిని సందర్శించిన శాసనసభా బృందం

### హాన్ నదికి, మూసీ నదికి పరిస్థితులు ఒకే విధం: స్పీకర్ ప్రసాద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 15:** సౌత్ కొరియా దేశ పర్యటనలో భాగంగా శుక్రవారం సియోల్ నగరం లోని హన్, చియాంగీచాన్ నదులను తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ గారు, లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహాచార్యులు సందర్శించారు.సియోల్ నగరం మధ్య నుండి ప్రవహించే హన్ నది గతంలో మురికిగా కాలుష్యంతో ఉండేదని ఇరవై సంవత్సరాల క్రితం ప్రభుత్వం నదిని శుద్ధి చేసి పరిసరాలను సుందరంగా తీర్చిదిద్ది, మౌలిక వసతులు కల్పించడంతో పర్యాటక ప్రదేశంగా మారిందని స్థానిక అధికా రులు శాసన సభా బృందానికి వివరించారు. సియోల్ లోని హాన్ నదికి హైదరాబాద్ లోని మూసి నదికి పరిస్థితులు ఒకే విదంగా ఉన్నాయని స్పీకర్ ప్రసాద్ కుమార్ అభిప్రాయపడ్డారు. సౌత్ కొరియా దేశ పర్యటనలో భాగంగా శుక్రవారం భారత దేశ రాయబారి అమిత్ కుమార్‌ను తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహాచార్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా రాయబారి అమిత్ కుమార్ తెలంగాణ శాసన బృందంతో మాట్లాడుతూ తాను రెండు సార్లు హైదరాబాద్ సందర్శించానని, హైదరాబాద్ నగరం పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం అని అన్నారు

## కెజిబివి మహిళా ఉపాధ్యాయుల సర్వీస్‌ను రెగ్యులర్ చేయాలి

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్టంలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల(కేజీబీవీ)ల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయుల సర్వీస్‌ను రెగ్యులర్ చేయాలని, వారికి మినిమమ్ టైం స్కేల్‌ను అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశించాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) విజ్ఞప్తి చేసింది. స్కూల్ అసిస్టెంట్(ఎస్‌ఏ) పదోన్నతులకి టెట్ మినహాయింపు విషయంలో తగు చర్యలు తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంత్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్‌లు కేంద్ర మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు.

# ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఎంఎల్‌ఏ జ్యోతుల నెహ్రూ .ఉపసభాపతి రఘురామ మధ్య ఉత్కంఠతతో కూడిన సంభాషణ

## - బడ్జెట్‌పై చర్చలో పాల్గొన్న మంత్రి అనగాని,ఎంఎల్‌ఏలు సోమిరెడ్డి,విష్ణుకుమార్‌రాజు




**విజయవాడ,.నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్‌పై చర్చ సందర్భంలో టీడీపీ ఎంఎల్‌ఏ జ్యోతుల నెహ్రు .ఉపసభాపతి రఘురామ మధ్య ఉత్కంఠతతో కూడిన సంభాషణ చోటు చేసుకుంది.ఇది స్వల్ప వివాదంగా చోటుచేసుకున్నా సరసోక్తులతో ముగిసింది.బడ్జెట్‌లో అంశాలవారి సంభాషణ జరుగుతున్నప్పుడు స్పీకరు అయ్యన్న పాత్రుడు స్వల్పవిరామం తీసుకున్నారు.ఆయన స్థానంలో వచ్చిన డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు చర్చలో మొదట విష్ణుకుమార్ రాజుకు అవకాశం కల్పించి,10 నిమిషాల్లో విషయం చెప్పమన్నారు.దానికి ఆయన మీది నాది 47 ఏళ్ళ అనుబంధం మహాప్రభూ కాస్తగడువివ్వమన్నారు.అయితే అంతకు ముందే రఘురామ విష్ణును నిన్న చర్చకు ఎక్కువ గడువు అడిగారు కదా.ఈ రోజు టైమ్ తీసుకొండి అంటే 10 నిమిషాలన్నారు. అంతకు మించి తీసుకుంటే కాస్ట్ ఫీలింగ్ అంటారంటూ నవ్వారు.ఇక విష్ణుకుమార్ రాజు దాదాపు 23 నిమిషాలు మాట్లాడారు.రఘురామ బెల్లును ఆయన లెక్క చేయలేదు.ఈ క్రమంలో అతికష్టంపై ఆయనకు నచ్చచెప్పారు.ఈ క్రమంలో జ్యోతుల నెహ్రూకు అయిదు నిమిషాలు మాట్లాడాలని రఘురామ కోరడంతో ఆయన బగ్గుమన్నారు.విష్ణుకుమార్ రాజు అంత గడువు ఇచ్చి నన్ను అయిదు నిమిషాలు మాట్లాడలాంటే కుదరదన్నారు. జ్యోతుల నెహ్రూ ప్రసంగిస్తుండగా కలగజేసుకున్న రఘురామ..'నెహ్రూ గారు సభ్యులు చాలా అసహనంగా ఉన్నారు. అర్థం చేసుకోవాలి. ముగించండ్డి అని అన్నారు. సారీ... సారీ... కూర్చోమంటే కూర్చుంటా అని నెహ్రూ సమాధానం ఇచ్చారు. అయితే కూర్చోమని తాను అనడం లేదని, ప్రసంగాన్ని ముగించాలని మాత్రమే అంటున్నానని రఘురామ అన్నారు. ప్రతిస్పందించిన నెహ్రూ... తనను ప్రతిపక్షంగా చూడకండి అని అన్నారు.

'నేను మాట్లాడడం మొదలుపెట్టి మూడు నిమిషాలు కూడా కాలేదు. అడ్డొస్తుంటే ఎలా! అధ్యక్షా మీతో వాదన నాకొద్దు. కూర్చోమంటే కూర్చుంటాను. నాకు ఇబ్బందేమీ లేదు. ఎందుకంటే ముందు మాట్లాడినవారెవరూ నా కంటే సీనియర్లు కాదు. వారికి ఇచ్చిన సమయం నాకు కూడా ఇవ్వాల్సిన బాధ్యత ఈ సభపై ఉంది. మీరు ఇస్తానంటే ఓకే. లేదంటే నేను కూర్చుంటాను. సభకు కూడా రావొద్దంటే మానేస్తాన్న అని అన్నారు. స్పందించిన రఘురామ... 'సార్... మీరు మాట్లాడడం మొదలుపెట్టి గడియారంలో 12 నిమిషాలు అయ్యింది. ఫినిష్ చేయమని అంటున్నాను అంత్తే అని అన్నారు. అయితే పదికి పదిసార్లు తనను అడ్డుకోవడం చూస్తుంటే తనను ప్రతిపక్షంగా భావిస్తున్నట్టుగా ఉందని, అది సరికాదని నెహ్రూ తి రి గి బదులిచ్చారు.ఆయనకు ముకుళిత హస్తాలతో [illegible] ఆపాలని,ఆయనంటే గౌరవమన్నారు.జ్యోతుల తాను మాట్లాడినంత సేపు మాట్లాడారు.ఈ దశలో రెడ్డప్పగారి మాధవి కడప ప్రాంతానికి మంచినీటి సమస్యపై మాట్లాడారు.బడ్జెట్‌పై చర్చ కొనసాగింది. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ హయాంలో ఫ్రీహోల్డ్ పేరుతో సాగించిన భూదురాక్రమణలపై దర్యాప్తు జరిపిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అసెంబ్లీలో స్పష్టం చేశారు. అది సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలా? సభా సంఘం వేయాలా? అనేది పరిశీలిస్తున్నామని చెప్పారు. విశాఖతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ అక్రమాలు జరిగాయన్నారు. 6 లక్షల ఎకరాలకు పైగా భూముల అక్రమాలు జరిగినట్టుగా గుర్తించామని మంత్రి తెలిపారు. అలాగే అసైన్డ్ భూములకు సంబంధించిన 25 వేల ఎకరాల మేర రిజిస్ట్రేషన్ జరిగినట్టుగా గుర్తించామన్నారు. ప్రస్తుతం ఫ్రీ హోల్డ్ భూములకు రిజిస్ట్రేషన్లను నిలుపుదల చేసినట్టు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో భూ అక్రమాలపై విచారణ చేయించాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు కూడా మంత్రికి సూచనలు చేశారు. జాప్యం లేకుండా విచారణ జరిపించాలని కోరారు. ఫ్రీహోల్డ్‌తోపాటు జగనన్న ఇళ్ల పట్టాలకు భూ సమీకరణ ముసుగులో కోట్ల విలువైన భూములను వైఎస్సార్సీపీ నేతలు కుట్రపూరితంగా కొల్లగొట్టారని టీడీపీ, జనసేన సభ్యులు ఆరోపించారు. మరోవైపు విశాఖలో జరిగిన భూ అక్రమాలపై విచారణ చేయించాలని మాజీ మంత్రి, టీడీపీ సభ్యుడు బండారు సత్యనారాయణ మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ అసెంబ్లీలోబడ్జెట్‌పై చర్చ కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చట్టంలో ఇంట్లో ఆరు మద్యం బాటిళ్లు మాత్రమే పెట్టుకోవడానికి అనుమతి ఉందని.. గత ప్రభుత్వ హయాంలో ఒక్క బాటిల్ ఎక్కవ ఉన్నా జగన్ జైల్లో వేసేస్తాడని పెట్టుకోలేదన్నారు. మంచి మద్యం అక్కడా ఇక్కడా తెచ్చి ఇంట్లో ఆరు బాటిళ్ళు పెట్టుకొని మిగలినవి దాచిపెట్టమని ఫ్రెండ్స్‌కు ఇచ్చేవాళ్లమని.. అయితే వారు తమకు గిఫ్ట్‌గా ఇచ్చారనుకొని ఖాళీ చేసేసే వారన్నారు. ఇది చాలా పెద్ద సమస్య కాబట్టి బిజినెస్ హౌస్‌లకు అయినా ఈ కోటా పెంచాలని ఎక్సైజ్, హోంశాఖా మంత్రులను కొరుతున్నానన్నారు.'ఈ విషయం సభలో చెప్పొద్దు బాగోదు అని మా వాళ్లు అన్నారు. అయితే ఇది చాలా ముఖ్యమైనది ఇబ్బంది పడే విషయం అందుకే చెప్పేశ్తా అని అన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్లు నుంచి వచ్చే ఆదాయం రూ.4000 కోట్లు పెంచి చూపించారు అది ఎలా వస్తుందని ప్రశ్నించారు. రూ.25,595 కోట్లు ఎక్సైజ్ ద్వారా వస్తుందని మంత్రి కూడా చెప్పారన్నారు. అయితే గత ప్రభుత్వనికి కూడా ఇంత వచ్చి ఉంటుందనే అనుమానం ఉందన్నారు. అంటే కనీసం రూ.10 వేల కోట్లు ప్రతి ఏడు వాళ్లు కొట్టేశారని మండిపడ్డారు. తమ లెక్కల ప్రకారం లిక్కర్‌లోనే వైసీపీ రూ.30 వేల కోట్లు కొట్టేసిందని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఆరోపించారు. జగన్ అసెంబ్లీకి రాకుండా ఇంట్లో కూర్చొంటాను అంటే కుదరదని సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ప్రజలు ఎన్నుకున్న 11 మంది అసెంబ్లీకి రాకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక విద్యార్థి పరీక్షలకు గైర్హాజరైతే ఆయన్ను పాస్ చేస్తారా? అని ప్రశ్నించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద శాసనాలు చేయాలని ఆయా నియోజకవర్గాల ప్రజలు పంపించారని తెలిపారు. అంతేగాని ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని అసెంబ్లీకి రాకుండా ప్రజాప్రతినిధులు ఇంట్లో అలిగి కూర్చుంటారా? అని మండిపడ్డారు. బడ్జెట్ చర్చలో భాగంగా శాసనసభలో ఎమ్మెల్యే సోమిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలు ఇంట్లో జరిగినవి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా ధనం ఖర్చు చేసి ఎన్నికలు నిర్వహించి చట్ట సభకు పంపించిందని గుర్తుచేశారు. అసెంబ్లీ అంటే గౌరవం లేకుండా రానంటే చట్టప్రకారం తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవాలని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి డిమాండ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అంటూ చెప్పుకొచ్చిన జగన్ వారిని నిండా ముంచారని సోమిరెడ్డి వ్యాఖ్యానించారు. వారికి కట్టిన ఇళ్లు అన్నీ పెచ్చులు ఊడుతున్నాయని ఆక్షేపించారు. జగన్ ప్రభుత్వ హయాంలో దారుణమైన దోపిడీ జరిగిందని అన్నారు. రీ సర్వే గురించి ఎవరు అడిగారని, తాత ముత్తాతలు ఇచ్చిన ఆస్తులపై ఆయన బొమ్మ వేసుకోవడం ఏమిటని సోమిరెడ్డి మండిపడ్డారు.

# మడ్‌పోర్ట్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఏర్పాట్లు

### మంత్రి పొన్నం ప్రభాకర్

### రక్షణ శాఖ స్థలాలకు సర్కారు రూ.303 కోట్లు నిధులు



కంటోన్మెంట్ మడ్‌పోర్ట్ హాకీ ప్లేగ్రౌండ్‌ను సందర్శించి మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే శ్రీగణేష్, సిఇఒ మధుకర్ నాయక్ తదితరులు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), నవంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్టంలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అందుకు మడ్‌పోర్ట్ దోబిఘాట్ హాకీ ప్లేగ్రౌండ్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నామని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం కంటోన్మెంట్ 3వ వార్డులోని హాకీ ప్లేగ్రౌండ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాటా్లడుతూ రాష్ట్టంలో క్రీడల అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కంటో న్మెంట్‌లో అంతర్జాతీయ క్రీడాకారులు ఉన్నందువల్ల క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను నిర్మించ తలపెట్టనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా రోడ్ల విస్తరణలో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ స్థలాలకు బదులుగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి 303.62 కోట్లు చెల్లించేందుకు నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ నిధులను కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి వినియోగించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించిందన్నారు. కంటో న్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి గతంలో ఈ ప్రాంత ఎంపీగా ఉన్నందు వల్ల కంటోన్మెంట్ సమస్యలు, వాటి పరిష్కారంపై పూర్తి అవగాహన ఉందన్నారు. అందు వల్ల కంటోన్మెంట్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, హెల్త్ సూపరిండెంట్ ఎం.దేవేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సంకి రవిందర్, సి. సంతోష్ యాదవ్, అల్లాడి గౌరి శంకర్, నందికంటి రవి, రమేశ్, సదానంద్ గౌడ్, సురవి శ్యాంసుందర్ రెడ్డి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ రహదారిపై ఘోర రోడ్డుప్రమాదం

### ఇద్దరి దుర్మరణం.. ఒకరి పరిస్థితి విషమం

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులోని రాజీవ్ రహదారి పై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం లో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి కరీంనగర్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు.. కాగా ఈ ప్రమాదం లో మరో కూలికి కూడా తీవ్ర గాయాలైనట్లు సమాచారం...స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు శుక్రవారం రాత్రి కొత్తపల్లి శివారులోకి రాగానే రోడ్డు పై నడుచుకుంటూ వెళ్తున్న బీహార్ కు చెందిన ముగ్గురు వ్యక్తులను ఢీ కొని పక్కనే ఉన్న కల్వర్ట్ ను ఢీ కొట్టింది.. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు సికిందర్ ముండల్, ధీరజ్ లు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరి తలకు తీవ్ర గాయ్యాలయ్యాయి. ఆ వ్యక్తిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు...అతని పరిస్థితి విషమంగానే ఉన్నట్లు సమాచారం.. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న బెజ్జంకి మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి తలకు తీవ్ర గాయాలు కాగా ఆయన కరీంనగర్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.గాయ పడ్డ మరో కూలీని చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించిన పోలీసులు సంఘటనా స్థలంలో కారును రోడ్డుపై నుంచి తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు.తిమ్మాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అక్రమ కట్టడాల నిర్మూలనకు బిల్డింగ్ ట్రిబ్యునల్ అవసరం

### సిఎం రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్టంలో అడ్డుఅదుపు లేకుండా పెరిగిపోతున్న అక్రమ కట్టడాల నిర్మూలనకు వెంటనే ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి సిఎం రేవంత్ రెడ్డికి ఈ మేరకు శుక్రవారం లేఖ రాశారు. రాష్ట్టంలో అక్రమ కట్టడాలను ఆపడానికి, దీనికి సంబంధించి వున్న కేసుల విచారణకు 2016లో మున్సిపల్ బిల్డింగ్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేశారని, రాష్ట్ర స్థాయితో పాటు జి ల్లాల స్థాయిలో ఏర్పాటైన ఈ ట్రిబ్యునల్‌లో జిల్లా జడ్జి ఛైర్ పర్సన్‌గా టౌన్ ప్లానింగ్ డైరక్టర్ సభ్యుడుగా వుంటూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు తీసుకునేవిధంగా ఏర్పాట్లు జరిగాయని ఆయన తెలిపారు. అయితే ఇప్పటి వరకు ఛైర్‌పర్సన్‌తో పాటు ఇతర సభ్యులను నియమించక పోవడంతో ట్రిబ్యునల్ ఆరేళ్లుగా కాగితాలకే పరిమితమయ్యిందని ఆయన వెల్లడించారు. దీనిపై 2019లో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ హైకోర్టులో పిల్ వేయగా దీనిపై హైకోర్టు తీవ్రంగా స్ప ందించడంతో నాలుగు వారాల్లో ఈ నియామకం చేస్తామని సర్కారు అప్పట్లో హామీ ఇచ్చిందని పద్మనాభ రెడ్డి తెలిపారు. ఇదే సమయంలో ట్రిబ్యునల్ ఏర్పాటుకుగా నూ హైకోర్టు ముగ్గురు విశ్రాంత జడ్జిల పేర్లు సూచించినా ప్రభుత్వం ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఆయన వాపోయారు. అక్రమ కట్టడాల అడ్డుకట్టకు సర్కారు ఇ టీవల హైడ్రాను ఏర్పాటు చేసిందని, దీనివల్ల రాజకీయంగా దుమారం రేగుతోందని ఆయన తెలిపారు. 2016లోనే ప్రభుత్వం ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసివుంటే నేడు రాష్ట్టంలో అక్రమ కట్టడాల సమస్య ఈ స్థాయికి వచ్చి వుండేది కాదని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో వెంటనే బిల్డింగ్ ట్రిబ్యునల్‌ను, సాంకేతిక సభ్యులతో పాటు ఇతర సిబ్బందిని వెంట నే సర్కారు నియమించి, ఇది సవ్యంగా పనిచేసేలా చూడాలని పద్మనాభ రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు.

# కట్టింగ్ ఎడ్జ్‌సేఫ్టీ సాంకేతికతతో కొత్త డిజైర్ సెడాన్

### బేగంపేట వరుణ్ షోరూంలో వినియోగదారుడికి సెడాన్ డెలివరీ




**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమి టెడ్ డీలరు షోరూంలో భారతదేశపు ప్రముఖ మారుతీ సుజుకి రూపొందించిన ఆరు ఏయిర్ బ్యాగుల భద్రతతో కూడిన అత్యంత అధునాతన 'ది ఆల్ న్యూ డిజైర్' మొదటి కారును ఆవిష్కరించి, వినియోగదారులకు విడుదల చేసింది. బేగంపేట షోరూమ్‌లో గురువారం ముఖ్యఅతిథిగా ఎస్‌బిఐ (ఎల్‌హెచ్‌ఓ కోటి) డిజిఎం కస్తూరివినోద్ సమక్షంలో 'ది ఆల్ న్యూ డిజైర్'ని ఆవిష్కరించారు. డిజైర్ ధర రూ. 6.79 లక్షల నుంచి మొదలవుతుంది. ఈ కార్యక్రమంలో వరుణ్ మోటార్స్ జిఎం కృష్ణ కుమార్క్కే, డిజిఎం రామ్‌కుమార్, సుమంత్ ఎస్ఎం ఇతర వరుణ్ మోటా ర్స్ సిబ్బంది పాల్గొన్నారు. ఆల్‌న్యూ డిజైర్‌ను పరిచయం చేస్తూ, డిజైన్, ఖరీదైన ఇంటీరియర్స్‌తో డిజైర్ ఆధునిక ఆకాంక్షలకు అనుగుణంగా ఉంది. అధునాతన జెడ్ సిరీస్ ఇంజన్ ఉండటంతో ఇందనం గరిష్ట వినియోగం చేయడమే కాకుండా వాతావరణ కాలుష్యం, ఆర్థికభారం కూడా తగ్గిస్తుంది. ప్రోగ్రెస్సివ్ డిజైన్ కలిగిన న్యూడిజైర్ స్పష్టమైన రహదారి ఉనికిని తెలియజేస్తుంది. సొగసైన సిల్హౌట్ దాని విజువల్ అప్పీల్‌ని పెంచడమే కాకుండా విశేషమైన ఏరో డైనమిక్ ఎఫిషియన్సీకి దోహద పడుతుంది. డిజైర్‌లో లభించే మరో సెగ్మెంట్ మొదటి ఫీచర్ 360 హెచ్‌డివ్యూ కెమెరా ఉంది. రియల్‌టైమ్ వెహి కల్ ట్రాకింగ్, రిమోట్ ఫంక్షనాలిటీని అంది స్తుంది. డిజైర్ మెరుగైన భద్రత, అదనపు సౌల భ్యం కోసం టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్ ని కూడా అందిస్తుంది. సెగ్మెంట్‌లీడింగ్ 22.86 సె.మి (9") స్మార్ట్‌ప్లే ప్రో+ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ అతుకులు లేని కనెక్టివిటీని అందిస్తోంది. అదనంగా ఇందులో క్రూయిస్ కంట్రోల్, యుఎస్‌బి ఫాస్ట్‌ఛార్జర్, 10.66సె.మి (4.2") కలర్డ్ ఎంఐడి, వెనుక ఎసి వెంట్స్, రియర్ ఆర్మ్‌రెస్ట్, ఆటోమేటిక్ ఎయిర్ కండిషనింగ్, కీలెస్ ఎంట్రీ ఉన్నాయి.

# వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు ముస్లిం సమాజానికి వ్యతిరేకం కాదు

### చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు ముస్లిం సమాజానికి వ్యతిరేకం కాదని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజాస్వామ్య దేశంలో అత్యుత్తమైన వ్యవస్థ సుప్రింకోర్టు అని, ఎవరైనా సుప్రింకోర్టు ఆదేశాలు పాటించాల్సిందేనని అన్నారు. మన దేశంలో కొంతమంది నాయకులు చేతిలో రాజ్యాంగం పుస్తకం పట్టుకొని మరీ ప్రజలను మోసం చేస్తున్నారంటూ మండిపడ్డారు.

నాడు కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేకంగా, సెక్యులర్ స్ఫూర్తికి వ్యతిరేకంగా 1995 వక్ఫ్ చట్టం ట్రిబ్యునల్‌ను తీసుకొచ్చిందన్నారు. సుప్రింకోర్టు కంటే మించి వక్ఫ్‌బోర్డుకు ఎక్కువ అధికారాలు ఇచ్చారన్నారు. 1995 వక్ఫ్‌చట్టంను అడ్డుపెట్టుకుని చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంలో ఈరోజుకు కూడా కొంతమంది ఔరంగజేబు మాదిరిగా దాడి చేసి భూములు ఆక్రమిస్తున్నారని అన్నారు.



## కులగణనకు సహకరించిన కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 15:** రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన కులగణనకు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత(ఎమ్మెల్సీ) మద్దతు పలికారు. కులగణన కోసం ఇంటికి వచ్చిన ప్రభుత్వం సిబ్బందికి సహకరించి వివరాలను అందించారు.

# 'ఎన్‌బికె109' టైటిల్, టీజర్ విడుదల

నందమూరి అభిమానులతోపాటు, తెలుగు సినీప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం ఎన్‌బికె109. హ్యాట్రిక్ విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న 109వ చిత్రమిది. తన నటవిశ్వరూపంతో ఐదుదశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తున్న బాలకృష్ణ, మరో అద్భుతమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం



వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖనిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. కేవలం ప్రకటనతోనే ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకొని, ఎన్‌బికె109 పై అంచనాలను రెట్టింపు చేశాయి. ఇక ఇప్పుడు అందరూ ఎంతగానో ఎదుచూస్తున్న ఈ చిత్ర టైటిల్ టీజర్ విడుదలైంది. కార్తీక పూర్ణిమ శుభ సందర్భంగా చిత్ర టైటిల్‌ని ప్రకటించడంతో పాటు, టీజర్‌ను విడుదల చేశారు నిర్మాతలు. ఈ సినిమాకి డాకు మహారాజ్ అనే శక్తివంతమైన టైటిల్‌ను పెట్టారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్‌లో ఎన్‌బికె109టీజర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు దర్శకుడు బాబీ కొల్లి, నిర్మాత సూర్యదేవర నాగవంశీ, సంగీత దర్శకుడు ఎస్.తమన్ హాజరయ్యారు. 96సెకన్ల నిడివితో రూపొందిన డాకుమహారాజ్ టీజర్, టైటిల్‌కి తగ్గట్టుగానే అద్భుతంగా ఉంది. ఈకథ రాజ్యం లేకుండా యుద్ధం చేసిన ఒక రాజుది, గండ్ర గొడ్డలి పట్టిన యమధర్మ రాజుది, మరణాన్ని వణికించిన మహారాజుది అంటూ డాకు మహారాజ్‌గా బాలకృష్ణను పరిచయం చేసిన తీరు అదిరిపోయింది. మునుపెన్నడూ చూడని సరికొత్త రూపంలో గుర్రంపై బాలకృష్ణ ఎంట్రీ ఇవ్వడం అభిమానులకు పూనకాలు తెప్పించేలా ఉంది. టీజర్‌లోని ప్రతి ఫ్రేమ్‌లో భారీ తనం కనిపిస్తుంది. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. తమన్ నేపథ్య సంగీతం టీజర్‌ని మరోస్థాయికి తీసుకెళ్లింది. మొత్తానికి టీజర్ చూస్తుంటే, బాలకృష్ణతో కలిసి దర్శకుడు బాబీ థియేటర్లలో ప్రేక్షకులను సరికొత్త అనుభూతిని అందించే భారీ యాక్షన్ ఎంటర్టైనర్‌ను అందించడబోతున్నారని అర్థమవుతోంది. టీజర్ విడుదల కార్యక్రమంలో దర్శకుడు బాబీ కొల్లి మాట్లాడుతూ, టీజర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. మీరు చూసిన టీజర్‌లో డూపులు లేవు, డూప్లికేట్‌లులేవు. బాలకృష్ణ అన్నీ నిజంగా చేశారు. గుర్రం ఎక్కింది ఆయనే, నడిపింది ఆయనే, యుద్ధానికి వచ్చేది కూడా ఆయనే. మీరు చూసినవన్నీ ఒరిజినల్ షాట్స్. తమన్ అద్భుతమైన సంగీతం అందించారు. నేనైనా, నాగవంశీ దీనిని ఎప్పుడూ సాధారణ సినిమాలా చూడలేదు. బాలయ్య సృష్టిస్తున్న రికార్డులను దృష్టిలో పెట్టుకొని, కేవలం మాస్‌లోనే కాకుండా అన్ని వర్గాలలో ఆయనకు ఉన్న ఆదరణను దృష్టిలో పెట్టుకొని, ఎప్పుడూ చూడని కొత్త బాలకృష్ణని చూపించాలని అనుకున్నామన్నారు.

# 'రాబిన్‌హుడ్' టీజర్ రిలీజ్

హీరో నితిన్, దర్శకుడు వెంకీ కుడుముల బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌లో యూనిక్ యాక్షన్, హీస్ట్‌కామెడీ రాబిన్‌హుడ్ ఇన్నోవేటివ్ ప్రోమోలతో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పోస్టర్లు, క్యారెక్టర్ ఇంట్రడక్షన్ గ్లింప్స్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. విడుదలకు సిద్ధమవుతున్న ఈ క్రేజీ హైబడ్జెట్‌మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. అడ్వెంచర్ అండ్ హైలీ ఎంటర్ టైనింగ్ టీజర్‌ను రిలీజ్ చేయడంతో మేకర్స్ రియల్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. టీజర్ పవర్ ఫుల్ వాయిస్‌ఓవర్‌తో ప్రారంభమైంది,



ఇది ఇంటెన్స్ నెరేటివ్‌కి టోన్‌ని సెట్ చేస్తుంది. నితిన్ హైఫై ఇళ్లను లక్ష్యంగా చేసుకుని, అడ్వంచరస్ దోపిడీలను చేసే మోడరన్ రాబిన్‌హుడ్‌గా పరిచయం అయ్యారు. అతనికి ప్రత్యేకమైన ఎజెండా లేదా నిర్దిష్ట కారణం ఏమీ లేదు, అతని ఏకైక మోటివేషన్ డబ్బు. ఇలాంటి సిట్యువేషన్స్‌లో అతను పవర్ ఫుల్ కుటుంబ నేపథ్యం శ్రీలీలని ఇష్టపడతాడు. ఇది ఇప్పటికే డేంజర్‌లో వున్న అతని లైఫ్‌ని మరింత కాంప్లికేట్ చేస్తుంది. వెంకీ కుడుముల ప్రతి ప్రమోషన్ మెటీరియల్‌లో నెరేటివ్‌లో తనదైన మార్క్ చూపిస్తున్నారు. ఈసారి, టీజర్ నితిన్ పాత్రపై మరింత ఇన్‌సైట్‌ని అందిస్తూ, మూవీ ప్రిమైజ్‌ని గ్లింప్స్‌గా అందిస్తుంది. వినోదం, యాక్షన్, బ్రెత్ టేకింగ్ మూమెంట్స్ బ్లెండ్‌తో దర్శకుడు ప్రేక్షకులను కట్టిపడేశాడు. నితిన్ రాబిన్‌హుడ్‌గా అదరగొట్టారు, డిఫరెంట్ లుక్‌లలో డైనమిక్ పెర్ఫార్మెన్స్ అందించాడు. ఒకసీన్ నిజమైన దేశభక్తుడు ఏజెంట్ రాబిన్‌హుడ్, మరో సీన్‌లో అరబ్ షేక్‌గా కనిపించి తీరు విశేషంగా అలరించింది. సినిమా రెండు విభిన్న కోణాలను, నితిన్ వెర్సటాలిటీని హైలైట్ చేస్తుంది. శ్రీలీల రిచ్ అండ్ ఆరోగేంట్ గర్ల్‌గా తన పాత్రలో అలరించింది. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్, షైన్ టామ్ చాకో పాత్రలను కూడా టీజర్ పరిచయం చేసింది. సాయి శ్రీరామ్ తన అద్భుతమైన కెమెరా పనితనంతో రిచ్‌నెస్ తీసుకొచ్చారు. జివి ప్రకాష్ కుమార్ తన అద్భుతమైన బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో భావోద్వేగాల ఎలివేట్ చేశాడు. మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్‌లో వున్నాయి. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రానికి నిర్మాతలు. కోటి ఎడిటర్, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా విడుదల కానున్న సినిమాపై ఈ టీజర్ అంచనాలను పెంచింది. తారాగణం: నితిన్, శ్రీలీల, రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ తదితరులు, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వెంకీ కుడుముల బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, సిఇఒ: చెర్రీ, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డీఓపీ: సాయి శ్రీరామ్, ఎడిటర్: కోటి, ఆర్ట్ డైరెక్టర్: రామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: హరి తుమ్మల.

# సాయిదుర్గ తేజ్ జర్నీకి పదేళ్లు

సుప్రీమ్ హీరో సాయిదుర్గ తేజ్ తెలుగు చిత్ర పరిశ్రమలో పదేళ్ల జర్నీ పూర్తి చేసుకున్నారు. ఆయన హీరోగా నటించిన పిల్లా నువ్వులేని జీవితం సినిమా రిలీజై పదేళ్లవుతోంది. 2014, నవంబర్ 14న పిల్లా నువ్వు లేని జీవితం సినిమా తెరపైకి వచ్చింది. తొలి చిత్రంతోనే తన



నటన, డ్యాన్సులతో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు సాయిదుర్గ తేజ్. ఆయన ఆల్ రౌండ్ పర్ ఫార్మెన్స్‌తో ఈ సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఆ తర్వాత సుప్రీమ్, చిత్రలహరి, ప్రతిరోజు పండగే, విరూపాక్ష వంటి సూపర్ హిట్ చిత్రాలతో తన స్టార్ డమ్ పెంచుకున్నారు సాయిదుర్గ తేజ్. మేనమామ పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌తో కలిసి బ్రో చిత్రంలో నటించి తన డ్రీమ్ నెరవేర్చుకున్నారు సాయిదుర్గ తేజ్. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 18వ సినిమా ఎస్‌డీటీ 18 భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా మూవీగా రూపొందుతోంది. సాయిదుర్గ తేజ్ కెరీర్ లోనే ఈ సినిమా ప్రతిష్టాత్మకంగా నిర్మాణమవుతోంది. తన సినిమాలతో పాటు సేవా కార్యక్రమాలతోనూ ప్రజల మనసులు గెల్చుకున్నారు సాయిదుర్గ తేజ్. ఆయన 10 ఏళ్ల నట ప్రయాణం సందర్భంగా సోషల్ మీడియాలో అభిమానులు, సహ నటీనటులు, దర్శక నిర్మాతలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# 'మోసెస్ మాణిక్‌చంద్ పార్ట్-2' టైటిల్, ఫస్ట్ లుక్

నటుడు సిద్ధు జొన్నలగడ్డ అన్న చైతు జొన్నలగడ్డ ప్రధాన పాత్రలో ఎంఎంపార్ట్2ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఇదివరకే ప్రకటించారు. విజనరీ నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఇది వరకు విడుదల చేసిన ప్రీ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేశారు. చైతు ఈ చిత్రానికి ప్రధాన పాత్ర పోషించడమే కాకుండా, కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్‌ను కూడా అందించారు. ఈ చిత్రానికి బొమ్మ బ్లాక్ బస్టర్ ఫేమ్ రాజ్ విరాట్ దర్శకత్వం వహించనున్నారు. నేచురల్ స్టార్ నాని సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఆవిష్కరించి, టీమ్‌కి శుభాకాంక్షలు తెలిపారు. మోసెస్ మాణిక్‌చంద్ పార్ట్2 అనే టైటిల్‌తో రాబోతోన్న ఈ చిత్రం డిఫరెంట్‌గా ఉండబోతోందని పోస్టర్‌ను చూస్తేనే తెలుస్తోంది. ఈ పోస్టర్‌లో మద్యం బాటిల్, క్లాప్‌బోర్డ్, అమ్మాయి, వైన్ గ్లాస్ ఇలా అన్నీ కనిపిస్తున్నాయి. పైగా ఈ చిత్ర పోస్టర్‌ను చిల్డ్రన్స్ డే సందర్భంగా రిలీజ్ చేస్తూ.. హ్యాపీ నో చిల్డ్రెన్స్ డే అని పెట్టారు. దీంతో మరింత ఆసక్తికరంగా మారింది. చైతు జొన్నలగడ్డ ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రాజకుర్చీపై రాజసం ఉట్టి పడేలా కూర్చుండగా.. భారీ ఆభరణాలు, స్టైలిష్ హెయిర్, లేత గడ్డం, సన్ గ్లాసెస్‌తో డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తున్నాడు. ఒంటిపై ఆ టాటూలు పాత్ర తీరు, స్వభావాన్ని సూచించేలా ఉన్నాయి. ఈ మూవీకి పెట్టిన ట్యాగ్‌లైన్ ఎ రియల్ విలన్



ఈజ్ ఆల్వేస్ బెటర్ దేన్ ఎ ఫేక్ హీరో కూడా ఇంట్రెస్ట్ క్రియేట్ చేసేలా ఉంది. పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ఉండబోతోంది. ఈ ప్రాజెక్ట్‌కి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా, కృతి ప్రసాద్ క్రియేటివ్ ప్రొడ్యూసర్. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

# గంజాయి మాఫియాకు చెక్ పెట్టేలా 'అభినవ్'

ఆదిత్య, విక్రమ్స్ డ్రీమ్, డాక్టర్ గౌతమ్ వంటి సందేశాత్మక బాలల చిత్రాలతో పసి మనసుల్లోమంచి నాటే ప్రయత్నం చేసి ఎంతోమంది పిల్లల, తల్లిదండ్రుల ప్రశంసలతో పాటు జాతీయ అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు దర్శక నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్. ఆయన శ్రీలక్ష్మి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ సమర్పణలో సంతోష్ ఫిలిమ్స్ బ్యానర్‌పై రూపొందిస్తున్న మరో బాలల లఘు చిత్రం అభినవ్. ఈ చిత్రంలో సమ్మెట గాంధీ, సత్య ఎర్ర, మాస్టర్ గగన్, గీతా గోవింద్, అభినవ్, చరణ్, బేబీ అక్షర కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమా పాత్రికేయ సమావేశాన్ని తాజాగా హైదరాబాద్ ఫిలింఛాంబర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శక, నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ మా అభినవ్ చిత్రం ప్రెస్ మీట్‌లో అతిథులుగా పాల్గొన్న పెద్దలందరికీ కృతజ్ఞతలు. పిల్లల్లో చిన్నప్పటి నుంచే దేశభక్తిని రూపొందించాలనే లక్ష్యంతో ఈ సినిమాను రూపొందించాను. విదేశాల్లో పిల్లలకు చిన్నప్పటి నుంచే దేశరక్షణ విషయంలో అవగాహన కల్పించి, శిక్షణ ఇస్తుంటారు. అలా మన పిల్లలను కూడా తీర్చిదిద్దాలి. దురదృష్టవశాత్తూ పిల్లలు గంజాయి వంటి వ్యసనాలకు అలవాటు పడుతున్నారు. డ్రగ్ మాఫియా మన గ్రామీణ ప్రాంతాల్లోనూ బాగా విస్తరించింది. ఎన్‌సీసీ, స్కౌట్స్, యోగ, ధ్యానం నేర్చుకోవడం ద్వారానే పిల్లలు ఇలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండగలరు. అభినవ్ వంటి గొప్ప సినిమాను రూపొందించిందుకు సుధాకర్ గౌడ్‌కి నా అభినందనలు తెలియజేస్తున్నా. పిల్లల్లో స్ఫూర్తినింపే ఇలాంటి మరిన్ని చిత్రాలు సుధాకర్ గౌడ్ ద్వారా రావాలని కోరుకుంటున్నా అన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ ప్రాజెక్ట్ ఛైర్మన్ విజయభాస్కర్ మాట్లాడుతూ, మారెడ్ క్రాస్ నుంచి యాంటీ నార్కొటిక్ సెమినార్స్ నిర్వహిస్తుంటాం. డ్రగ్స్ ద్వారా మన పిల్లల్ని పాడుచేయడం ఉగ్రవాద చర్యగానే భావించాలి. పిల్లలను సన్మార్గంలో పెట్టేలా భీమగాని సుధాకర్ గౌడ్ తన సినిమాల ద్వారా చేస్తున్న ప్రయత్నం అభినందనీయం. అభినవ్ మంచి ఆదరణ పొందాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడుతూ, కమర్షియల్ కంటెంట్‌తో సినిమాలు తీయడం సులువు. కానీ అభినవ్ లాంటి కంటెంట్‌ను తెరపైకి తీసుకురావడం చాలా కష్టం. అలాంటి గొప్ప ప్రయత్నం చేస్తున్నారు సుధాకర్ గౌడ్. ఈ చిత్రం ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల నుంచి సుధాకర్ గౌడ్‌కి ప్రశంసలు దక్కుతాయి అన్నారు. నిర్మాత లయన్ సాయివెంకట్ మాట్లాడుతూ, పిల్లలకు మంచి సందేశాన్నిచ్చేలా




అభినవ్ లాంటి సినిమా చేసినందుకు సుధాకర్ గౌడ్‌కి అభినందనలు. డబ్బు కోసం కొందరు ఏవేవో సినిమాలు చేస్తుంటారు. కానీ అభినవ్ లాంటి మంచి సినిమాలు చేస్తే దక్కే సంతృప్తి వేరు అన్నారు. నటుడు బాలాజీ మాట్లాడుతూ సుధాకర్ గౌడ్ అభినవ్ సినిమా తనకోసం రూపొందించలేదు. పిల్లల కోసం రూపొందించారు. చెడు ఏ రూపంలో ఉన్నా అది కీడు చేస్తుందని పిల్లలకు చెప్పాలి. చిన్నప్పుడు అన్నం తినకుంటే బూచి వస్తుందని చెప్పేవాళ్లం. అలాగే డ్రగ్స్ కానీ ఇతర ఏ మత్తుపదార్థాలైనా జీవితాలను పాడు చేస్తాయని ఈ చిత్రం ద్వారా పిల్లలకు చెప్పే మంచి ప్రయత్నం చేసిన సుధాకౌర్ గౌడ్‌కి అభినందనలు తెలియజేస్తున్నా అన్నారు.

# చీర లాంటి డ్రెస్‌లో తమన్నా

మిల్కీ బ్యూటీ ఇంకా అదే అందం డిఫరెంట్ ఔట్ ఫిట్‌లో కాస్త నడుము కనిపించేలా చీర కట్టుని తలపించేలా తమన్నా ఆకట్టుకుంది. మిల్కీ బ్యూటీ తమన్నా సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా ఇరవై సంవత్సరాలు అయింది. ఇప్పటికీ బిజీ బిజీగా ప్రాజెక్టులు చేస్తోంది. టాలీవుడ్‌లో ఈమె సినిమాలు తగ్గినా ఉత్తర భారతంలో ఈ అమ్మడి క్రేజ్ ఏమాత్రం తగ్గడం లేదు. వరుసగా సినిమాలు చేస్తోంది. సోషల్ మీడియాలోనూ ఈ అమ్మడి జోరు కంటిన్యూ అవుతోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అమ్మడికి దాదాపు 27.5 మిలియన్‌ల ఫాలోవర్స్ ఉన్నారు. బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ రేంజ్‌లో ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు అదే స్థాయిలో అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా తన ఫాలోవర్స్‌కి వినోదాన్ని పంచుతూ ఉంటుంది. కోలీవుడ్‌లోనూ ఈ అమ్మడు వరుసగా సినిమాలు చేసి మంచి పేరును సొంతం చేసుకుంది.



బాలీవుడ్‌లో ఈ అమ్మడు పలు సినిమాల్లో నటించినా ఆశించిన స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకోలేదు. అయినా కూడా అక్కడ ఆఫర్లు సొంతం చేసుకుంటూనే ఉంది. ఈ మధ్య కాలంలో ఐటెం సాంగ్స్‌తో ఈ అమ్మడు తెగ సందడి చేస్తోంది. సినిమాలు, సిరీస్‌లు, ఐటెం సాంగ్స్‌తో పాటు మ్యూజిక్ ఆల్బమ్‌లు సైతం చేస్తున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. అందుకే అత్యధిక ఫ్యాన్ ఫాలోయింగ్‌ను ఇన్‌స్టాలో ఈ అమ్మడు సొంతం చేసుకుంది. ముందు ముందు మళ్లీ ఈ అమ్మడు టాలీవుడ్‌లో బిజీ అవ్వాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.




# 'సోషియో ఫాంటసీ' చిత్రానికి శ్రీకారం

ఎర్రచీర దర్శకుడు సి. హెచ్. సుమన్ బాబు దర్శకత్వంలో మరో అద్భుతమైన భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం తెరకెక్కబోతోంది. దీనిని సోషియో ఫాంటసీ జోనర్లో నిర్మిస్తున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఈ చిత్రం టైటిల్ పరకామణిని విడుదల చేశారు. ఇంతకు ముందు ఎన్నడూ చూడని సరికొత్త కథాంశంతో తెరకెక్కిస్తున్నట్లు డైరెక్టర్ సి.హెచ్. సుమన్ బాబు తెలిపారు. సుమారు రూ.20 కోట్ల నిర్మాణ వ్యయంతో దీన్ని నిర్మిస్తున్నామన్నారు. సృష్టిలో ఏడు లోకాలైన అతల, వితల, సుతల, తల తల, రసాతల, పాతాళ లోకాలను చూపిస్తూ, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో తెరకెక్కే ఈ సోషియో ఫాంటసీ చిత్రం.. ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని ఇస్తుందని సుమన్ బాబు తెలిపారు. ఇందులో ఇద్దరు ప్రముఖ హీరోలు నటిస్తారని, ఈ చిత్రం యొక్క పూర్తి వివరాలు ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు అయితే సుమన్ బాబు నటించి స్వీయ దర్శకత్వం వహించిన చిత్రం ఎర్ర చీర డిసెంబర్ 20న విడుదల కానుంది.



# 'భైరవం' అదితి శంకర్ ఫస్ట్ లుక్

లీడ్ యాక్టర్స్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌లను రిలీజ్ చేసిన తర్వాత భైరవం మేకర్స్ ఇప్పుడు ఫీమేల్ లీడ్ పాత్రలపై దృష్టిపెట్టారు. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధా మోహన్ నిర్మించారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గదా సమర్పిస్తున్నారు. భైరవం ఇప్పటికే స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేసింది. ఈ మూవీలో అదితి శంకర్ ఒక హీరోయిన్‌గా నటిస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా ఆమెను అల్లరి పిల్ల వెన్నెలగా పరిచయం చేశారు. పోస్టర్ అదితి రస్టిక్ అవతార్‌లో, హాఫ్ సారీ ధరించి వైకిల్ నడుపుతూ కనిపించారు. నేచురల్ బ్యూటీ, ప్రజెన్స్‌తో క్యారెక్టర్ ఎసెన్స్‌ని ప్రజెంట్ చేశారు. స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ ఈ సినిమాతో టాలీవుడ్ అరంగేట్రం చేస్తున్నారు. ఇందులో ఆమె బెల్లంకొండ సాయిశ్రీనివాస్ సరసన నటిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ హరి కె వేదాంతం, సంగీతం శ్రీ చరణ్ పాకాల. ఛోటా కె ప్రసాద్ ఎడిటింగ్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాస్తున్నారు. తారాగణం: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్, అదితి శంకర్ సాంకేతిక సిబ్బంది: స్క్రీన్‌ప్లే దర్శకత్వం: విజయ్ కనకమేడల, నిర్మాత: కెకె రాధామోహన్, సమర్పణ: డా. జయంతిలాల్ గడ (పెన్ స్టూడియోస్), సినిమాటోగ్రాఫర్: హరి కె వేదాంతం, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి, ఎడిటర్: ఛోటా కె ప్రసాద్, సంగీతం: శ్రీ చరణ్ పాకాల, డైలాగ్స్: సత్యర్షి, తూమ్ వెంకట్ సాహిత్యం: భాస్కర భట్ల, కాసర్ల శ్యామ్, చైతన్యప్రసాద్, బాలాజీ, తిరుపతి, ఫైట్‌మాస్టర్: రామకృష్ణ, నటరాజ్ మాడిగొండ, పబ్లిసిటీ డిజైనర్: సుధీర్, పీఆర్వో: వంశీశేఖర్.



# ఒక విరయం జీవితాన్ని మార్చేసింది!

అవసరం ఒక ఆవిష్కరణకు దారి వేసింది. ఆర్థిక అవసరాలే తనను హ్యాండీక్రాఫ్ట్ కళాకారిణిగా తీర్చిదిద్దాయని చెప్పారు. బాల త్రిపుర సుందరి. తాటి ఆకులతో గృహోపకరణాలు, అలంకరణ వస్తువులు తయారు చేస్తారామె, వీటి తయారీలో మహిళలకు శిక్షణనిస్తారు కూడా. తాటి ఆకు కళారూపాల తయారీలో యాభై ఏళ్ల అనుభవం ఆమెది,



త్రిపుర సుందరికి 75 ఏళ్ల వయసు, ఆమెది తూర్పుగోదావరి జిల్లాలో ఓ కుగ్రామం, చదువుకు నోచుకోని త్రిపుర సుందరి 1972లో ముంబయికి వెళ్లి హస్తకళాకృతుల తయారీలో సర్టిఫికెట్ కోర్సు చేశారు. అక్కడ నేర్పించిన కళారూపాలతోపాటు తన క్రియేటివిటీతో రూపాలను తయారు చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో వాస్తవకళాకృతుల ఎగ్జిబిషన్లలో స్టాల్ పెట్టారు. ప్రస్తుతం హైదరాబాద్, నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజాలో పామ్ క్రాఫ్ట్ కళాకృతులను ప్రదర్శిస్తున్నారు. పనిలోనే ఆనందం"మా ఊరిలో తెలిసిన వాళ్ల ద్వారా ముంబయిలో శిక్షణ కోర్సు గురించి తెలిసింది.. మూడు నెలల కోర్సు, బస భోజన సదుపాయాలు వార్డు ఏర్పాటు చేస్తారని చెప్పారు. చదువు లేదు, భాష ఇబ్బంది అవుతుందేమోనని భయంతోనే వెళ్లాను. కానీ, అక్కడ తెలుగు వారు కూడా ఉండటంతో ఇబ్బంది కలగలేదు. క్రమంగా హిందీలో చెప్పే విషయాలు అర్థం కాసాగాయి. కోర్సు తర్వాత మా ఊరికి వచ్చి, నిడదవోలులో ఉన్న లాటిబెల్లం పెడరేషన్లో ట్రైనర్స్ ఉద్యోగంలో చేరాను. బంతీ మీద 1983లో హైదరాబాద్ లోని రాజేంద్రనగరికి వచ్చాను. ఖాదీ విలేజ్ ఇండస్ట్రీతో కూడా పని చేశాను. ఆ ఉద్యోగం నుంచి రిటైర్ అయిన తర్వాత ఇప్పుడు కూకట్ పల్లి, హౌసింగ్ బోర్డులో మా ఇంటి దగ్గర నాకు నచ్చిన కళారూపాలు అల్లుకుంటూ, ఎగ్జిబిషన్లలో స్టాల్ పెడుతున్నాను. వీటితో పాటు తుక్కుగూడలోని నీరా యూనిట్ శిక్షణ ఇస్తున్నాను. బంధువులు, స్నేహితులు ఇంకా పని చేయడం ఎందుకని అడుగుతుంటారు. పిల్లల బాధ్యతలు పూర్తయ్యాయి, నేను పని చేయకపోతే అడిగేవాళ్లు కూడా లేరు. కానీ నాకు పని చేయకుండా తినడం ఇష్టం ఉండదు. ఆరోగ్యం బాగున్నప్పుడు పని మానేయడం ఎందుకు?

అని అంటారు ఆమె. . □

# ఈ మోడల్ టీ కోసం క్యూ కట్టాల్సిందే!



టీ వ్యాపారమనగానే చాలామంది చులకనగా చూస్తారు. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఛాయ్‌వలీ/ఛాయ్‌వాలాకు భలే క్రేజ్ ఉంది. పీజీ, ఎంబీఏ, బీటెక్.. ఇలా ఉన్నత చదువులు చదివిన ఎంతోమంది అమ్మాయిలు తాము పొందిన పట్టా పేరుతోనే టీ స్టాల్స్ ప్రారంభించి దూసుకుపోతున్నారు. అలా ప్రస్తుతం సోషల్ మీడియా ప్రియుల్ని ఆకట్టుకుంటోన్న పేరు సిమ్రన్ గుప్తా. ఒకప్పుడు మోడల్‌గా రాణించిన ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు టీ వ్యాపారంలో తిరుగులేదనిపిస్తోంది. ఈ విధంగానే ఫ్యాషనబుల్గా ముస్తాబై టీ తయారుచేస్తూ ఎంతోమంది దృష్టిని ఆకర్షిస్తోంది. అలా ఆమె టీ తయారీ వీడియో ఒకటి తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. మరి, మోడల్‌గా రాణించిన సిమ్రన్ అసలు టీ వ్యాపారంలోకి ఎందుకు రావాలనుకుంది? తెలుసుకోవాలంటే

ఆమె కథ చదవాల్సిందే! కొంతమంది పైకి హుందాగా, ఆనందంగా కనిపించినా.. వాళ్ల జీవితంలో ఎమోషనల్ స్టోరీ ఒకటుంటుంది. సిమ్రన్ కూడా మినహాయింపు కాదు. ఉత్తరప్రదేశ్ గోరఖ్ పూర్లోని సూరజ్ కుండ్ అనే గ్రామం అమెది. ఆమె తండ్రి ఓ ప్రైవేటు సంస్థలో చిరుద్యోగి. తల్లి గృహిణి అయితే సిమ్రన్ తల్లి ఎప్పుడూ ఏదో అనారోగ్యంతో బాధపడుతుంది.. మరోవైపు ఆమె తమ్ముడికి శారీరక, మానసిక సమస్యలున్నాయి. అతడికి చికిత్స చేయాలంటే డబ్బు లేక గతంలో సిమన్ తండ్రి తన ఇంటిని కూడా అమ్మాల్సి వచ్చింది. ఇలా ఇంట్లో ఇన్ని సమస్యలున్నా పైకి నవ్వుతూ. తోటి వారిని నవ్విస్తూ చలాకీగా ఉండేది సిమ్రన్. పూర్లోని గోరఖ్ పూర్ యూనివర్సిటీలో ఆర్ట్స్ డిగ్రీ పూర్తిచేసిన సిమ్రన్.. మోడల్ కావాలన్న ఆసక్తితో ఇటు చదువుకుంటూనే అటు మోడలింగ్‌లోనూ మెలకువలు నేర్చుకుంది. ఈ కోరికనే తనకొచ్చిన మోడల్ అవకాశాలను అందిపుచ్చుకుంటూ ముందుకు సాగిందామె. అయితే తాను డిగ్రీలో ఉన్నప్పుడే 2018లో మిస్ గోరఖ్ పూర్ అందాల పోటీల్లో పాల్గొనే అవకాశ సిమ్రాన్‌కు వచ్చింది. ఇందులో పాల్గొనడమే కాదు.. కిరీటాన్నీ గెలుచుకుంది. అమ్మకు అనారోగ్యం, తమ్ముడికి శారీరక, మానసిక లోపాలు.. మరోవైపు ఆర్థిక సమస్యలు.. ఇలాంటి మా కుటుంబ పరిస్థితులను ఎలాగైనా మార్చాలనుకున్నా, ఈ ఆలోచనతోనే నేనెంతో ఇష్టపడ్డ మోడల్‌పై దృష్టి పెట్టా. మిస్ గోరఖపూర్ అందాల కిరీటం గెలిచాక నాలో ఆత్మవిశ్వాసం రెట్టింపైంది. ఈ విజయంతో ఢిల్లీకి మకాం మార్చాను అక్కడికెళ్లాక మోడలింగ్ అవకాశాలు పెరిగాయి. ఈ విధంగానే కొన్ని యాడ్లలో నటించాను. ఇలా కెరీర్‌లో నిలదొక్కుకునే సమయంలోనే బ్లాక్ టాక్టన్ నా కలలకు పడింది. ఆ తర్వాత అవకాశాల శాఖలో తిరిగి ఇల్లు చేరిన ఆర్థిక పలు ఇబ్బందులను ఎదుర్కొన్నా కొన్ని రోజులలో స్థానిక విద్యుత్ ఉద్యోగం వచ్చింది. కానీ సమయానికి జీతం అంటే కాదు. ఓసారైతే వరుసగా ఐదు నెలలు జీతం లేక ఇబ్బందులు పడ్డా ఇలాంటి ఉద్యోగం చేసినా, చేయక పోయినా ఒకటే అనిపించింది. అందుకే జాబ్ మానేశా.

**ఇళ్ల మాటలు పట్టించుకోను!** ఇలా ఉద్యోగం వదిలేసి ఇంట్లో ఖాళీగా కూర్చున్న సమయంలో పుస్తకాలు, పత్రికలు ఎక్కువగా చదివేది సిమ్రాన్. ఈ కోరికనే ఎంబీఏ ఛాద్వాలా ప్రఫుల్ బిలోర్, పాట్నాకు చెందిన గ్రాడ్యుయేట్ చాయ్వాలా ప్రియాంక గుప్తా గురించి చదివింది. ఉన్నత విద్యనభ్యసించిన పరిస్థితులు సహకరించుకో/ఆసక్తితోనో టీస్టాల్ బిజినెస్ ప్రారంభించి దూసుకుపోతోన్న వీళ్ల స్టోరీ తనలో స్ఫూర్తి నింపిందని చెబుతోంది. "వీళ్లిద్దరితోనే నాకూ టీస్టాల్ ప్రారంభించాలన్న ఆలోచన వచ్చింది. ఇదే బిజినెస్ నాన్నతో చెప్పా. ఏమంటాడో అనుకున్నా కానీ నీకు నచ్చింది చెయ్.. ఎప్పుడూ నీ వెన్నంటే ఉంటా అంటూ నాన్న ప్రోత్సహించాడు. ఇదే ఉత్సాహంతో 2022లో గోరఖ్ పూర్ యూనివర్సిటీకి చెందిన రాణి లక్ష్మీ బాయి హాస్టల్ సమీపంలో 'మోడల్ ఛాయ్‌వాలీ' తొలి టీస్టాల్ ప్రారంభించా.. మోడల్‌లాగే ముస్తాబై టీస్టాల్ నడుపుతున్నా.. కొందరు మాత్రం మోడల్‌వి.. నువ్వు చేసే పనికి ఏమాత్రం సొంతం కాదు..అయితే ఇలా తనదైన స్టైల్లో మసాలా టీ తయారుచేస్తూ స్థానికులను ఆకట్టుకుంటోన్న సిమ్రన్ టీ తయారీ వీడియోను ఇటీవలే ఓ ఫుడ్ బ్లాగర్ ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. దాంతో ఆమె వీడియో బి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కేవలం నాలుగే నాలుగు రోజుల్లో 1.10 కోట్ల వ్యూసు సొంతం చేసుకుంది. ఇలా ఈ ఒక్క వీడియోతోనే ప్రపంచం దృష్టిని ఆకర్షించిన ఈ ఛాయ్‌వాలీ..


చేసే పనికి చిన్న, పెద్ద తేడా లేదంటోంది. నేనేదైనా పని ప్రారంభించాలనుకుంటే ఇతరులు ఏమనుకుంటారోనని ఆలోచించను. వాళ్ల మాటల్ని పట్టించుకోను. ఎందుకంటే చేసే పనికి చిన్న, పెద్ద అన్న తేడాలేవీ ఉండవని నా నమ్మకం. రాణించాలన్న పట్టుదల ఉంటే చాలు ఏ రంగంలోనైనా దూసుకుపోవచ్చు.. అవకాశాల కోసం ఎదురుచూడకుండా.. వాటిని మనమే క్రియేట్ చేసుకోగలిగితే మనలోని నైపుణ్యాలను, ప్రత్యేకతల్ని నిరూపించుకోవచ్చు.. ప్రతికూల పరిస్థితుల్లో ఈ పాజిటివిటీనే మనల్ని ముందుకు నడిపిస్తుంది.. అంటోన్న సిమ్రన్.. ప్రస్తుతం ఇటు తన టీస్టాల్ బిజినెస్‌ను కొనసాగిస్తూనే.. పలు అవకాశాలు కల్పిస్తోంది. అంతేకాదు.. తన వ్యాపారాన్ని మరింతగా విస్తరించే ఆలోచన ఉంటుందని చెబుతోంది మోడల్ చాయ్వలీ. ఇలా సిమ్రనే కాదు.. గతంలో 'గ్రాడ్యుయేట్ ఛాయ్‌వా' ప్రియాంక గుప్తా, 'ఎంఏ ఇంగ్లీష్ చాయ్‌వలీ' టుక్లుకీ దాస్, 'బీటెక్ రావ్వాలీఖి వర్తికా సింగ్, 'పేజీ ఛాయ్‌వాలి' రాధా యాదవ్, 'నర్సింగ్ ఛాయ్ వాలీఖి ప్రీతీ ఝా. 'బీటీసీ చాయ్‌వలీ' సృష్టి వర్మ.. తాము కూడా పొందిన సర్టిఫికెట్ల పేరుతో టీస్టాల్స్ వ్యాపారం ప్రారంభించి వార్తల్లో నిలిచారు.. అటు వ్యాపారంలో రాణిస్తూనే.. మరోవైపు సోషల్ స్టార్స్ గానూ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకున్నారు. □

# వేడుకలకు కేప్ స్టైల్..

ఫ్యాషన్ ఫ్యాషన్

మనవైన సంప్రదాయ దుస్తులు ఎప్పుడూ అన్నింటా బెస్ట్‌గా ఉంటాయి. కానీ, వీటికే కొంత వెస్ట్రన్ టచ్ ఇవ్వడం అనేది ఎప్పుడూ కొత్తగా చూపుతూనే ఉంటుంది. వెస్ట్రన్ లుక్స్‌ని కూడా మన వైపు కదిలించేలా కేప్స్‌ను డిజైన్ చేస్తున్నారు డిజైనర్లు ఇవి అటు పాశ్చాత్య దుస్తులు ఇటు సంప్రదాయ దుస్తులకూ బాగా నప్పుతాయి. ఏ డ్రెస్‌లోనా స్టైల్‌గా కనిపించవచ్చు వేడుక ఏదైనా బెస్ట్‌గా వెలిగిపోవచ్చు.











# పల్లీలు పాడవకుండా..



ఇడ్లీ, దోశ.. ఎందులోకైనా సూపర్గా ఉంటుంది. పల్లీపొడి కూరల్లో వేస్తే వాటికి రెట్టింపు రుచి వచ్చేస్తుంది. ఈ టేస్టీ టేస్టీ పీనట్స్ ఎక్కువకాలం నిలవుండవు. వీటిల్లో ఉన్న ఫ్లేవొనాయిడ్స్, ఎమినో యాసిడ్స్ వల్ల పాడవుతాయి కనుక బాగుండడం కొనుక్కోవడమే మంచిది. తెచ్చినవి ఫంగస్ రాకుండా కొన్నాళ్లు తాజాగా ఉండాలంటే ఈ జాగ్రత్తలు పాటించాలి.. .పల్లీలను చల్లటి, పొడి ప్రదేశంలో భద్రం చేయాలి. వేడి కానీతడి గానీ తగలకూడదు. ఫ్రిజ్లో ఉంచితే ఎక్కువ కాలం నిలవుతాయి. గాలి చొరబడని సీసాల్లో ఉంచాలి. పల్లీలు ఇటుకరంగులో మెరుస్తుంటాయి. బదులుగా పేలవమైన రంగులోకి మారితే బాగాలేవని అర్థం. వీటి వాసన బాగుంటుంది. అలా లేకుంటే పాడైనట్లు. రుచిలో ఏ మాత్రం తేడా వచ్చినా వాడకూడదు. □

# గర్భధారణ-క్షయవ్యాధి- 3

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**నిర్ధారణ:** ఎక్స్ రే, స్కానింగ్, రక్త మూత్రపరీక్ష, చర్మం పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

**జాగ్రత్తలు :** తల్లికి తగిన శారీరక మానసిక విశ్రాంతి అవసరం. ✦. వైద్య పర్యవేక్షణలో మందుల్ని 9 నెలలు వాడాల్సి వుంటుంది. ✦ మంచి పోషకాహారంతోపాటు బి6 విటమిన్ తీసుకోవాలి. ✦ కాన్పు అయిన నెల తర్వాత ఆంటిటూనయబర్క్యులార్ థిరపీ తర్వాత పరీక్షలు చేసి నెగటివ్ అని తేలిన తర్వాత మందుల వాడకం మానవేయాలి.

5. తల్లి బిడ్డకు పాలు ఇవ్వవచ్చు. వ్యాధి లక్షణాలు తీవ్రంగా వుంటే మాత్రం పాలు ఇవ్వరాదు. ✦.మొదటి గర్భంలో టిబి వున్నట్లయితే 2-3 సంవత్సరాల వరకు రెండవసారి గర్భం ధరించకూడదు. మాత్రలు వాడరాదు. టాప్ వేసుకోవడం మంచిది. ✦. ఆంటి నేటల్ చెకప్స్ చేయించుకుంటూ రక్తహీనత, గుర్రం వాతం, బి.పి. రాకుండా చూసుకోవాలి. ✦.కాన్పు సమయంలో, బాలితల్లో జ్వరం, ఇన్ఫెక్షన్స్ యూరిన్ సమస్యలు రాకుండా జాగ్రత్త వహించాలి. ✦ పథ్యం అవసరంలేదు. మంచి పోషకాహారం తీసుకోవాలి. ✦ నెలలు నిండకుండా పుట్టిన, బిడ్డ బరువు తక్కువగా వుంటే ఇంక్యుబేటర్‌లో వుంచాలి. అన్ని పరీక్షలు చేయించుకుంటే మంచిది.

**చికిత్స :** స్ట్రెప్టోమైసిన్ మందు గర్భిణీలు వాడరాదు. మొందట రెండు నెలలు రోజూ వాడుతూ తర్వాత వారానికి రెండుసార్లు చొప్పున మొత్తం 7 నెలలు వాడాల్సి ఉంటుంది. దీంతో 9 నెలల టి.బి. కోర్స్ వాడాల్సి ఉంటుంది. హోమియోపతి మందుల్ని స్త్రీలు గర్భధారణ సమయంలో మరియు ప్రసవానంతరకాలంలో, తల్లిపాలు ఇచ్చే సమయంలో వాడడం మంచిది. దీనివల్ల తల్లి బిడ్డకు ఎటువంటి హాని కల్గదు.



**ఆర్స్ ఆల్బ్ :** ఆందోళన భయంతో అర్ధరాత్రి పడుకున్నప్పుడు ఊపిరాడక పోవడం లేచి కూర్చోవడం, పిల్లి కూతలు, పొడిదగ్గు వల్ల ఛాతీలో బాధగా నొప్పిగా ఉండడం. నిస్సత్తువతో కాళ్ళు లాగడం, కాళ్ళు ఉబ్బడం ఉంటుంది.

**కాలేరియా కార్బ్ :** స్థూలకాయుల్లో తరుచు జలుబు,

ఆయాసంతో బాధ పడే వారికిది మంచి మందు. మెట్లెక్కిన ఆయాసం. ఉదయాన ఉబ్బసం దగ్గు పీల్చిన బాధగా ఉంటుంది.

**ఇపికాక్:** అకలి ఉండదు. వికారం, వాంతులు,


గొంతు బొంగురం, ఊపిరిఆడనంతటి దగ్గు, ఛాతీ కఫంతో నిండి నటుండిన దగ్గున కఫం రాకపోవడం వలక్కు, నోటినుండి రక్తం రావడం ఉంటుంది.

**వక్స్ కామికా :** గ్యాస్ట్రిక్, శ్వాసకోశ వ్యాధులతో వచ్చే సమస్యలకిది మంచి మందు. ట్యూబర్క్యులినమ్ 200 మందుని ఫ్యామిటీ గిస్టరీ ఉన్నవారిలో ఇంటర్ కర్కేట్‌గా వాడవచ్చు. ఇవేగాక సల్ఫర్ పల్సటిల్లా, లైకో, నేట్రందూర్ 30 మందుల్ని వ్యాధి లక్షణాల్ని బట్టి వాడుకోవచ్చు. □

# అన్నమయ్య



నారాయణ సూరి, లక్కమాంబ దంపతులకు వేంకటేశ్వర స్వామి అనుగ్రహంతో వైశాఖ పూర్ణిమనాడు. కడప జిల్లా తాళ్లపాకలో జన్మించాడు అన్నమయ్య. ఎనిమిదెళ్లకే ఎవరికీ చెప్పకుండా తిరుమలకు బయల్దేరాడు. ఆ యాత్రలో ఆకలిగొన్న అన్నమయ్యకు అలమేలు మంగమ్మ వృద్ధురాలిగా కనిపించి పాయసం అందించింది. తిరుమల చేరి స్వామిని దర్శించుకున్నాక.. అలమేలు మంగమ్మను కీర్తిస్తూ 'శ్రీమేకటేశ్వర శతకం' రచించాడు. ఆ మహాక్షేత్రంలోనే ఉంటూ.. స్వామిని దర్శించుకుంటూ కాలం గడపసాగాడు.




అన్నమయ్య ఆచూకీ తెలిసిన తల్లిదండ్రులు తిరుమల వెళ్లి అన్నమయ్యను తాళ్లపాకకు తెచ్చుకోగలిగారు. కానీ ఆయనలో స్వామి ధ్యాస తగ్గలేదు. భార్య వల్ల దారికి వస్తాడని వివాహం చేశారు. ఒకటి కాదు రెండు పెళ్లిళ్లు చేసుకున్నా.. శ్రీవేంకటేశునిపై అపార భక్తి తగ్గలేదు. కనుకనే.. తిరుమల వెంకన్నను 'స్వామీ! నీకు తిరుమల లడ్డూ కావాలా? అన్నమయ్య పాట కావాలా?' అనడిగితే ఆ కోనేటిరాయడు రెండోదే కోరుకుంటాడు. ఆయన పాట స్వామికి అంత ఇష్టం మరి. దక్షిణాదిన పదకవితాశైలి, భజన సంప్రదాయాలకు ఆద్యుడు అన్నమయ్య. తన జీవితకాలంలో " వేలాది కీర్తనలు రచించాడు. విజయనగరమయ్య సామ్రాజ్య ప్రతినిధి అయిన సాళువ నరసింగరాయలు.. తనపై కూడా కీర్తనలు రచించమని కోరగా తిరస్కరించాడు అన్నమయ్య, శ్రీహరిని స్తుతించిన ఈ నోరు మానవమాత్రులను కీర్తించదు అన్నాడు. అన్నమయ్య సంకీర్తనల ప్రవాహం సెలయేరుల ప్రవహించింది. తిరుమల హుండీకి ఎదురుగా ఉన్న రాతి పలకల గదిలో సంకీర్తనల బాండాగారం బయటపడింది. అలా వేలాది అన్నమయ్య కీర్తనలు. మరెన్నో అమూల్య సంకీర్తనల సంపద అందుకోగలిగాం. 'బ్రహ్మమొక్కటే పరబ్రహ్మ మొక్కటే' కీర్తనలో సమాజంలోని అసమానతలను చీల్చి చెండాడాడు అన్నమయ్య. నిండారరాజు నిదురించే నిద్రయు ఒక్కటే. అంటూ రాజు, బంటులకు తేడా ఏముందని ప్రశ్నించాడు. ఏనుగు మీద అయినా, శునకం మీద అయినా సూర్యకిరనాలు ఒకేరీతిలో పడతాయి అన్నాడు. పంచభూతాలకు లేని ఈ పట్టింపులు నీకెందుకు? అంటూ ఆనాడే చురక పెట్టాడాయన. అన్నమయ్య పరమభక్తుడే కాదు గొప్ప సంఘసంస్కర్త, ఆధ్యాత్మిక విప్లవ చైతన్యమూర్తి. □

ఆధ్యాత్మికం

# ఐ-లైనర్ చెదిరిపోకుండా..

కంటిని ఇంపుగా తీర్చిదిద్దుకోవడానికి ఎంతో కష్టపడి ఐలైనర్ పెట్టుకుంటాం. అయితే రోజంతా ఐలైనర్ అలాగే నిలిచి ఉంటుందా అంటే.. కష్టమే అని చెప్పాలి. అయితే కొన్ని చిట్కాలు పాటిస్తే ఇది సాధ్యమే నంటున్నారు నిపుణులు. అవేంటంటే..!



✦. ముఖానికి మాయిశ్చ రైజర్ రాసుకునే కళ్ళు, కనురెప్పల చుట్టూ కూడా అప్లై చేసుకొని.. ఆపై ఐలైనర్ పెట్టుకుంటారు చాలామంది. అయితే దీనివల్ల ఐలైనర్ త్వరగా చెదిరిపోయే అవకాశం ఉందంటు న్నారు నిపుణులు, కాబట్టి కళ్లకు ఐలైనర్ పెట్టుకోవాలనుకుంటే ఆ ప్రదేశంలో మాయిశ్చరైజర్ రాసుకోకపోవడమే మంచిది.

✦.పదే పదే ముఖం కడుక్కోవడం, చెమట పట్టడం వల్ల కూడా ఐలైనర్ ఎక్కువ సమయం నిలిచి ఉండదు. అలాంటప్పుడు వాటర్ ప్రూఫ్ లేదా జెల్ తరహా ఐలైనర్ ఫీచర్ మేలు.

✦ .అద్దీ అద్దనట్లుగా కొద్దిపాటి పౌడర్ని ఉపయోగిస్తే ఐలైనర్ మెరుపు తగ్గకుండా చూసుకోవచ్చు. అలాగే ముందు పౌడర్ రాసుకొని ఆపై ఐలైనర్ అప్లై చేసుకున్నా ఫలితం ఉంటుంది.

✦. ముఖానికి మేయ్ వేసుకునే ముందు ప్రైమర్ ఎలాగైతే రాసుకుంటామో.. ఐలైనర్ పెట్టుకోవడానికి ముందు కూడా ఐ ప్రైమర్ అప్లై చేయడం వల్ల చక్కటి ఫలితం.

✦ ఐషాడో కూడా ఐ-లైనర్ ఎక్కువ సమయం నిలిచి ఉండేందుకు సహకరిస్తుంది. ఈ క్రమంలో ఐ-లైనర్ వేసుకోవడం పూర్త య్యాక. బ్రష్ సహాయంతో కనురెప్పలపై షాడోని పైపైన తీర్చిదిద్దితే సరిపోతుంది.

✦ ఐ-లైనర్ అప్లై చేసుకున్న తర్వాత ఫైనల్‌గాగా కన్సీలర్‌తో టచప్ ఇచ్చినా చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. □

# అటుకుల చిట్టి బూరెలు

బియ్య ప్పిండితో చేసే బూరెలు అందరికీ తెలుసు కానీ.. అటుకులతో చేసినవి ఎప్పుడూ తిని ఉండరు కదూ! ఎంతో సులువుగా చేసే ఈ బూరెలు మహా రుచిగా ఉంటాయి. కప్పు అటుకులకు అర కప్పు బెల్లం, చారెడు గోధుమ పిండి, పావు చెంచా యాలకుల పొడి, రెండు స్పూన్ల నెయ్యి, వేయించేందుకు నూనె అవసరమోతాయి. ఎలా చేయాలంటే అటుకులను కచ్చాపచ్చా దంచాలి. బెల్లం కరిగించి.. అందులో అటుకులు, గోదుమ పిండి, యాలకుల పొడి, నెయ్యి వేయాలి. సన్న సెగ మీద ఉండలు కట్టకుండా కలియ తిప్పుతూ.. రెండు నిమిషాలయ్యాక దించాలి. ఈ మిశ్రమాన్ని చల్లారనిచ్చి.. చిన్న ఉండలుగా చేసి బూరెలుగా ఒత్తుకుని కాగిన నూనెలో బంగారు రంగు వచ్చేదాకా వేయించి తీయాలి. అంతే. అటుకుల చిట్టి బూరెలు తయారైపోతాయి. మీరూ చేసి చూడండి. తప్పకుండా నచ్చుతాయి. □



# షెడ్యూల్ లేకుండానే ఛాంపియన్స్ ట్రోఫీ!

## ఐసిసి టోర్నీల చరిత్రలో ఇదే తొలిసారి

## 16 నుండి ట్రోఫీ పర్యటన

## పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ:** ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు సంబంధించి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) కీలక ప్రకటన చేసింది. ఎలాంటి అధికారిక టోర్నమెంట్ షెడ్యూల్ లేకుండానే పాక్ ట్రోఫీ టూర్ ప్రారంభం కానుంది. ఐసిసి టోర్నీల చరిత్రలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎటువంటి షెడ్యూల్ లేకుండా ట్రోఫీ పర్యటన ఈ నెల 16 నుండి 24 వరకూ కొనసాగుతుందని పిసిబి ప్రకటించింది. ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీని పాక్‌లో నిర్వహించాల్సి ఉంది.

కానీ ఇంత వరకూ దీని షెడ్యూల్ వెల్లడించక పోవడంతో అంతా అయోమంలో పడింది. ట్రోఫీ షెడ్యూల్‌ను ఈ నెల 11న లాహోర్‌లో ప్రకటించాలని ముందుగా పిసిబి నిర్ణయించుకుంది. ఇక్కడే భారత్ అన్ని మ్యాచ్‌లు జరుగుతాయి. అయితే పాక్‌లో ఆడేందుకు టీమిండియా నిరాకరించడంతో ఆలస్యమైంది. ఐసిసి షెడ్యూల్‌ను ఖరారు చేసినా ప్రకటించ లేకపోయింది. సాధారణంగా టోర్నమెంట్ షెడ్యూల్ కనీసం 100 రోజుల ముందుగానే ప్రకటించనుంది. దీని తర్వాత మాత్రమే ట్రోఫీ పర్యటన ప్రారంభమవుతుంది. కానీ ఈ సారి అందుకు భిన్నంగా కన్పిస్తోంది.



ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు 19 ఫిబ్రవరి నుండి 9 మార్చి వరకూ జరగనున్నాయి. అయితే పాకిస్థాన్ వెళ్లేందుకు టీమిండియా నిరాకరించడం, హైబ్రిడ్ మోడల్‌కు పాక్ సిద్ధపడకపోవడంతో ట్రోఫీ నిర్వహణ గందరగోళంగా తయరైంది. ఈ పరిస్థితుల్లో పిసిబి అందరినీ ఆశ్చర్యపరుస్తూ అధికారిక షెడ్యూల్ లేకుండానే ట్రోఫీ టూర్‌ను ప్రారంభిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ట్రోఫీని దుబాయ్ నుండి ఇస్లామాబాద్‌కు పంపింది. ఇప్పుడు ఈ ట్రోఫీ పర్యటన ఈ నెల 16న ఇస్లామాబాద్‌లో ప్రారంభమై స్కర్దు, మూరి, హుంజా, ముజఫరాబాద్ వంటి ప్రదేశాలు మీదుగా సాగనుంది. కాగా ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ముసాయిదా షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 19న ప్రారంభమై, చివరి మ్యాచ్ మార్చి 9న లాహోర్‌లో జరగనుంది.

ఈ షెడ్యూల్‌లో తాము ఆడే మ్యాచ్‌లన్నింటినీ లాహోర్‌లో ఉంచడంతో టీమిండియా అందుకు ఇష్టపడలేదు?దీంతో ఇప్పుడు ఎటువంటి అధికారిక షెడ్యూల్ లేకుండా ట్రోఫీ పర్యటనకు పాక్ సిద్ధం కావడం టోర్నీ నిర్వహణ విజయవంతం కావడంపై అనుమానాలు చోటుచేసుకుంటున్నాయి.




# టి20 సిరీస్ ఇంగ్లండ్ సొంతం

## 3-0 తేడాతో వెస్టిండీస్‌కు ఘోర పరాభవం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ చేతిలో వెస్టిండీస్‌కు ఘోర పరాభవం ఎదురైంది. సెయింట్ లూసియా వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మూడో టి20లో 3 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ విజయం సాధించింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 3-0 తేడాతో ఇంగ్లండ్ సొంతం చేసుకుంది. 2019 తర్వాత కరేబియన్ గడ్డపై టి20 సిరీస్‌ను ఇంగ్లండ్ సొంతం చేసుకోవడం ఇదే తొలిసారి. ఇక వర్షం కారణంగా 50 నిముషాల ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ తొలుత విండీస్‌ను బ్యాటింగ్‌కు అహ్వానించాడు. ఈ క్రమంలో మొదట బ్యాటింగ్ చేసిన విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది. విండీస్ బ్యాటర్లలో కెప్టెన్ రావ్‌మన్ పావెల్ 54 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, షెఫర్డ్ 30 పరుగులతో రాణించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో సాకిబ్ మహమూద్ 3 వికెట్లు, జెమ్మీ ఓవర్టన్ 3 వికెట్లు పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ 146 పరుగుల లక్ష్యాన్ని 19.2 ఓవర్లలో 7 వికెట్లు కోల్పయ చేధించింది. ఇంగ్లండ్ ఆట్ రౌండర్ సామ్ కుర్రాన్ 26 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్సరుతో 41 పరుగుల అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. లివింగ్ స్టోన్ 39 పరుగులు, విల్ జాక్స్ 32 పరుగులతో సత్తా చాటారు. విండీస్ స్పిన్నర్ 4 వికెట్లతో చెలరేగిఏనప్పటికీ తన జట్టుకు విజయాన్ని మాత్రం అందించలేకపోయాడు. ఇక నామమాత్రపు నాలుగో టీ20 ఇరు జట్ల మధ్య ఈ నెల 16వ తేదీన సెయింట్ లూసియా వేదికగా జరగనుంది.

## ఆసియా కప్ అండర్-19

# షెడ్యూల్ విడుదల

**న్యూఢిల్లీ:** ఇప్పటికే బోర్డర్‌గావస్కర్ ట్రోఫీ షెడ్యూల్ ఖరారుకాగా, అదే సమయంలో ఆసియా కప్ అండర్-19 టోర్నమెంట్ కూడా జరగనుంది.. ఇది వరకే మహిళల టోర్నీ తేదీలను వెల్లడించిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ శుక్రవారం పురుషుల అండర్-19 ఆసియా కప్ షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా ఈ నెల 29 నుండి అండర్-19 ఆసియా కప్ టోర్నమెంట్ మొదలవ్వనుందని ఆసియా క్రికెట్ కౌన్సిల్ వెల్లడించింది. డిసెంబరు 8వ తేదీన దుబాయ్ లోని షార్జా మైదానంలో ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. ఈ సారి ఆసియా దేశాలకు చెందిన 8 జట్లు ఈ టోర్నీలో పాల్గొంటున్నాయి. ఇందులో పోటీ పడుతున్న జట్లను ఒక్కోదాంట్లో 4 చొప్పున 2 గ్రూపులుగా విభజించారు.. రౌండ్ రాబిన్ పద్ధతిలో లీగ్ దశ మ్యాచ్‌లు నిర్వహిస్తారు. ప్రతీ గ్రూప్‌లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. రెండు సెమీ ఫైనల్స్‌లో గెలిచిన జట్లు డిసెంబరు 8న జరిగే టైటిల్ పోరులో తలపడనున్నాయి. గ్రూప్ ఏలో ఆతిథ్య అరబ్ ఎమిరేట్స్‌తో పాటు, భారత్, పాకిస్థాన్, జపాన్ జట్లు ఉన్నాయి. గ్రూప్ బీలో బంగ్లాదేశ్, శ్రీలంక, ఆఫ్ఘనిస్థాన్, నేపాల్ జట్లు టైటిల్ వేటకు సిద్ధమవుతున్నాయి. తొలి మ్యాచ్ శ్రీలంక-నేపాల్‌మధ్యజరుగనుంది. 30న భారత్, పాక్‌లమధ్య హైటల్టేజీ మ్యాచ్ జరగనుంది.

# సెమీస్‌లో భారత్ మహిళా హాకీ జట్టు




**న్యూఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ మహిళల హాకీ టీమ్ సెమీ ఫైనల్స్‌కు చేరింది. ఆద్యాంతం ఆధిపత్యం చలాయిస్తూ భారత్ హాకీ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీలో వరుసగా మూడో విజయం నమోదు చేసింది. థాయ్‌లాండ్ జట్టుతో జరిగిన మూడో రౌండ్ లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 13-0 గోల్స్ తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. భారత్ తరపున దీపిక అత్యధికంగా 3వ, 19వ, 43వ, 45వ, 46వ నిముషంలో 5 గోల్స్ చేయగా, ప్రీతి దూబే 9వ, 40వ నిముషంలోను, లాల్‌రెమ్‌సియామి 12వ, 56వ నిముషంలోను, మనీషా చౌహాన్ 55వ, 58వ నిముషంలో రెండు గోల్స్ చొప్పున సాధించారు. బ్యూటీ డుంగ్‌డుంగ్ 30వ నిముషంలో, నవ్‌నీత్ 53వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. ఈ గెలుపుతో భారత్ జట్టు అధికారికంగా సెమీ ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఆరు జట్ల మధ్య లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో ఈ టోర్నీ జరుగుతోంది. ఆరు జట్లు మూడేసి మ్యాచ్‌లు పూర్తి చేసుకున్నాయి. ఆడిన మూడు మ్యాచ్‌ల్లో నెగ్గిన పారిస్ ఒలింపిక్స్ రజత పతక విజేత చైనా, భారత్ 9 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నాయి. అయితే గోల్స్ అంతరం కారణంగా చైనా చేసిన గోల్స్ 22, ఇచ్చిన గోల్స్ 1తో టాప్ ర్యాంక్‌లో, భారత్ చేసిన గోల్స్ 20, ఇచ్చిన గోల్స్ 2తో రెండో ర్యాంక్‌లో ఉన్నాయి. 3 పాయింట్లతో మలేసియా మూడో స్థానంలో, 2 పాయింట్లతో జపాన్ నాలుగో స్థానంలో, ఒక పాయింట్‌తో కొరియా ఐదవ స్థానంలో, ఒక పాయింట్‌తో థాయ్‌లాండ్ ఆరో స్థానంలో ఉన్నాయి. నిర్ణీత ఐదు మ్యాచ్‌లు పూర్తయ్యాక టాప్-4లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్స్‌లోకి దూసుకెళ్తాయి. మిగలిన రెండు మ్యాచ్‌ల్లో ఎంటా ఫలితాలు వచ్చినా చైనా, భారత్‌జట్ల తొమ్మిది పాయింట్లను మిగిలిన జట్టు దాటే పరిస్థితి లేదు.

దాంతో ఈ రెండు జట్లకు సెమీస్ బెర్త్‌లు ఖరారాయి. కాగా గత పదేళ్లలో ఏడోసారి థాయ్‌లాండ్‌తో తలపడిన భారత్ జట్టుకు ఈ సారి ఎలాంటి పోటీ ఎదురు కాలేదు. గతంలో ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో థాయ్‌లాండ్‌కు ఒక్క గోల్ మాత్రమే సమర్పించుకుని 39 గోల్స్ సాధించిన భారత్ జట్టు ఏడదోసారి అదే దూకుడును కొనసాగించింది. మూడో నిముషంలో దీపిక చేసిన గోల్‌తో భారత్ ఖాతా తెరిచింది. అటు నుండి టీమిండియా వెనుదిరిగి చూడ లేదు.

మ్యాచ్ మొత్తంలో భారత్ జట్టుకు 11 పెనాల్టీ కార్నర్‌లు లభించాయి. ఇందులో ఐదింటిని మాత్రమే భారత్ గోల్స్‌గా మలిచింది. లేదంటే మిజయాధిక్యం మరింతగా ఉండేది. ఇకశనివారం జరిగే నాలుగో రౌండ్ లీగ్ మ్యాచ్‌లో మలేషియాతో జపాన్, కొరియాతో థాయ్‌లాండ్, చైనాతో భారత్ తలపడనున్నాయి.

# ఒకరి చేతిలోనే ఐదు సార్లు ఓడిన సింధు




**న్యూఢిల్లీ:** భారత్ స్టార్ షట్లర్ పివి సింధుకు వివిధ సందర్భాల్లో జరిగిన టోర్నమెంట్లలో ఒకే వ్యక్తి చేతిలో ఐదు సార్లు పరాభవం జరిగింది. పారిస్ ఒలింపిక్స్ తర్వాత పాల్గొన్న మూడో టోర్నమెంట్‌లోనూ భారత్ స్టార్ షట్లర్ సింధుకు నిరాశే ఎదురైంది. జపాన్ మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింట్ టోర్నీలో ప్రపంచ 20వ ర్యాంకర్ సింధు ప్రిక్వార్టర్ ఫైనల్లోనే వెనుదిరిగింది. ప్రపంచ 23వ ర్యాంకర్, చైనా సంతతికి చెందిన కెనడా ప్లేయర్ మిచెల్లి లీతో జరిగిన మహిళల సింగిల్స్ ప్రికార్వర్టర్ ఫైనల్లో సింధు 21-17, 16-21, 17-21తో పోరాడి పోటమి పాలైంది. అయితే మిచెల్లి లీ చేతిలో సింధుకిది ఐదో పరాజయం కావడం గమనార్హం. 75 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సింధు తొలి గేమ్‌ను సొంతం చేసుకున్నా, ఆ తర్వాతి రెండు గేముల్లో కీలక దశలో తడబడి మూల్యం చెల్లించుకుంది. 2014 గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్‌లో మిక్స్‌డ్ టీమ్ మ్యాచ్, సింగిల్స్ సెమీ ఫైనల్స్‌లో రెండు సార్లు సింధును ఓడించిన మిచెల్లి ఆ తర్వాత 2023లో థాయ్‌లాండ్ ఓపెన్‌లో మూడోసారి సింధుపై నెగ్గింది. ఈ ఏడాది ఆర్కిటిక్ ఓపెన్‌లో నాలుగోసారి సింధును ఓడించిన మిచెల్లి నెల తిరిగే లోపు జపాన్ ఓపెన్‌లో మారోసారి గెలుపు రుచి చూడటంతో సింధు ఓటమి చెందింది.

**వాణిజ్యం**

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

**ముంబై, నవంబరు 15:** దేశీయంగా గడచిన 5 రోజులుగా తగ్గుతున్న పసిడి ధరలు తిరిగి పెరగటం ప్రారంభించాయి. కార్తీక పౌర్ణమికి గోల్డ్ ధరలు పెరగటంతో వారాంతంలో షాపింగ్ చేయాలని భావిస్తున్న చాలా మంది భారతీయులు కొంత ఆందోళనకు గురవుతున్నారు. లేటు చేస్తే ధరలు పెరుగుతాయా లేక తగ్గుతాయా అనే అంశంపై క్లారిటీ లేకపోవటంతో చాలా మంది షాపింగ్ చేసేందుకు ఎగబడుతున్నారు. 22 క్యారెట్ల పసిడి ధర నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు రూ.1000 పెరుగుదలను నమోదు చేసింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో పెరిగిన రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే, గ్రాముకు చెన్నైలో రూ.6945, ముంబైలో రూ.6945, ఢిల్లీలో రూ.6960, కోల్‌కత్తాలో రూ.6945, బెంగళూరులో రూ.6945, కేరళలో రూ.6945, పుణెలో రూ.6945, వడోదరలో రూ.6950, అహ్మదాబాదులో రూ.6950, జైపూరులో రూ.6960, లక్నోలో రూ.6960, మధురైలో రూ.6945, సూరత్‌లో రూ.6950, మంగళూరులో రూ.6945, నాశిక్‌లో రూ.6948, మైసూరులో రూ.6945, అయోధ్యలో రూ.6960, బళ్లారిలో రూ.6945, గురుగావ్‌లో రూ.6960, నోయిడాలో రూ.6960 వద్ద విక్రయాలు కొనసాగాయి. ఇదే క్రమంలో 24క్యారెట్ల పసిడి ధర గురువారంతో పోల్చితే 100గ్రాములకు రూ.1100 పెరుగుదలను చూసింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో పెరిగిన రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే, గ్రాముకు చెన్నైలో రూ.7576, ముంబైలో రూ.7576, ఢిల్లీలో రూ.6960, కోల్‌కత్తాలోరూ.7576, బెంగళూరులో రూ.7576,కేరళలోరూ.7576, పూణేలో రూ.7576, వడోదరలో రూ.7581, మంగళూరులో రూ.7576, నాశిక్‌లో రూ.7579, మైసూరులో రూ.7576, అయోధ్యలో రూ.7591, బళ్లారిలో రూ.7576, గురుగావ్‌లో రూ.7591, నోయిడాలో రూ.7591గా కొనసాగుతున్నాయి. ఏపీ, తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, అనంతపురం, విశాఖలో గ్రాము ధర రూ.6945గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.7576 వద్ద ఉంది. ఇదే క్రమంలో హైదరాబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి ధర రూ.6945గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.7576 వద్ద కొనసాగింది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే, ధర కేజీకి శుక్రవారం 99,000 రూపాయల వద్ద విక్రయాలు జరిగాయి.



# భారీ ప్రీమియంతో ఒనిక్స్ ఐపిఒ


**ముంబై, నవంబరు 15:** ఇన్వెస్టర్లు కొత్తగా స్టార్ట్ అయిన ఇష్యూలపై కూడా తమ ఫోకస్ కొనసాగిస్తున్నారు. దీంతో కొన్ని ఐపీవోలను కొనుగోలు చేసేందుకు భారీగా ఆకర్షితులవుతున్నారు. ఇప్పుడు ఒనిక్స్ బయోటెక్ కంపెనీ ఐపీవో ఇష్యూ ప్రారంభమైన గంటల్లోనే ఇన్వెస్టర్ల నుంచి వచ్చిన స్పందనతో పూర్తిగా సబ్ స్క్రైబ్ చేయబడింది. దేశంలోని ఐపీవో దరఖాస్తుదారులు బెట్టింగ్ వేసేందుకు




ఇది ప్రారంభమైంది. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే కంపెనీ ఐపీవో 10రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. వాస్తవానికి ఎస్ఎమ్ఈ కేటగిరీలో మార్కెట్లో లిస్టింగ్ కోసం వస్తున్న కంపెనీ ఎన్ఎస్ఈలో జాబితా కానుంది. చిన్న కంపెనీ ఐపీవో అయినప్పటికీ పెట్టుబడిదారులు మాత్రం భారీగా బెట్టింగ్ వేయటంతో ఐపీవో సర్కిల్‌లో ఇది చాలా మంది దృష్టిని ఆకర్షిస్తోంది. గ్రేమార్కెట్లో ఒక్కో షేరుపై రూ.15 ప్రీమియం పలుకుతోంది. వాస్తవానికి కంపెనీ తన తాజా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.29.34కోట్లను సమీకరించాలనే లక్ష్యంతో మార్కెట్లోకి వస్తోంది. ఈ క్రమంలో కంపెనీ పెట్టుబడిదారులకు పూర్తిగా 48.1లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయానికి అందుబాటులో ఉంచింది. ఈ క్రమంలో ఐపీవో తన ప్రైస్ బ్యాండ్ ధరను ఒక్కో షేరుకు రూ.5861గా ఉంచింది. పెట్టుబడిదారుల కోసం లాట్ పరిమాణాన్ని 2000 షేర్లుగా ప్రకటించటంతో రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.1.22 లక్షల కోట్లను పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. కంపెనీ ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.8.33 కోట్లను సమీకరించింది. అలాగే యాంకర్ ఇన్వెస్టర్ల కోసం 50 శాతం వాటాలకు లాక్ ఇన్ పిరియడ్ డిసెంబర్19, 2024 గా ఉంది. అలాగే 90 రోజుల లాక్ ఇన్ పిరియడ్ ఫిబ్రవరి 17న ముగియనుంది. కంపెనీ వ్యాపారం 2005లో స్థాపించబడిన కంపెనీ ఫార్మా రంగంలో వ్యాపారా న్ని కొనసాగిస్తోంది. ఇది దిగ్గజ ఫారమా కంపెనీలకు ఇంజెక్షన్ల కోసం స్టెరైట్ వాటర్ సరఫరా చేస్తోంది. భారత విదేశీ మార్కెట్‌ల కోసం డ్రై పౌడర్ ఇంజెక్షన్‌లు, డ్రై సిరప్‌ల సమగ్ర శ్రేణిని అందజేస్తూ కాంట్రాక్ట్ తయారీదారుగా పనిచేస్తుంది. హెటెరో హెల్త్‌కేర్ లిమిటెడ్, మ్యాన్‌కైండ్ ఫార్మా లిమిటెడ్, సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అరిస్టో ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, మాక్లియోడ్స్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ సహా అనేక ఫార్మా కంపెనీలకు సేవలను అందిస్తోంది.

# రిటైలర్లకు క్విక్ కామర్స్ సవాళ్లు

**న్యూఢిల్లీ, నవంబరు 15:** క్విక్ కామర్స్ నమూనా స్థానిక రిటైలర్లకు సవాళ్లు విసురుతోందని, రాజకీయ అంశంగానూ మారొచ్చని వెటరన్ బ్యాంకర్, కోటక్ మహీంద్రా బ్యాంక్ వ్యవస్థాపకుడు ఉదయ్ కోటక్ అభిప్రాయపడ్డారు. భారత్‌ను ప్రపంచంలోనే వినూత్నమైన దేశంగా ఆదరించూ మరెక్కడ క్విక్ కామర్స్ నమూనా అంత సత్ఫలితాలు సాధించ లేదని, ఇక్కడ మాత్రం విజయవంతంగా కొనసాగుతున్నట్లు చెప్పారు. "ఇది సానుకూల సంకేతమే. క్షేత్రస్థాయిలో ఆవిష్కరణలకు ఫలితాలు కనిపిస్తున్నాయి" అని ఉదయ్ కోటక్ తెలియ జేసారు. అదే సమయంలో ఆపిల్, మెటా, యూనిలీవర్ వంటి బ్రాండ్లను భారత్ సృష్టించాల్సి ఉంది. అభివృద్ధి చెందిన ఏ దేశాన్ని పరిశీలించినా ఈ విధమైన ఆవిష్కరణల బలం కనిపిస్తుందంటూ భారత వ్యాపార సంస్థలు ఉత్పాదకత, సృజనాత్మకతపై దృష్టి సారించాలని సూచించింది. దేశీయ సంస్థలకు, దేశీయ మార్కెట్ నుంచే రక్షణ కల్పించడం అన్నది దీర్ఘకాల పోటీతత్వం కోణంలో ప్రమాద కరమన్నారు. దేశీయ వ్యాపారాలను కాపాడుకోవడం కంటే అవి స్వేచ్ఛగా పోటీపడేలా చూడాలన్నారు. విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు) భారత మార్కెట్లలో 900 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టారని, ట్రంప్ పాలనలో వచ్చే మార్పులతో లేదా ఏదైనా అంతర్జాతీయ పరిణామంతో ఇందులో 510శాతం మేర వెనక్కి మళ్లినా సన్నద్ధమై ఉండాలని సూచించారు.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.